TGTEL/25/A3603

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

PUBLISHED FROM HYDERABAD AND VIJAYAWADA

హైదరాబాద్ సంపుటి: 01 సంచిక : 211 మంగళవారం, జూన్ 16, 2026 పేజీలు :8 వెల.1/-

ఆరోగ్యవంతమైన మెడ్చల్ కోసం నమ్మకమైన వైద్య నిపుణులు

అత్యుత్తమమైన సేవలు,

ప్రతి అడుగులో మరింత శ్రద్ధ.

జైత్ర

మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

మా ప్రత్యేకతలు

- అత్యవసర & క్రిటికల్ కేర్
- ప్రమాద సేవలు
- ప్రసూతి & గైనకాలజీ
- ఆర్థోపెడిక్స్
- జాయింట్ రీప్లేస్‌మెంట్స్
- జనరల్ మెడిసిన్
- జనరల్ సర్జరీ
- మ్యాక్సిలో ఫేషియల్ సర్జరీ
- పిల్లల వైద్యం & శిశు సంరక్షణ
- న్యూరాలజీ • న్యూరోసర్జరీ
- ప్లాస్టిక్ సర్జరీ • పల్మనాలజీ
- యూరాలజీ • డెర్మటాలజీ
- సైకియాట్రీ • ఫిజియోథెరపీ




నమ్మకమైన వైద్యం | నైతిక వైద్య సేవలు | చికిత్సే ముందుగా | నిపుణుల క్లినికల్ సంరక్షణ

అన్ని ఇన్సూరెన్స్ క్యాష్‌లెస్ సౌకర్యం | 24/7 అత్యవసర సేవలు | అత్యాధునిక అంబులెన్స్

+91 85230 89599 +91 86889 09384

www.jaitrahospitals.com • ITI పక్కన, NH 44, చంద్ర నగర్, మెడ్చల్, తెలంగాణ - 501401.

# మెట్రోకు కేంద్రం నిధులు ఇవ్వడంలేదు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్: జంటనగరాల ప్రజలకు, క్యూర్ పరిధిలోని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. అంతర్జాతీయ నగరానికి అంతర్జాతీయ ప్రమాణాలతో రవాణా సౌకర్యాలు ఉండాలని ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు రూపొందించింది. వైఎస్ హయాంలో ఆనాటి కేంద్ర పట్టణాభివృద్ధి మంత్రి జైపాల్ రెడ్డి గారు హైదరాబాద్ కు మెట్రో ప్రాజెక్టు తీసుకొచ్చారు . వైఎస్ మరణానంతరం రోశయ్య హయాంలో మొదటిదశ మెట్రో కోసం ఒప్పందాలు జరిగాయి. 2017 నాటికి మెట్రో మొదటి దశ పూర్తి చేయాలని లక్ష్యంగా ప్రాజెక్టు మొదలైంది. తెలంగాణ వచ్చాక చారిత్రక కట్టడాల సాకుతో మెట్రో మొదటి దశను అడ్డుకున్నారు. కెసీఆర్ చర్యలతో మెట్రో మొదటి దశ మూడేళ్లు ఆలస్యమైందని అన్నారు.

15 వేల కోట్లతో పూర్తింకావాల్సిన ప్రాజెక్టు 22 వేల కోట్లకు చేరింది. ప్రాజెక్టు ఆలస్యం, కోవిడ్ ప్రభావంతో ఈ ఎల్ అండ్ టీ నష్టాల్లో కూరుకుపోయింది. పదేళ్లు మెట్రో విస్తరణపై గత ప్రభుత్వం ప్రయత్నించలేదు. వాళ్ల ఆస్తులు పెంచుకునేందుకు తప్ప ప్రజల కోసం ఆలోచించలేదు. హైదరాబాద్ మెట్రో 9 వ స్థానానికి పడిపోయిందని అన్నారు.

అందుకే ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మెట్రో విస్తరణ జరగాలని నిర్ణయం తీసుకుంది. కేంద్ర ప్రభుత్వాన్ని ఫేజ్ 2 కోసం ప్రధానితో పాటు కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తిచేశాం. ఫేజ్ 1 నిర్మించిన ఎల్ అండ్ టీ తోనే ఫేజ్ 2 నిర్మించాల్సి ఉంటుందని కేంద్రం నిబంధన పెట్టింది. ఈ ప్రతిపాదనకు ఎఎల్ అండ్ టీ అంగీకరించలేదు. గత నష్టాలతోనే సతమతమవుతున్న తమకు ఫేజ్ 2 నిర్మించడం కష్టమని తేల్చి చెప్పింది. 30 వేల కోట్ల ఆస్తి సృష్టించినా ఏటా 400 కోట్లు నష్టం వస్తుందని చెప్పిందని అన్నారు.

అందుకే ఫేజ్ 2 నిర్మాణంలో భాగస్వామ్యం కామని స్పష్టంగా చెప్పింది. భవిష్యత్ నిర్వహణకు కూడా ఒప్పుకోమని తిరస్కరించింది. దీనిపై కేంద్ర ప్రభుత్వాన్ని సంప్రదించి అడిగాం. ఎల్ అండ్ టీ సంస్థ నుంచి మెట్రోను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం ఒక్కటే ఏకైక పరిష్కారం అని కేంద్రం చెప్పింది. 30 వేల కోట్ల ఎల్ అండ్ టీ మెట్రో ఆస్తిని 15 వేల కోట్లకే రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసింది. 13,600 కోట్లు 8.25 శాతం వడ్డీకి బ్యాంకుల్లో ఎల్ అండ్ టీ మెట్రోపై రుణం తెచ్చుకుంది. ఆ లోన్ రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. ఐఆర్ఎఫ్సీ ద్వారా తక్కువ వడ్డీకి రాష్ట్ర ప్రభుత్వం రుణాలు తీసుకోవడానికి . 13,600 కోట్లు 4 శాతం వడ్డీకి జపాన్ సంస్థతో అప్పు తీసుకొచ్చాం. ఇది ఐఆర్ఎఫ్సీ నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ కావాల్సి ఉంది. 1400 కోట్లు మేం కట్టాల్సింది కట్టాం. లోన్ వచ్చినట్లే అని అనుకుంటే కిషన్ రెడ్డి అడ్డుకున్నారు . మే 20 న ఖట్టర్ ను, 21 న అశ్వినీ వైష్ణవ్ ను కలిసి ఇవ్వొద్దని చెప్పారు. అందుకే మేం కిషన్ రెడ్డి వెనక పడుతున్నాం. ఇవాళ నిధులు విడుదల కావాల్సి ఉంది.. ఆ బాధ్యత కిషన్ రెడ్డిదే. మీకు కష్టమనుకుంటే మీ 50 శాతం భాగస్వామ్యం అవసరం లేదు . మీరు ఎన్వోసీ ఇవ్వండి? మేమే పూర్తిగా భరించి మెట్రో విస్తరణ చేసుకుంటామని అన్నారు.

మీరు సికింద్రాబాద్ ఎంపీగా ఉన్నారు.. నలుగురు మీ ఎంపీలు ఉన్న ప్రాంతంలోనే మెట్రో విస్తరణ జరగాల్సి ఉంది. ఎందుకు కిషన్ రెడ్డి బాధ్యత తీసుకోరు? వరంగల్ ఎయిర్ పోర్టు స్పీడ్ అయ్యాక వెళ్లి రామ్మోహన్ నాయుడిని కలిశాడు.. ఆ పనులు స్లో అయ్యాయి. జపాన్ సంస్థ ఇప్పటికే నిధులను ఐఆర్ఎఫ్సిఅ కి విడుదల చేసింది.. కానీ ఎఖీఈఅ రాష్ట్ర ప్రభుత్వానికి బదిలీ చేయడంలేదు. ఆ డబ్బులకు వడ్డీ ఎవరు కట్టాలి. కిషన్ రెడ్డి చెప్పాలి రిజర్వు బ్యాంకును ఒప్పించిన లెటర్ కూడా తీసుకెళ్లి ఇచ్చాం.. అయినా లోన్ ట్రాన్స్ఫర్ కాకుండా అడ్డుకున్నారు దీనిపై కిషన్ రెడ్డి బాధ్యత తీసుకుంటారా లేదా అని ప్రశ్నించారు.

లేకపోతే ఎన్వోసీ ఇచ్చి మీ భాగస్వామ్యం వదులుకుంటారా? అలా చేస్తే మేమే మెట్రో ఫేజ్ 2 కట్టుకుంటాం. కేసీఆర్ రండ అని మాట్లాడితే ఆయన్ను కిషన్ రెడ్డి పల్లెత్తు మాట అనలేదు.. ఎదురు చెప్పలేదు. మేమేం అనకపోయినా మాపై సవాళ్లు విసురుతున్నారు. 122 కి.మీ మెట్రో రెండోదశకు కేంద్రం భాగస్వామ్యం తీసుకుంటుందా లేదా? మెట్రో ఫేజ్ 2 కు ఎన్వోసీ ఇస్తారా లేదా? కిషన్ రెడ్డి చెప్పాలి . ఇవాళ ట్రాన్స్ఫర్ కావాల్సిన లోన్ ట్రాన్స్ఫర్ చేయించండి. కిషన్ రెడ్డి పై మాకు గౌరవం ఉంది? కానీ ఆయనపై అసహనం ఉంది. కిషన్ రెడ్డి వెనక కేటీఆర్ ఉన్నారు? కేటీఆర్ కుట్రలు కిషన్ రెడ్డి సహకరిస్తున్నారు. అహ్మదాబాద్, ఉత్తర ప్రదేశ్, వైజాగ్ కు కూడా మెట్రోను మంజూరు చేశారు.. కానీ తెలంగాణకు ఇవ్వడంలేదు. . వివక్ష ఏ స్థాయిలో ఉందో మీరే అర్థం చేసుకోండి. రాజకీయాల కోసం నేను మాట్లాడటంలేదు. మెట్రో మొదటి దశను స్వాధీనం చేసుకొని, మెట్రో ఫేజ్ 2 ను పూర్తి చేసుకోవడమే మా లక్ష్యమని స్పష్టం చేసారు.

# ఇందిరమ్మ ఇళ్లకు 77 లక్షల దరఖాస్తులు

## స్థలం లేనివారికీ మంజూరు

హైదరాబాద్ : తెలంగాణ రేవంత్ సర్కార్ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి మంచి స్పందన వస్తోంది. ఇప్పటివరకు ఇళ్లకోసం దాదాపు 77 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. తొలి విడత ఎల్1లో సొంత స్థలం ఉండి ఇళ్లు లేని 23 లక్షల మందిని ప్రభుత్వం ఎంపిక చేసి రూ. 6,500 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం రెండో విడత మంజూరు చేయనుంది. ఇక స్థలం లేనివారికి ప్రభుత్వ స్థలాల్లో కట్టించాలని భావిస్తోంది. కాగా తొలి విడతలో పూర్తయిన ఇళ్లు ఆమోదయోగ్యంగా ఉండటంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై లబ్ధిదారులకు ఆసక్తి పెరిగింది.




# ప్రభుత్వ బడుల్లో అల్పాహార పథకం ప్రారంభం..

## విద్యార్థులకు సీఎం రేవంత్ సందేశం

హైదరాబాద్, జూన్ 15: వేసవి సెలవుల అనంతరం తెలంగాణ వ్యాప్తంగా సోమవారం పాఠశాలలు పునఃప్రారంభమయ్యాయి. కొత్త విద్యా సంవత్సరం తొలి రోజు నుంచే రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం అల్పాహార పథకాన్ని ప్రారంభించింది. రాష్ట్రంలోని 1,269 ప్రభుత్వ పాఠశాలల్లో ఈ పథకాన్ని అమలు చేస్తుండగా, దీని ద్వారా సుమారు 1.44 లక్షల మంది విద్యార్థులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ పథకం కింద విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు, మిగిలిన మూడు రోజులు రాగి మాల్ట్ అందిస్తారు. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులందరికీ ఈ అల్పాహారం వర్తిస్తుంది. ఇప్పటికే అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రభుత్వ జూనియర్ కాలేజీ విద్యార్థులకు కూడా విస్తరించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో పౌష్టికాహార లోపాన్ని నివారించడం, హాజరు శాతం పెంచడం, డ్రాపౌట్లను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. 2026-27 రాష్ట్ర బడ్జెట్‌లో ఈ పథకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. చాలా రోజుల తర్వాత పాఠశాలలు తెరుచుకోవడంతో విద్యార్థుల సందడి నెలకొంది. కొత్త దుస్తులు, బ్యాగులతో విద్యార్థులు ఉత్సాహంగా బడిబాట పట్టారు. పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. "పాఠశాల కేవలం పాఠాలు నేర్పే ప్రదేశం కాదు. మన వ్యక్తిత్వాన్ని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే దేవాలయం. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని నేను గట్టిగా నమ్ముతున్నాను. అందుకే విద్యారంగాన్ని అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దేందుకు అనేక సంస్కరణలు చేపట్టాం" అని సీఎం తన సందేశంలో పేర్కొన్నారు."అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి పౌష్టికాహారం అందించడమే కాకుండా, విద్యార్థుల భవిష్యత్తు కోసం అనేక చర్యలు తీసుకుంటున్నాం. విద్యార్థులు ఉత్సాహంగా చదువుకోవాలి. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వంలో జ్ఞానాన్ని సంపాదించి, మీ కలలను సాకారం చేసుకోవాలి. విద్య అనేది ఎవరూ దొంగిలించలేని గొప్ప సంపద" అని విద్యార్థులకు సూచించారు.



# సింగరేణిలో కవిత బొగ్గుబాయి యాత్ర..

## రూ. 50 వేల కోట్ల బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్



హైదరాబాద్, జూన్ 15: తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మైన్-1 వద్ద బొగ్గుబాయి కార్యక్రమాన్ని ప్రారంభించి సింగరేణి కార్మికులతో ముఖాముఖి చర్చించారు.

టీఆర్ఎస్ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతెలంగాణ రక్షణ సేన (ఞఖీూ) చేపట్టిన "బొగ్గుబాయి" కార్యక్రమంలో భాగంగా టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మంచిర్యాల జిల్లాలోని కాసిపేట మైన్-1సందర్శించి సింగరేణి కార్మికులతో ముఖాముఖి మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకుని, అనంతరం నిర్వహించిన గేటు మీటింగ్ లో రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి యాజమాన్యంపై తీవ్ర విమర్శలు చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాల్సిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం రేవంత్ రెడ్డి సింగరేణి ప్రాంతాలకు వచ్చి వినతిపత్రాలు ఇస్తూ కార్మికులను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కవిత ఆరోపించారు. పాలసీలు రూపొందించి అమలు చేయాల్సిన పాలకులు విస్మరించారని విమర్శించారు. సింగరేణి కార్మికులకు హక్కుగా రావాల్సిన డిపెండెంట్ ఉద్యోగాల విషయంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని కవిత అన్నారు. కొత్త బొగ్గు గనులు తీసుకొస్తే లక్షకు పైగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని, కానీ ప్రభుత్వం ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదన్నారు. అండర్ గ్రౌండ్ మైనింగ్ ను క్రమంగా మూసివేసి, ఓపెన్ కాస్టను పెంచే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణిని నిజంగా కాపాడాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉంటే సంస్థకు బకాయి ఉన్న రూ. 50 వేల కోట్లను వెంటనే చెల్లించాలని కవిత డిమాండ్ చేశారు. హైదరాబాద్, ఢిల్లీలో ఉండి సింగరేణికి కొత్త బొగ్గు బావులు తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆమె పేర్కొన్నారు. సింగరేణిలో నెలకు రెండుసార్లు జరగాల్సిన మెడికల్ బోర్డులను నిర్వహించేందుకు కూడా పోరాటం చేయాల్సి వస్తోందని అన్నారు. టీఆర్ఎస్ ఏర్పాటు తర్వాత సింగరేణిలో కవిత తొలి పర్యటన ఇదే. కాసిపేట నుంచి ప్రారంభమైన "బాయి బాట" కార్యక్రమం వారం రోజుల పాటు కొనసాగుతుందని, సింగరేణి 11 ఏరియాల్లో పర్యటించి కార్మికుల సమస్యలను వారిని అడిగి ప్రత్యక్షంగా తెలుసుకుంటామని చెప్పారు. సింగరేణి కార్మికుల పిల్లలకు నాణ్యమైన విద్య, వైద్య సేవలు అందుబాటులో లేవని కవిత అన్నారు. కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని పూర్తిగా ఉచితంగా అందించడమే తమ లక్ష్యమన్నారు. తెలంగాణ రక్షణ సేన పాంచజన్యం పేరిట 5 కీలక అంశాలతో ప్రజల ముందుకు వచ్చిందన్నారు. తెలంగాణ ఉద్యమం నుంచి ఇప్పటి వరకు సింగరేణి కార్మికులతో అనుబంధం కొనసాగుతోందని, ఎక్కడ ఉన్నా తెలంగాణ రక్షణ సేన "పాంచజన్యం" పేరిట ఐదు కీలక అంశాలతో ప్రజల ముందుకు వచ్చిందన్నారుతెలంగాణ ఉద్యమం నుంచి ఇప్పటి వరకు సింగరేణి కార్మికులతో అనుబంధం కొనసాగుతోందని, ఎక్కడ ఉన్నా వారి కోసం పోరాటం చేశానని కవిత గుర్తు చేశారు. కొత్త రాజకీయ శక్తిగా ఏర్పడిన టీఆర్ఎస్ పార్టీకి సింగరేణి కార్మికుల దీవెనలు, మద్దతు ఉండాలని కోరారు.

## ప్ర రా బి నేటిమాట..

ఎదుటివారితో పోటీపడే తత్వం ఉండాలి కానీ..
నాశనం చేయాలనుకునే మనస్తత్వం ఉండకూడదు..
ఇది ఎదుటివారి కంటే మనకే ఎక్కువ ప్రమాదం
క్రమశిక్షణ,సహనం, స్థిరత్వం
అనేవి చిన్నప్పుడే అలవాట్లుగా
మారితే.. పెద్దయ్యాక అద్భుతమైన, అసాధారణ
జీవితాన్ని ఇస్తాయి.!

- ప్రమీల రాణి బి

# మెట్రోను కిషన్ అడ్డుకుంటున్నారు

హైదరాబాద్, జూన్ 15: హైదరాబాద్ విస్తరణను అడ్డుకుంటుందని కేందమంత్రి జి.కిషన్ రెడ్డేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. మెట్రో టేకోవర్ కావాల్సిన ఐఆర్ఎఫ్‌సీ రుణం కోసం రాష్ట్ర ప్రభుత్వం తరఫున అంతా సిద్ధం చేసుకున్నట్లు వెల్లడించారు. కానీ, కిషన్‌రెడ్డి తన సహచర మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో కలిసి కుట్ర పన్నారని ఆరోపించారు. రుణం మంజూర్ కాకుండా అడ్డుకున్నారని పేర్కొన్నారు.

జపాన్ నుంచి నిధులు కూడా వచ్చాయని రేవంత్ తెలిపారు. కానీ, వాటిని రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం ఇవ్వడం లేదని ఆరోపించారు. రాజకీయంగా నష్టం జరుగుతందనే కుట్ర పన్నుతున్నారని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసే మెంట్రో విస్తరణను అడ్డుకుంటున్నారని తెలిపారు. ఈ విషయాలపై కేంద్రాన్ని అడిగితే.. కింద సమస్యలు ఉన్నాయని తెలిపినట్లు వెల్లడించారు. మెట్ంరో విస్తరణకు రూ.40 వేల కోట్లు కావాలిన , అంతా మేమే భరిస్తా, కేవలం ఎన్‌ఓసీ ఇవ్వండి కేంద్రం భాగస్వామ్యం లేకుండా నిర్మిస్తామన్నాం. సమస్యలపై చర్చిద్దామంటే కిషన్‌రెడ్డి సమయం ఇవ్వట్లేదని రేవంత్ అన్నారు. ఆయనపై ఎలాంటి కోపం లేదని తెలిపారు. కేవలం ఆయన నుంచి సహకారం మాత్రమే కోరుకుంటున్నానన్నారు. అహ్మదాబాద్ మెట్రోకు అనుమతి, నిధులు ఇచ్చారని, విశాఖ మెట్రో నిర్మాణానికి కూడా అనుమతుల ఇచ్చారని గుర్తు చేశారు. కానీ, హైదరాబాద్ మెట్రోకు నిధులతో అనుమతులూ లేవని విమర్శించారు. అక్కడే వివక్ష ఉన్నట్లు స్పష్టంగా అర్థమవుతోందని ఆరోపించారు.కేసీఆర్‌కు కిషన్ రెడ్డి లొంగిపోయారని రేవంత్ ఆరోపించారు. ఆయనకు అంత తెలివిలేదంటూ ఘాటు విమర్శలు చేశారు. కేటీఆర్ చెప్పినట్లు నడుచుకుంటున్నారని పేర్కొన్నారు. ఆయన డైరెక్షన్‌లోనే కిషన్‌రెడ్డి వెళ్తున్నారని పేర్కొన్నారు. గత ప్రభుత్వం మెట్రో నిర్మాణాన్ని ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్మించలేదన్నారు. ఇప్పుడు దాన్ని సరిచేసుకుంటామంటే వివిధ రకాలలుగా అడ్డు తగులుతున్నారని పేర్కొన్నారు.



మొదటి దశ మెట్రోను నడుపుతున్న ఎల్ అండ్ టీ సంస్థ భారీ నష్టాల కారణంగా రెండో దశ విస్తరణకు చేతులెత్తేసిందని సీఎం వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ సలహా మేరకే, ఎల్ అండ్ టీకి చెందిన రూ. 30,000 కోట్ల విలువైన మెట్రో ఆస్తులను కేవలం రూ. 15,000 కోట్లకే రాష్ట్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకునేందుకు ఒప్పందం కుదుర్చుకుందని తెలిపారు. ఎల్ అండ్ టీకి ఉన్న 8.25% అధిక వడ్డీ బ్యాంక్ రుణాలను తీర్చడానికే తాము జపాన్ సంస్థ నుంచి 4% వడ్డీతో ఐఆర్ఎఫ్‌సీ ద్వారా లోన్ అరేంజ్ చేశామని, ఆర్బీఐ అనుమతి పత్రం ఇచ్చినా కేంద్రం ఎందుకు అడ్డుకుంటోందని ప్రశ్నించారు.

## సంపాదకీయం

మంగళవారం, జూన్ 16, 2026

# టార్గెట్ టూ థర్డ్....

2024 ఎన్నికల తరువాత మోదీ ప్రభుత్వం ఇతర పార్టీలపై ఆధారపడాల్సి వచ్చింది. కానీ, గత రెండేళ్లుగా తన బలాన్ని పెంచుకోవడానికి బీజేపీ చాలా చాలా ప్రయత్నాలు చేస్తున్నది. దీర్ఘకాలంగా తమతో ప్రయాణం చేస్తున్న కొన్ని పార్టీలు, పరిస్థితులను బట్టి మారే మరికొన్ని మిత్ర పక్షాలు, రాజకీయ అవసరాలు, అంశాలవారీగా మద్దతిచ్చే పక్షాలకు దగ్గరయ్యేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తున్నది. లోక్‌సభలో ప్రస్తుతం బీజేపీకి 240 సీట్లు ఉన్నాయి. ఎన్డీయే మిత్రపక్షాలను కలిపినా 293 సీట్లతో సాధారణ మెజారిటీ మాత్రమే ఉన్నది. మూడింట రెండొంతుల మెజారిటీ కావాలంటే 362 సీట్లు అవసరం. మూడింట రెండొంతుల మెజారిటీ లేకపోతే ఏమవుతుందో డీలిమిటేషన్ బిల్లు, మహిళా రిజర్వేషన్ బిల్లు విషయంలో బీజేపీకి అనుభవంలోకి వచ్చింది. దీంతో వివిధ పార్టీలకు దగ్గరయ్యేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఇందులో భాగంగానే 20 మంది టీఎంసీ ఎంపీలు లక్ష్యంగా ఆపరేషన్ లోటస్‌కు తెరదీసినట్టు తెలుస్తున్నది. వీరితో పాటు శిరోమణి అకాలీదళ్ కూడా బీజేపీతో జతకట్టే అవకాశం ఉంది. ఎందుకంటే, త్వరలో జరుగనున్న పంజాబ్ ఎన్నికల్లో అకాలీదళ్‌తో బీజేపీ పొత్తు పెట్టుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అదే జరిగితే, ఈ రెండు పార్టీల సభ్యులను కలుపుకొని ఎన్డీయే బలం 318కి చేరుతుంది. ఇక తమిళనాడులో డీఎంకేను తోసిరాజని టీవీకేతో కాంగ్రెస్ జతకట్టింది. డీఎంకే గతంలోనూ ఎన్డీయేతో కలిసి పనిచేసింది. ఇటీవల ఇండీ కూటమి సమావేశానికి కూడా డీఎంకే డుమ్మా కొట్టింది. ఈ క్రమంలో డీఎంకేను బీజేపీ సంప్రదించవచ్చు. ఇక వైఎస్సార్సీపీ. టీడీపీతో ఆ పార్టీకి రాజకీయ శత్రుత్వం ఎట్లా ఉన్నప్పటికీ, మొదటినుంచీ బీజేపీతో సత్సం బంధాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఝార్ఖండ్ ముక్తి మోర్చా ఇటీవలి కాలంలో బీజేపీకి అనుకూలంగానే మాట్లాడుతున్నది. ఎన్నికల్లో ఓటమి తరువాతి పరిణామాల క్రమంలో బీజేడీ నేత నవీన్ పట్నాయక్ మళ్లీ బీజేపీ వైపు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీఆర్ఎస్ మొదటి నుంచి కూడా కీలకమైన బిల్లుల విషయంలో మాత్రం బీజేపీ ప్రభుత్వానికి మద్దతు ఇస్తూ వస్తున్నది. ఇప్పుడు కూడా అదే వైఖరి కొనసాగించవచ్చు. ఇక శరద్ పవార్‌కు బీజేపీతో మంచి సంబంధాలే ఉన్నాయి. ప్రస్తుతానికి ఇండీ కూటమితో కలిసి ఉన్నప్పటికీ, కూతురు సుప్రియ రాజకీయ భవిష్యత్తు దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంది. పవార్‌ను బీజేపీ సంప్రదిస్తే, ఆ పార్టీకి ఉన్న 8 మంది బలం ఎన్డీయేకు చేకూరుతుంది. కాకపోతే, టీఎంసీతో పాటు, ఎన్సీపీని విలీనం చేయాలని సోనియాగాంధీ ఇప్పటికే ఆఫర్ ఇచ్చినట్టు సమాచారం. ఇందుకు ఆ పార్టీలు ఏ మేరకు అంగీకరిస్తాయనేది చూడాలి. శరద్ పవార్‌తో పాటు డీఎంకేను తనకు అనుకూలంగా మార్చుకోగలిగితే.. బయటి నుంచి కూడా ముఖ్య బిల్లుల విషయంలోనైనా మద్దతు ఇచ్చే పార్టీల బలాన్ని కలుపుకొంటే మోదీ ప్రభుత్వ బలం దాదాపు 355కి చేరుకుంటుంది. మూడింట రెండొంతుల మెజారిటీకి ఇంకా ఏడుగురు తక్కువవుతారు. ఇక రాజ్యసభలో మూడింట రెండొంతుల మెజారిటీ అంటే 163. బీజేపీ సొంత బలం 113, మిత్రపక్షాలను కలుపుకొంటే ఈ సంఖ్య 144కి చేరుతుంది. పది మంది టీఎంసీ సభ్యులను కలిపితే 154కి చేరుకుంటుంది. బీజేపీకి మద్దతుగా వైఎస్సార్సీపీ 7, బీజేడీ 5, ముగ్గురు ఇండిపెండెంట్లను కలిపితే 169 అవుతుంది. దీంతో రాజ్యసభలో ఎన్డీయేకు పూర్తి మెజారిటీ వచ్చినట్టే. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలతో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. ముఖ్యమైన బిల్లులను పాస్ చేయించుకోవడానికి ఈ సంఖ్య చాలా కీలకమవుతుంది. ఉమ్మడి పౌరస్మృతి, డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు, ఒకే దేశం, ఒకే ఓటు వంటి బిల్లులను ఆమోదించుకోవడానికి బీజేపీకి ఇప్పుడు నంబర్ అవసరమవుతుంది. ముఖ్యంగా లోక్‌సభలో మెజారిటీ కోసం బీజేపీ పెద్దలు చాలా జాగ్రత్తగా పావులు కదుపుతున్నారు. మరోవైపు ఈసీ కూడా భారత ఎన్నికల సంఘం కేంద్ర పాలకపక్షానికి అనుకూలంగా వ్యవహరిస్తూ, గత 12 ఏళ్లుగా ప్రధాని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి జేబుసంస్థగా మారిందనే ఆరోపణలు, విమర్శలు అనేకం. స్వతంత్ర ప్రతిపత్తి గల ఈ రాజ్యాంగ సంస్థ పక్షపాతంతో అధికారంలో ఉన్న బీజేపీకి వంతపాడుతున్నదని ప్రజాసంఘాలు, ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అధికార పార్టీకి అనుకూలంగా లక్షల ఓట్లు తొలగించి విపక్షాల ఓటమికి కారణమైందనే ఆరోపణలు ఈ మధ్యకాలంలో మిన్నంటుతున్నాయి. సుప్రీంకోర్టు మార్గదర్శకాలను పక్కనపెట్టి, ఎలక్షన్ల కమిషనర్లను ఎంపిక చేసే కమిటీలో భారత ప్రధాన న్యాయమూర్తిని తప్పించి, కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకువచ్చిన చట్టం ఏకపక్షంగా ఉండటంతోనే ఎన్నికల కమిషన్ అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నదనే విమర్శ కూడా ఉంది. ఇటీవల మధ్యప్రదేశ్ నుంచి రాజ్యసభకు పోటీచేసిన తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ నామినేషన్‌ను ఎన్నికల సంఘం తిరస్కరించింది. అయితే, ఈ క్రమంలో ఈసీ వ్యవహరించిన తీరుపై అనుమానాలు రాకమానదు. ఎన్నికలు నిస్సందేహంగా, నిష్పక్షపాతంగా జరగాలి. ఎన్నికల పవిత్రతను కాపాడాల్సిన అంతిమ బాధ్యత ఎన్నికల సంఘంపైనే ఉంటుంది. కానీ, కంచె చేను మేసిందన్నట్లుగా ఎన్నికల సంఘం నిర్ణయం ఉన్నది. నిజంగానే అభ్యంతరాలు ఉంటే వివరణ కోరాల్సింది. అయితే, ఎన్నికల కమిషన్ అలా చేయలేదు. తెలంగాణలో ఎలాంటి ఎఫ్ఐఆర్ లేకుండా, మీనాక్షికి సంబంధం లేని కేసులో వచ్చిన నోటీసులను సాకు చూపి నామినేషన్ తిరస్కరించడం సబబు కాదు. ఈ తతంగం వెనుక బీజేపీ ఉందనే ప్రచారం జరుగుతున్నది. మొన్నటికి మొన్న తమిళనాడులో గవర్నర్ అవలంబించిన తీరు ప్రజాస్వామ్య వ్యవస్థలో ఆందోళన కలిగించింది. అక్కడ ప్రజలు ఎన్నుకున్న అతిపెద్ద పార్టీని ప్రమాణస్వీకారానికి పిలువకుండా, రెండు రెండు ఆరు అన్నట్లుగా గవర్నర్ వ్యవహారశైలి ఉన్నది. బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరించి తన సీటు గౌరవాన్ని తగ్గించారు.

- ఎడిటర్

# పాలసీలు చేయాల్సిన ప్రభుత్వ పెద్దలు కార్మికులను మభ్య పెట్టే ప్రయత్నం



### సింగరేణికి బకాయి ఉన్న రూ. 50 వేల కోట్లను వెంటనే చెల్లించాలి
### బొగ్గుబాయి పర్యటన లో కవిత

మందమర్రి,తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత సోమవారం మందమర్రిలో పర్యటించారు. బొగ్గుబాయి" కార్యక్రమంలో భాగంగా కాసిపేట మైన్ 1 పరిశీలించి కార్మికులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పాలసీలు చేయాల్సిన సీఎం, డిప్యూటీ సీఎం లే వినతి పత్రాలిస్తూ సింగరేణి కార్మికులను మభ్య పెడుతున్నారని ఆరోపించారు. డిపెండెంట్ ఉద్యోగాలతో సహా అన్నింటిలో కార్మికులకు అన్యాయం చేస్తున్నారు. కార్మికులకు హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కవిత మాట్లాడుతూ తెలంగాణ లో కొత్త రాజకీయ శక్తిగా వచ్చాం. సింగరేణి బిడ్డల ఆశీర్వాదం కోసం ఇక్కడకు వచ్చాను. తెలంగాణ ఉద్యమంలో కలిసి పనిచేశాం, బీఆర్ఎస్ ప్రభుత్వం లోనూ కలిసి పనిచేశాం. నేను ఎక్కడ ఉన్న కూడా అనునిత్యం మీ పక్కనే ఉండి పోరాటం చేశాను. సింగరేణిలోని మెడికల్ బోర్డు పెట్టకపోతే హైదరాబాద్ లోని సింగరేణి భవన్ ను ముట్టడించాం. ఈ ప్రభుత్వంలో సర్వసామాన్యంగా జరగాల్సిన పనులకు పోరాటం చేయాల్సి వస్తోందని అన్నారు. హైదరా బాద్, ఢిల్లీలో ఉండి మనకు బొగ్గు బావులు తేవాల్సిన సీఎం, డిప్యూటీ సీఎం లు మీకే వినతి పత్రాలు ఇస్తున్నారు. మనకు ఐటీ సమస్య లేకుండా, నెలకు రెండుసార్లు మెడికల్ బోర్డు పెట్టాల్సిన పనులు ఈ ప్రభుత్వం చేయటం లేదు. చేయాల్సిన పనులు చేయకుండా ఇక్కడకు వచ్చి కార్మికులను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కానీ కార్మికులతో నిరంతరం ఉండి ఎవరు పోరాటం చేస్తారో మీ అందరికీ తెలుసు. మనకు ముఖ్యంగా హక్కుగా రావాల్సిన డిపెండెంట్ ఉద్యోగాల కోసం పోరాటం చేయాల్సి ఉంది. సింగరేణికి బొగ్గు బావులు తెచ్చుకుంటే దాదాపు లక్ష ఉద్యోగాలు ఇవ్వవచ్చు. కానీ అన్నింటినీ ప్రైవేట్ పరం చేయాలని, అండర్ గ్రౌండ్ మైనింగ్ ను రద్దు చేయాలని ప్రయత్నిస్తున్నారు. టీఆర్ఎస్ కార్మికుల కోసం హెచ్ఎంఎస్ తో కలిసి పోరాటం చేస్తుంది. రానున్న ఏ ఎన్నికల్లోనైనా, పోరాటాల్లోనైనా హెచ్ఎంఎస్ తో కలిసి టీఆర్ఎస్ సంయుక్తంగా పోరాడుతుందని అన్నారు. హెచ్ఎంఎస్ అధ్యక్షులు రియాజ్ ఎక్కడ కాంప్రమైజ్ కాకుండా పోరాటం చేస్తున్న సంగతి మీకు తెలిసిందే. మనకు ఢిల్లీ స్థాయిలో పనులు కావాలంటే జేబీసీసీ లో మనం పోరాడాలి. రియాజ్ అందులో సభ్యులుగా ఉండి సింగరేణి కార్మికుల కోసం పోరాటం చేస్తున్నారు. పాలసీలు చేయాల్సిన ప్రభుత్వ పెద్దలు కార్మికులను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. నిజానికి సింగరేణిని కాపాడాలనే చిత్తశుద్ధి ఉంటే సింగరేణికి బకాయి ఉన్న రూ. 50 వేల కోట్లను వెంటనే చెల్లించాలి. వారం రోజుల పాటు బాయి బాట కార్యక్రమం ఉంటుంది. కాసిపేట నుంచే బాయి బాట కార్యక్రమం మొదలుపెట్టాం. ఓపెన్ కాస్ట్ మైనింగ్ పెంచే ప్రయత్నం చేస్తున్న సింగరేణి కార్మికుల భద్రతను పట్టించుకోవటం లేదని అన్నారు. ఇప్పుడున్న కార్మికుల్లో చాలా మంది యువ వయసు వాళ్లు ఉన్నారు. వారి పిల్లలు చదువుకునేందుకు సరైన స్కూల్స్, సరైన హాస్పిటల్స్ లేవు. అన్నింటిల్లో ప్రైవేట్ ను తీసుకొచ్చి వైద్యాన్ని మరింత ఖరీదు చేసే ప్రయత్నం చేస్తున్నారు. తెలంగాణ రక్షణ సేన పాంచజన్యం అనే ఐదు కీలక అంశాలతో ముందుకు వచ్చింది. కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్నిపూర్తిగాఉచితంగా మేము అందజేస్తాం ఈ ప్రభుత్వం ఇవ్వగలిగే స్థాయిలో ఉండి ఇవ్వటం లేదు. టీఆర్ఎస్ పెట్టిన తర్వాత సింగరేణిలో నా మొదటి యాత్ర ఇది. మా పార్టీకి సింగరేణి కార్మికుల దీవెనార్తి ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు.

## జర్మన్ భాషా ప్రావీణ్యంతో అంతర్జాతీయ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి: మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి

హైదరాబాద్,జర్మన్ భాష నేర్చుకోవడంలో క్రమశిక్షణ, నిరంతర సాధనే విజయానికి మార్గమని రాష్ట్ర మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. విదేశీ భాషల్లో ప్రావీణ్యం సాధించడం ద్వారా యువత అంతర్జాతీయ స్థాయిలో లభించే ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవచ్చని ఆయన అన్నారు. హైదరాబాద్లోని టామ్కామ్ (టాఓఅూఓ) కార్యాలయంలో జర్మన్ భాషా శిక్షణ పొందుతున్న విద్యార్థులు, అధ్యాపకులతో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్మనీలో ఉద్యోగ అవకాశాలను లక్ష్యంగా పెట్టుకున్న యువత కోసం టామ్కామ్ ఆధ్వర్యంలో జర్మన్ భాషా శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నర్సింగ్, ఇంజినీరింగ్ తదితర రంగాల్లో జర్మనీలో మంచి వేతనాలతో కూడిన ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. కొత్త భాషను నేర్చుకుని జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాల్లో ఉద్యోగాలు సాధించడం యువతకు గొప్ప అవకాశమని అన్నారు. ఇటీవల మందమర్రిలో ప్రారంభించిన జర్మన్ భాషా శిక్షణ తరగతులకు విశేష స్పందన లభించిందని తెలిపారు. మందమర్రి కేంద్రంలో ఇప్పటికే సుమారు 200 మంది యువత జర్మన్ భాషా కోర్సులో చేరినట్లు వెల్లడించారు. విద్యార్థుల హాజరును నిరంతరం పర్యవేక్షిస్తూ శిక్షణ నాణ్యతను మరింత మెరుగుపరుస్తున్నామని చెప్పారు. విదేశీ ఉద్యోగాలను పొందడంలో భాషా ప్రావీణ్యమే ప్రధాన అడ్డంకిగా మారుతోందని, దానిని అధిగమించేందుకు విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు ఒక్క తరగతిని కూడా మిస్ కాకుండా క్రమం తప్పకుండా హాజరై భాషపై పూర్తి పట్టు సాధించాలని సూచించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో శిక్షణ పొందితే ఉన్నత స్థాయి భాషా నైపుణ్యాలను సులభంగా సాధించగలరని పేర్కొన్నారు. ఏ భాషనైనా నేర్చుకోవాలంటే నిరంతర అభ్యాసమే విజయానికి మూలమని మంత్రి స్పష్టం చేశారు. ఇటువంటి భాషా శిక్షణ కార్యక్రమాలు యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలను కల్పించడంతో పాటు అంతర్జాతీయ స్థాయిలో విజయవంతమైన కెరీర్ నిర్మాణానికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

## హైదరాబాద్‌దరాబాద్లో ప్రభుత్వ పాఠశాలల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

హైదరాబాద్,హైదరాబాద్లో తెలంగాణ ప్రభుత్వం విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రభుత్వ పాఠశాలల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పొన్నం ప్రభాకర్ తో కలిసి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఉదయం అల్పాహారం మరియు పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. అల్పాహారం మరియు పాలు పంపిణీ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో పోషకాహార లోపాలను తగ్గించడంతో పాటు, పాఠశాలలకు హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని ఆమె అన్నారు. విద్యార్థులు విద్యలో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# అనురాగ్ యూనివర్సిటీలో ఎంబీఏ బీఎఫ్ఎస్ఐ కోర్సు ప్రారంభం..

### కేపీఎంజీ ఇండియాతో భాగస్వామ్యం

హైదరాబాద్, గాయత్రి ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నడుస్తున్న ప్రముఖ విద్యాసంస్థ అనురాగ్ యూనివర్సిటీ.. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (ఃఈూఎ) రంగంలో మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ (ఓఃం) కోర్సును ఇవాళ ప్రకటించింది. ఈ కోర్సులో భాగంగా ఎంపిక చేసిన కొన్ని ప్రత్యేక సబ్జెక్టులను బోధించడానికి, అలాగే విద్యార్థులకు ఇండస్ట్రీ నాలెడ్జ్ అందించడానికి ప్రముఖ కన్సల్టింగ్ సంస్థ కేపీఎంజీ (ఐఖఓఉ తిని ఎనిటతిజీ) సాంకేతిక సహాయాన్ని అందించనుంది. ఈ టూ-ఇయర్ ఫుల్-టైమ్ ప్రోగ్రామ్ పూర్తి డిజైన్, నిర్వహణ, విద్యార్థుల అసెస్‌మెంట్ (మూల్యాంకనం) బాధ్యతలను అనురాగ్ యూనివర్సిటీ చూసుకుంటుంది. హైదరాబాద్ క్యాంపస్‌లో 30 మంది విద్యార్థుల పరిమిత సీట్లతో ప్రారంభం కానున్న ఈ మొదటి బ్యాచ్ క్లాసులు 2026 ఆగస్టు నుండి మొదలవుతాయి. ఈ కోర్సు కోసం అప్లికేషన్ల ప్రక్రియ ప్రస్తుతం కొనసాగుతోంది. 2026 జులై మొదటి వారంలో దరఖాస్తుల గడువు ముగుస్తుంది. తరగతి గది అభ్యాసానికి, ఈ రంగంలోని వాస్తవ పనితీరుకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యంగా ఈ ఎంబీఏ బీఎఫ్ఎస్ఐ (ఓఃం-ఃఈూఎ) కోర్సును రూపొందించారు. ఈ రంగం వాస్తవంగా ఎలా పనిచేస్తుందనే అంశాలను ప్రతిబింబించేలా కేపీఎంజీ ఇండియా ఈ పాఠ్యప్రణాళికను పాక్షికంగా సిద్ధం చేసింది. ఇందులో భాగంగా విద్యార్థులు బ్యాంకింగ్ ఆపరేషన్స్, ఫైనాన్షియల్ అనాలిసిస్, రిస్క్ అండ్ కాంప్లయన్స్, వెల్త్ మేనేజ్‌మెంట్ మరియు ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్ వంటి విభాగాలలో ఇండస్ట్రీ కేస్ స్టడీస్, అప్లైడ్ లెర్నింగ్ మాడ్యూల్స్ మరియు క్యాప్‌స్టోన్ ప్రాజెక్టులలో పాల్గొనే అవకాశం లభిస్తుంది. అయితే విద్యార్థుల అసెస్‌మెంట్ మరియు గ్రేడింగ్ ప్రక్రియను మాత్రం పూర్తిగా అనురాగ్ యూనివర్సిటీ మాత్రమే నిర్వహిస్తుంది. ఈ మీడియా సమావేశంలో అనురాగ్ యూనివర్సిటీ స్ట్రాటజీ అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్, అనురాగ్ పల్లా మరియు కేపీఎంజీ ఇండియా ఎడ్యుకేషన్ అండ్ స్కిల్ డెవలప్‌మెంట్ పార్ట్‌నర్ అండ్ నేషనల్ హెడ్, నారాయణన్ రామస్వామి మాట్లాడారు.

## స్వచ్ఛ తిరుపతిలో భాగస్వాములు అవ్వండి.

### కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి.

స్వచ్ఛ తిరుపతి లో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నగరపాలక సంస్థ కమిషనర్ (ఎఫ్.ఏ.సి) శారదా దేవి పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో భాగంగా నగరంలోని కొర్లగుంట, సంజయ్ గాంధీ కాలనీ, వివేకానంద కూడలి తదితర ప్రాంతాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. స్థానికులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నగరంలో పారిశుధ్య పనులను మరింత మెరుగ్గా చేపట్టాలని సూచించారు. కాలువల్లో, రోడ్ల పక్కన, కూడళ్ళలో చెత్త, పిచ్చి మొక్కలు లేకుండా శుభ్రం చేయాలని తెలిపారు. నగరంలో స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పర్యటిస్తోందని తెలిపారు. అధికారులు, సిబ్బంది ప్రజలతో సమన్వయం చేసుకుని స్వచ్ఛ సర్వేక్షన్ లో తిరుపతిని ఉన్నత స్థానంలో నిలిపేందుకు సహకరించాలని తెలిపారు. ప్రజలందరూ చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే మా సిబ్బందికి ఇచ్చి నగర పరిశుభ్రత కు సహకరించాలని పిలుపునిచ్చారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ లో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, డి.ఈ. ప్రసాద్, శానిటరీ సూపర్ వైజర్లు చెంచయ్య,

## భార్య ఆత్మహత్య కేసులో భర్త అరెస్టు

హైదరాబాద్,ఆరు నెలల పాపతో మహిళ బిల్డింగ్ పైనుండి దూకి ఆత్మహత్య చేసుకున్న కేసులో భర్తను రిమాండ్ కు తరలించారు. మియాపూర్లో మయూరి నగర్ పరిధిలోని ఓ అపార్ట్మెంట్లో నివసిస్తూ, తన ఆరు నెలల పాపతో ఆరవ అంతస్తు నుండి దూకి ఈషా సాహు(37) అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. రెండో కూతురు పుట్టిందని భర్త భూపేంద్రసాహు వేధించడమే కారణమని మృతురాలి తల్లిదండ్రులు ఫిర్యాదు చేసారు. మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి భర్తను అరెస్ట్ చేసి రిమాండ్కు తరలించారు. ప్రమాదంలో తల్లి అక్కడికక్కడే మృతిచెందగా, పాప గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది.

## సోదరి కలిపించడంలేదు

### రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్మన్ ఫిర్యాదు

హైదరాబాద్,మాజీ మేయర్, తెలంగాణ మహిళా కమిషన్ చైర్మన్ గద్వాల విజయలక్ష్మి తన సోదరి కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేసారు. బంజారాహిల్స్ రోడ్ నంబర్ 12లో నివసించే తన సోదరి కె.నమ్రత(57) ఈ నెల 4వ తేదీన ఉదయం 10 గంటలకు ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లి తిరిగి రాలేదని విజయలక్ష్మి ఫిర్యాదులో పేర్కొన్నారు. సతీష్(35), సత్యనారాయణ(45), కుమారి(45) అనే ముగ్గురు వ్యక్తులపై అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బంజారా హిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## వ్యాపారి కిడ్నాప్.. కోటి రూపాయల బంగారం దోపిడి

పలమనేరు ,పలమనేరు రూరల్ మండలం సముద్రపల్లి వద్ద గంగవరం కు చెందిన వ్యాపారి రవిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసారు. గత ఆదివారం సొంత గ్రామం గంగవరంలో జాతరకు రవి హాజరైయాడు. మిత్రులతో సముద్ర పల్లి వద్ద తన సొంత మామిడి తోటలో డిన్నర్ ఏర్పాటు చేసాడు. డిన్నర్ ముగించుకుని తిరిగి వస్తుండగా సినీ పక్కీలో రవిని కిడ్నాప్ చేసారు. . తోట నుండి బయటకు వచ్చిన రవి కారును మరో మూడు కార్లు వెంబడించాయి. మూడు కార్లలో వచ్చిన కిడ్నాపర్స్ కొద్ది దూరంలోనే రవి కారును ఆపి రౌండప్ చేసారు. . కారులో అప్పటికే ముగ్గురు మిత్రులతో కలిసి రవి ప్రయాణిస్తున్నాడు. ఎం సి రవి ఎవరు అంటూ కిడ్నాప్ ముఠా ప్రశ్నించింది. రవి ఎవరో తెలుసుకొని మేము కేరళ పోలీసులు అంటూ హ్యాండ్ కప్స్ వేసి రవి ని తీసుకువెళ్లారు. మిత్ర బృందం అదే రోజు పోలీసులకు ఫిర్యాదు చేసింది. సోమవారం నాడు రవి తిరిగి వచ్చాడు. ... నా వద్ద ఉన్న కోటి బంగారం దోచుకుని 20 లక్షల క్యాష్ తీసుకున్నట్టు పోలీసులకు రవి ఫిర్యాదు చేసాడు. పోలీసులకు తన మిత్రుడైన ప్రసాద్ మీద బాధితుడు అనుమానం వ్యక్తం చేసాడు. పోలీసులు .. అందరినీ అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.

## నా కోరిక తీరిస్తేనే సినిమాల్లో ఛాన్స్

### యువనటిని వేధించిన క్యాస్టింగ్ ఆర్టిస్ట్..
### బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు

హైదరాబాద్,కొన్నేళ్లుగా సినీ రంగంలో ఉన్న ఓ యువనటి(21)కి ఓ సినిమాలో హీరోయిన్ స్నేహితురాలి పాత్ర ఇప్పిస్తానని ప్రసాద్ అనే క్యాస్టింగ్ ఆర్టిస్ట్ సంప్రదించాడు. 2025 అక్టోబర్ నుండి డిసెంబర్ వరకు ఈ సినిమా షూటింగ్ పూర్తవగా, నటికి ఇవ్వాల్సిన రూ.90 వేల పారితోషికం, రూ.38 వేల ప్రయాణ చార్జీలు ఇవ్వకుండా ప్రసాద్ తప్పించుకున్నాడు. ఈ ఏడాది ఫిబ్రవరి 18వ తేదీన తనను కలవమని చెప్పి, బలవంతంగా కారులో ఎక్కించుకుని, తన కోరిక తీరిస్తే ఇతర సినిమాల్లో అవకాశాలు ఇప్పిస్తానని సదరు నటిపై లైంగిక దాడికి ప్రయత్నించాడు. నిందితుడి నుండి తప్పించుకుని, జరిగిన విషయాన్ని తన తల్లికి చెప్పడంతో, ప్రసాద్ను బాధితురాలి తల్లి నిలదీసింది. దీంతో ప్రసాద్ బాధితురాలి తల్లిని కూడా దూషించడంతో, పోలీసులకు ఫిర్యాదు చేసారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు బంజారాహిల్స్ పోలీసులు నిందితుడిపై కేసు నమోదు చేసారు.

# హ్యాట్రిక్ పై యోగి గురి

లక్నో, జూన్ 15, (న్యూస్ పల్స్) భారత రాజకీయాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగిన ఉత్తరప్రదేశ్ లో ఎన్నికల వేడి అప్పుడే మొదలైంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చారిత్రాత్మక హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ రికొత్త వ్యూహాలకు పదును పెడుతోంది. గతంలో లాగా కాకుండా, ఈసారి ఎన్నికలకు ముందే యోగి ఆదిత్యనాథ్ తామే సీఎం అభ్యర్థిగా బరిలోకి దిగుతారని పార్టీ జాతీయ నాయకత్వం అధికారికంగా ప్రకటించడం గమనార్హం. గత లోక్‌సభ ఎన్నికల్లో సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ సాధించిన విజయాలకు బ్రేక్ వేయడమే కాకుండా, విపక్షాల ఓటు బ్యాంకును ముక్కలు చేసేందుకు యోగి మార్క్ పొలిటికల్ స్కెచ్ సిద్ధమైంది.అఖిలేష్ యాదవ్ విస్తృతంగా ప్రచారంలోకి తెచ్చిన ఖఆం పిచ్డే, దళిత్, అల్పసంఖ్యాక్ – వెనుకబడిన, దళిత, మైనారిటీల కూటమి ఫార్ములాను దెబ్బతీయడమే యోగి ప్రధాన ఎజెండా. దీనికోసం ఇటీవల యూపీ క్యాబినెట్‌ను విస్తరిస్తూ ఆరుగురు కొత్త మంత్రులతో యోగి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ విస్తరణ వెనుక పక్కా సోషల్ ఇంజనీరింగ్ దాగి ఉంది. సమాజ్ వాదీ పార్టీ బలంగా నమ్ముకునే యాదవేతర ఓబీసీ , దళిత సామాజిక వర్గాలకు మంత్రివర్గంలో పెద్దపీట వేయడం ద్వారా అఖిలేష్ యాదవ్ ఓటు బ్యాంకు పునాదులను కదిలించేలా యోగి వ్యూహాత్మక అడుగులు వేశారు. ఎస్పీ సాంప్రదాయ ఓటు బ్యాంకు అయిన యాదవేతర వెనుకబడిన కులాలను తమ వైపు తిప్పుకోవడం ద్వారా అఖిలేష్ ఖఆం ముసుగును తొలగించాలని యోగి ప్లాన్ చేస్తున్నారు. సమాజ్ వాదీ పార్టీలో యాదవుల ఆధిపత్యంపై అసంతృప్తిగా ఉన్న ఇతర ఓబీసీ ఉప-కులాలను మౌర్య, కుర్మీ, నిషాద్, రాజ్‌భర్ వంటి వర్గాలను బీజేపీ తన వైపు తిప్పుకుంటోంది. ఇందుకోసం చిన్న చిన్న ప్రాంతీయ పార్టీలతో పొత్తులను మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా ఆయా సామాజిక వర్గాల చివరి లబ్ధిదారుడికి చేరేలా యోగి స్వయంగా పర్యవేక్షిస్తున్నారు. కుల



సమీకరణాలతో పాటు రాష్ట్రాన్ని కుదిపేసే క్రైమ్, గ్యాంగ్‌స్టర్ సంస్కృతిని ఉక్కుపాదంతో అణచివేయడం ద్వారా శాంతిభద్రతల అంశాన్ని మరోసారి తన ప్రధాన ఆయుధంగా మలుచుకుంటున్నారు.ఇక రాజకీయంగా విపక్షాలను డిఫెన్స్‌లో పడేసేందుకు యోగి ఆదిత్యనాథ్ మరోసారి తన పాత వైభవమైన 'హార్డ్ హిందుత్వ' అస్త్రాన్ని ప్రయోగించారు. ఇటీవల కుషీనగర్, గొండాలలో జరిగిన బహిరంగ సభల్లో ఆయన నేరుగా సమాజ్ వాదీ పార్టీని రామ విరోధులు గా అభివర్ణించారు. కాంగ్రెస్, సమాజ్ వాదీ పార్టీలు దశాబ్దాల పాటు అయోధ్య రామందిర నిర్మాణాన్ని అడ్డుకున్నాయని, 500 ఏళ్ల హిందువుల నిరీక్షణకు డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే ముగింపు పలికిందని గుర్తు చేశారు. అఖిలేష్ యాదవ్ ఇటీవల అవలంబిస్తున్న సాఫ్ట్ హిందుత్వ పాలిటిక్స్‌ను యోగి తీవ్రంగా ఎండగడుతున్నారు. అభివృద్ధి జాతీయ భద్రత అనే అంశాలను కూడా యోగి ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తున్నారు. ఒకప్పుడు అల్లర్లకు, మాఫియాకు కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న ఉత్తరప్రదేశ్‌లో ఇప్పుడు బ్రహ్మోస్ మిసైల్ తయారీ కేంద్రాలు వస్తున్నాయని, పాకిస్తాన్‌ను సైతం గడగడలాడించే రక్షణ పరిశ్రమలు యూపీ గడ్డపై ఏర్పాటవుతున్నాయని ఆయన చెప్పుకొస్తున్నారు. నవ్య అయోధ్య, కాశీ విశ్వనాథ్ కారిడార్ ద్వారా పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి స్థానిక యువతకు ఉపాధి కల్పించామని, గతంలో జరిగిన పరీక్షల పేపర్ లీకేజీల నిందితులను జైలుకు పంపామని వివరిస్తున్నారు. అఖిలేష్ యాదవ్ కులాల వారీగా ఓట్లను ఏకం చేసే ప్రయత్నం చేస్తుంటే.. యోగి ఆదిత్యనాథ్ మాత్రం ఆ ఓట్లను చీలుస్తూ హిందూ ఓటు బ్యాంకును ఏకం చేస్తూనే, యాదవేతర వెనుకబడిన వర్గాలను అధికారంలో భాగస్వాములను చేసే ద్వంద్వ వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. గడిచిన రెండు ఎన్నికల కంటే కూడా 2027 లో యూపీ అసెంబ్లీలో భారీ మెజార్టీతో బీజేపీ తిరిగి పీఠాన్ని దక్కించుకుంటుందని యోగి ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రూరమైన పొలిటికల్ మైండ్ గేమ్‌లో అఖిలేష్ యాదవ్ యోగి స్పీడ్‌ను ఎంతవరకు తట్టుకుంటారనేది రాబోయే రోజుల్లో తేలనుంది.

## నోరు.. అండర్ వేరూ.. ప్రతీ చోట కాపీ

లక్నో,జూన్ 15, (న్యూస్ పల్స్)ఉత్తర ప్రదేశ్ ఒకటి. ప్రస్తుతం అక్కడ పోలీస్ ఉద్యోగాలకు సంబంధించి ఎంపిక పరీక్షలు జరుగుతున్నాయి.. ఉత్తరప్రదేశ్ పెద్ద రాష్ట్రం కాబట్టి సహజంగానే నిరుద్యోగ సమస్య అధికంగా ఉంటుంది. పైగా చాలా రోజుల తర్వాత అక్కడి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేయడంతో భారీగానే నిరుద్యోగులు దరఖాస్తు చేసుకున్నారు.. ఇప్పటికే శారీరక దారుఢ్య పరీక్షలు పూర్తయ్యాయి. రాత పరీక్షలు నడుస్తున్నాయి. రాత పరీక్షలను అత్యంత పకడ్బందీగా నిర్వహించడానికి అక్కడి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇంతవరకు బాగానే ఉన్నప్పటికీ.. పరీక్ష నిర్వహిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తోంది. విమర్శలకు దారితీస్తోంది.ఉత్తర్ ప్రదేశ్ లోని జౌన్ పూర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో నిర్వహించిన తనిఖీలు దేశవ్యాప్తంగా సంచలనం కలిగించాయి. అక్కడ డిటెక్టర్ తో ప్రతి అభ్యర్థిని తనిఖీ చేస్తున్నారు. ఒక అభ్యర్థి తన అండర్వేర్లో ఫోన్ పెట్టుకుని వచ్చాడు. అది కాస్త డిటెక్టర్ ద్వారా చేసిన తనిఖీల్లో బయటపడింది. దీంతో అభ్యర్థులను ముందుగా అండర్వేర్లో డిటెక్టర్ పెట్టి పరీక్షిస్తున్నారు. ఆ తర్వాత దానిని నోట్లో కూడా పెడుతున్నారు. అండర్వేర్ నుంచి నోరు వరకు దేనిని వదలకుండా డిటెక్టర్ పెడుతుండడంతో అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బయటికి నోరు మెదపకపోయినప్పటికీ.. ఉద్యోగం కావాలి కాబట్టి తప్పనిసరి పరిస్థితుల్లో దానిని తట్టుకుంటున్నారు."ఉద్యోగం సాధించాలంటే కష్టపడాలి. అందులో తప్పులేదు. కానీ ఇలా అండర్వేర్ లో డిటెక్టర్ పెట్టి మళ్ళీ దానిని నోట్లో పెడితే దానిని ఏమనుకోవాలి.. అసలు ఇలా తనిఖీ చేస్తారా.. దీనిని తనిఖీ అంటారా.. ఇంతగనం ఇబ్బంది పెడితే ఎలా పరీక్ష రాయాలి. పరీక్ష రాయడానికి వచ్చిన వారంతా కూడా పేద, మధ్య తరగతివారే. వారికి ఉద్యోగం కావాలి కాబట్టి ఇదంతా భరిస్తున్నారు. కానీ ఇంత ఇబ్బంది పడుతూ ఉద్యోగం సాధించడం అవసరమా అనిపిస్తోందని" సోషల్ మీడియాలో నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు.

## కాంగ్రెస్ గూటికి జగన్ !


### చక్రం తిప్పుతున్న రేవంత్



హైదరాబాద్, జూన్ 15, (న్యూస్ పల్స్)రెండు తెలుగు రాష్ట్రాల రాజకీయాలు ఇప్పుడు ఒకదానికొకటి పెనవేసుకుని, అత్యంత ఆసక్తికరమైన చెస్ గేమ్‌ను తలపిస్తున్నాయి. ఒకవైపు ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కేంద్రంలోని ఎన్డీయే కూటమికి వ్యతిరేకంగా మెల్లగా గళం విప్పుతున్న సూచనలు కనిపిస్తున్నాయి. జగన్ ప్రధాని మోదీ లేదా కేంద్ర ప్రభుత్వంపై నేరుగా వ్యక్తిగత విమర్శలు చేయకుండా, కేవలం విధానపరమైన వ్యతిరేకతను మాత్రమే ప్రదర్శిస్తూ ఆచి తూచి అడుగులు వేస్తున్నారు. ఇదే సమయంలో ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు కర్ణాటక నుంచి దక్కాల్సిన రాజ్యసభ సీటు చివరి క్షణంలో సాంకేతిక, రాజకీయ కారణాల వల్ల చేజారడం గమనార్హం. ఈ పరిణామాలు ఏపీలోనే కాకుండా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పొలిటికల్ వ్యూహాల్లోనూ పెను మార్పులకు కారణమవుతున్నాయి.వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్డీయే కూటమికి దూరంగా జరుగుతూ, లోపాయకారీగా కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతున్నారనే సంకేతాలు పంపడం వెనుక పెద్ద వ్యూహమే ఉంది. ఏపీలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, బీజేపీ కూటమిని ఒంటరిగా ఎదుర్కోవడం కంటే, జాతీయ స్థాయిలో యాంటీ-బీజేపీ శక్తులతో జతకట్టడం మేలనే యోచనలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. దీనిని పసిగట్టిన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. శుక్రవారం నాటి మీడియా చిట్‌చాట్‌లో జగన్‌కు అనుకూలంగా సానుభూతి వ్యాఖ్యలు చేయడం రాజకీయ వర్గాలను ఆశ్చర్యపరిచింది. ఏపీలో జగన్ సభలకు, ర్యాలీలకు కూటమి ప్రభుత్వం అనుమతులు నిరాకరిస్తోందంటూ రేవంత్ మాట్లాడటం వెనుక.. భవిష్యత్తులో జగన్ కాంగ్రెస్‌కు దగ్గరైతే తద్వారా వచ్చే పొలిటికల్ మైలేజీని ఒడిసిపట్టాలనే ముందస్తు ప్లాన్ కనిపిస్తోంది.ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుతో నొచ్చుకున్న ఒక వర్గాన్ని శాంతపరిచేందుకే, జగన్ సభల అనుమతులపై రేవంత్ సానుభూతి అస్త్రం విసిరారనే ప్రచారం సాగుతోంది. హైదరాబాద్ గుండెకాయ లాంటి అమీర్‌పేట్ జంక్షన్‌లో సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా దివంగత నేత ఎన్టీ రామారావు 23 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపింది. కాంగ్రెస్‌కు బద్ధశత్రువుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే పెట్టడంపై తెలంగాణ సెంటిమెంట్ ఉన్న ఒక వర్గం తీవ్ర అసంతృప్తికి లోనైంది. ఈ చర్యతో బీఆర్ఎస్, మలిదశ ఉద్యమకారుల నుంచి రేవంత్ విమర్శలు ఎదుర్కొన్నారు. దీంతో అప్రమత్తమైన రేవంత్ రెడ్డి.. తెలంగాణలోని వైఎస్సార్ అభిమానులను, రెడ్డి సామాజికవర్గాన్ని సమతూకం చేయడానికి జగన్ ప్రస్తావన తెచ్చారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఎన్టీఆర్ విగ్రహం ద్వారా ఆంధ్రా సెటిలర్లు, టీడీపీ సానుభూతిపరుల ఓట్లను కొల్లగొట్టడం.. అలాగే జగన్ సభలపై సానుభూతి చూపడం ద్వారా వైఎస్సార్ ఓటు బ్యాంకును కాపాడుకోవడం రేవంత్ మార్క్ డబుల్ గేమ్ .ఈ మొత్తం పరిణామాల వెనుక ఉన్న అసలు లక్ష్యం.. త్వరలో రాబోయే హైదరాబాద్ నగరపాలక సంస్థ ఎన్నికలే. హైదరాబాద్ పరిధిలో ఆంధ్రా మూలాలున్న ఓటర్లు, సెటిలర్ల గెలుపోటములను శాసిస్తారు. గతంలో ఈ ఓటు బ్యాంక్ అంతా బీఆర్ఎస్ వైపు నిలిచింది. ఇప్పుడు కేసీఆర్ బలహీనపడటంతో ఆ ఓట్లను కాంగ్రెస్ ఖాతాలో వేసుకోవడమే రేవంత్ రెడ్డి ఏకైక అజెండా. అందుకోసమే అటు ఎన్టీఆర్ అభిమానులను, ఇటు వైఎస్సార్ అనుచరులను ఒకేలా ప్రసన్నం చేసుకునే దిద్దుబాటు చర్యలకు ఆయన శ్రీకారం చుట్టారని అంటున్నఏపీలో షర్మిల రాజ్యసభ సీటు మిస్ అవ్వడం కూడా జగన్-కాంగ్రెస్ సాన్నిహిత్యానికి మార్గం సుగమం చేస్తోందనే వాదన ఉంది.

## దూకుడు ప్రదర్శించని బీఆరెస్

హైదరాబాద్, జూన్ 15, (న్యూస్ పల్స్)తెలంగాణ రాజకీయాల్లో భారత్ రాష్ట్ర సమితి ప్రస్తుతం ఒక విలక్షణమైన, అత్యంత సంక్లిష్టమైన దశను ఎదుర్కొంటోంది. అసెంబ్లీ ఎన్నికల పరాజయం తర్వాత, పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవలేకపోవడం గులాబీ శ్రేణులను తీవ్ర నైరాశ్యంలోకి నెట్టింది. పార్టీ పయనంపై రకరకాల ప్రచారాలు జరుగుతున్న సమయంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అంతర్గత సమావేశాల్లో వచ్చే ఎన్నికల్లో మనది ఒంటరి పోరే.. ఏ పార్టీతోనూ పొత్తులు ఉండవు అని గట్టిగా చెప్తున్నప్పటికీ, రాజకీయ వర్గాల్లో మాత్రం ఆ మాటలపై ఇంకా నమ్మకం కలగడం లేదు. దీనికి ప్రధాన కారణం.. కేంద్రంలోని బీజేపీపై, మోదీ ప్రభుత్వంపై కేటీఆర్ గానీ, కేసీఆర్ గానీ ఆశించిన స్థాయిలో దూకుడు ప్రదర్శించకపోవడమే.పార్లమెంట్ ఎన్నికల ఫలితాలను



నిశితంగా గమనిస్తే, బీఆర్ఎస్ సాంప్రదాయ ఓటు బ్యాంకు క్రమంగా బీజేపీ వైపు మళ్లినట్లు స్పష్టమైంది. గతంలో గులాబీ వైపు నిలిచిన అర్బన్, సెమి-అర్బన్, హిందూ ఓటర్లు గంపగుత్తగా కమలం వైపు మొగ్గు చూపారు. తెలంగాణలో బీఆర్ఎస్ ఖాళీ చేసిన ప్రతిపక్ష స్థానాన్ని తామే భర్తీ చేశామని, కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం తామేనని బీజేపీ గట్టిగా చాటుకుంటోంది. ఇలాంటి తరుణంలో, తమ ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్ మాత్రమేనని, బీజేపీకి అసలు క్షేత్రస్థాయి బలం లేదని కేటీఆర్ ప్రకటిస్తున్నారు. కానీ, తమ ఓట్లను లాగేసుకున్న బీజేపీని ధాటుగా ఎదుర్కోకుండా, కేవలం కాంగ్రెస్‌నే టార్గెట్ చేయడం పొలిటికల్ సర్కిల్స్‌లో పలు అనుమానాలకు తావిస్తోంది. బీజేపీపై సాఫ్ట్ పాలిటిక్స్ నడుపుతూ.. రేపటి ఎన్నికల్లో ఆ పార్టీనే మాకు ప్రధాన ప్రత్యర్థి అని చెప్తే ప్రజలు కన్విన్స్ అవ్వడం కష్టమేన్న అభిప్రాయం వినిపిస్తోంది.బీఆర్ఎస్, బీజేపీల మధ్య లోపాయకారీ ఒప్పందం ఉందంటూ కాంగ్రెస్ చేస్తున్న ప్రచారాన్ని తిప్పికొట్టడంలో బీఆర్ఎస్ అధినాయకత్వం విఫలమవుతోంది. కవిత బెయిల్ వ్యవహారం దగ్గర నుంచి నేటి వరకు కేంద్ర సంస్థల దూకుడు తగ్గడం, పార్లమెంట్‌లో కీలక బిల్లులపై బీఆర్ఎస్ వ్యూహాత్మక మౌనం వహించడం వంటి పరిణామాలు బీజేపీ-బీఆర్ఎస్ భాయ్ భాయ్ అనే రూమర్లకు మరింత ఆజ్యం పోస్తున్నాయి. నిత్యం సోషల్ మీడియాలో, వార్తల్లో విలీనం లేదా పొత్తుల గురించిన రచ్చ జరుగుతూనే ఉంది. ఈ ప్రచారానికి శాశ్వతంగా చెక్ పెట్టాలంటే కేవలం ఆఫ్‌లైన్ ప్రకటనలు సరిపోవు, క్షేత్రస్థాయిలో బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలపై ఆన్‌లైన్, ఆన్‌గ్రౌండ్ పోరాటాలు చేయాల్సి ఉంటుందని అంటున్నారు. త్వరలో జరగబోయే గ్రేటర్ ఎన్నికలు బీఆర్ఎస్‌కు ఒక పెద్ద యాసిడ్ టెస్ట్. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకోవాలంటే.. అటు కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూనే, ఇటు కేంద్రంలో ఉన్న బీజేపీ తెలంగాణకు చేసిన అన్యాయాలను అంతే తీవ్రంగా నిలదీయాలి. అలా కాకుండా కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వంపైనే 100% ఫోకస్ పెట్టి, కేంద్రంపై చిన్న విమర్శ కూడా చేయకపోతే, ప్రజలు బీఆర్ఎస్‌ను కేవలం ఒక 'బి-టీమ్' గానే చూసే ప్రమాదం ఉంది. ఏదైనా ఒక ప్రాంతీయ పార్టీ జాతీయ పార్టీలతో తలపడేటప్పుడు రెండు వైపులా సమానమైన దూకుడు ప్రదర్శించినప్పుడే పొలిటికల్ సీరియస్‌నెస్ కనిపిస్తుంది. కేటీఆర్ మాటలకు, చేతలకు పొంతన లేదనే విమర్శలు పోవాలంటే.. బీజేపీ హిడెన్ ఎజెండాను కూడా గులాబీ పార్టీ అంతే ధీటుగా బట్టబయలు చేయాలి. లేదంటే, తాము ఒంటరిగానే పోటీ చేస్తామని బీఆర్ఎస్ ఎంత మొత్తుకున్నా, విశ్లేషకులు గానీ, అటు ఓటర్లు గానీ దాన్ని పెద్దగా పరిగణనలోకి తీసుకోరు. కాబట్టి, సాఫ్ట్ పాలిటిక్స్ పక్కనబెట్టి తీవ్రమైన దూకుడు ప్రదర్శించడమే ఇప్పుడు కేటీఆర్ ముందున్న ఏకైక మార్గం.

## బంజారాహిల్స్ టూ పీవీఎక్స్ ప్రెస్ హైవే

హైదరాబాద్ జూన్ 15, (న్యూస్ పల్స్)హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా కీలక కారిడార్లను అభివృద్ధి చేసేందుకు హైదరాబాద్ మహానగరాభివృద్ధి సంస్థ సరికొత్త మౌలిక వసతుల ప్రాజెక్టును తలపెట్టింది. ప్రధాన నగరం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి ప్రయాణం సాఫీగా సాగేలా సరికొత్త ఫ్లైఓవర్ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. బంజారాహిల్స్ రోడ్డు నంబరు 1లోని జీవీకే వన్ మాల్ వద్ద ప్రారంభమై.. మాసబ్‌ట్యాంక్ మీదుగా ప్రస్తుతం ఉన్న పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వేకు అనుసంధానం చేసేలా సుమారు 4 కిలోమీటర్ల పొడవైన పైవంతెనను నిర్మించనున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు సంబంధించి హెచ్ఎండీఏ ఇప్పటికే క్షేత్రస్థాయి సర్వే పనులను ప్రారంభించింది. రానున్న రెండేళ్ల కాలంలోనే ఈ కారిడార్‌ను అందుబాటులోకి తెచ్చేందుకు అధికారులు ముమ్మర కసరత్తు చేస్తున్నారు.ప్రస్తుతం నగరం నుంచి ఎయిర్‌పోర్టుకు వేగంగా చేరుకోవడానికి పీవీఎన్ఆర్ ఎక్స్‌ప్రెస్‌వే అందుబాటులో ఉన్నప్పటికీ ప్రధాన నగరం నుంచి ఆ ఎక్స్‌ప్రెస్‌వేను చేరుకోవడమే ప్రయాణికులకు పెద్ద నరకంగా మారింది. ముఖ్యంగా రద్దీ వేళల్లో బంజారాహిల్స్ రోడ్డు నంబరు 1, జీవీకే మాల్, తాజ్‌కృష్ణ, కేర్ ఆసుపత్రి, మాసబ్‌ట్యాంకు జంక్షన్లను దాటడానికి వాహనదారులకు చుక్కలు కనిపిస్తున్నాయి. కొన్నిసార్లు ఈ కొద్దిపాటి దూరం దాటడానికే గంటల కొద్దీ సమయం పడుతుండటంతో విమాన ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో కొత్త ఫ్లైఓవర్ అందుబాటులోకి వస్తే బంజారాహిల్స్, మాసబ్‌ట్యాంక్ వైపు ఇరువైపులా ట్రాఫిక్ సమస్యకు పెద్ద ఊరట లభించనుంది. బేగంపేట, సోమాజిగూడ నుంచి వచ్చే వాహనదారులు పంజాగుట్ట ఫ్లైఓవర్ ద్వారా నేరుగా ఈ కొత్త జీవీకే ఫ్లైఓవర్ ఎక్కి ఎక్కడా ఆగాల్సిన అవసరం లేకుండా ఆరాంఘర్ జంక్షన్‌కు, అక్కడి నుంచి నేరుగా ఎయిర్‌పోర్టుకు చేరుకోవచ్చు.ఈ ఫ్లైఓవర్ నిర్మాణంలో భాగంగా ప్రయాణికుల సౌకర్యార్థం వ్యూహాత్మక ర్యాంపులను డిజైన్ చేస్తున్నారు. బంజారాహిల్స్ రోడ్డు నెంబరు 12 ప్రాంతంలో ఒక డౌన్ ర్యాంపును నిర్మించనున్నారు. ఇది ఎయిర్‌పోర్టు వైపు నుంచి వచ్చే వాహనాలు రోడ్డు నంబరు 10, 12 వైపు వెళ్లేందుకు ఉపయోగపడుతుంది. అలాగే ఖైరతాబాద్, సోమాజిగూడ నుంచి చింతల్‌బస్తీ మీదుగా రోడ్డునంబర్ 12 వైపు వెళ్లే వాహనాల కోసం చింతల్‌బస్తీ జంక్షన్ వద్ద ప్రధాన ఫ్లైఓవర్ కింద నుంచి మరో చిన్న పైవంతెన నిర్మించాలని అధికారులు యోచిస్తున్నారు.

## బాలికపై అత్యాచారనీ మరియు హత్యాయత్నం చేసిన గౌస్ ని వెంటనే ఉరి తీయాలి...

### దుర్గా వాహిని విశ్వహిందూ పరిషత్

హైదరాబాద్,ఖమ్మం లోని 12 ఏళ్ల బాలిక పై 50 ఏళ్ల మహ్మద్ గౌస్ పాషా లైంగిక దాడి చేయడమే కాకుండా మేడ పై నుంచి కిందకు తోసేయడం అత్యంత దారుణమని విశ్వ హిందు పరిషత్ దుర్గా వాహిని ప్రాంత సంయోజిక వాణి సక్కుబాయి అన్నారు. నిమ్స్ లో చికిత్స పొందుతున్న బాలికను వాణి సక్కుబాయి , దుర్గా వాహిని ప్రాంత సభ్యులు శిరీష, భవాని గాయత్రీలు పరామర్శించారు. అనంతరం వాణి సక్కుబాయి మాట్లాడుతూ.. బాలిక పై అత్యాచారం చేసిన నిందితుడిని సిట్టింగ్ జడ్జి తో విచారణ జరిపించి వెంటనే ఉరి తీయాలన్నారు. బాధిత కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం తక్షణం అందించాలని, ఇంట్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. బాధిత కుటుంబానికి యావత్ సమాజం అండగా ఉండాలని తెలిపారు

## నిధుల్లేక నీరసిస్తున్న పాఠశాల పనులు



నల్గొండ, జూన్ 15, (న్యూస్ పల్స్)తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠా త్మకంగా చేపట్టిన 'మన ఊరు - మన బడి' బిల్లుల చెల్లింపులో తీవ్ర జాప్యం జరుగుతోంది. గత ప్రభుత్వ హయాం లో చేసిన పనులకు సంబంధించి రూ. 300 కోట్లకు పైగా చెల్లించాల్సి ఉంది. ప్రతి నెలా రూ.50 కోట్ల చొప్పున విడుదల చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ సర్కార్.. గత ఏప్రిల్ నెలలో మాత్రమే రూ.50 కోట్లు చెల్లించింది. విడుదల చేసిన దాంట్లోనూ రూ. 46 కోట్లు ఓ పెద్ద కంపెనీకే ఇచ్చిందని చిన్న కాంట్రాక్టర్లు చెబుతున్నారు. పను లు చేపట్టి మూడేళ్లవుతున్నా బిల్లులు రాకపోవడంతో చిన్న కాంట్రాక్టర్ల పరిస్థితి దయనీయంగా మారింది. బీఆర్ఎస్ హయాంలో మన ఊరు - మన బడి కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 9 వేల ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ, నిర్మాణ పనులు చేపట్టింది. దాదాపు వెయ్యి మంది కాంట్రాక్టర్లు ఈ పనులు చేశారు. డైనింగ్ హాల్, మ రుగుదొడ్ల నిర్మాణం, కాంపౌండ్ వాల్, ఎలక్ట్రికల్ వంటి మైనర్ పనులను చిన్న కాంట్రాక్టర్లు అప్పగించగా, పేయంటింగ్, స్మార్ట్ క్లాస్‌లకు సంబంధించి డిజిటల్ బోర్డులు ఏర్పాటు తదితర పెద్ద పనులను ఓ బడా కంపెనీకి ఇచ్చారు. వెయ్యి మంది కాంట్రాక్టర్లలో రూ.10 లక్షల లోపు పనులు చేసిన వారు 600 మంది వరకు ఉంటారు.ఇందులో రూ.5 లక్షల లోపు పనులు చేసిన వాళ్లకు దాదాపు రూ.141 కోట్లు, రూ.5- 10 లక్షల లోపు రావాల్సిన బిల్లులు రూ.75 కోట్లు, రూ.10-30 లక్షల లోపు రూ.75 కోట్లు, రూ.30 లక్షలకు పైగా రావాల్సిన బిల్లులు రూ. 50 కోట్లకుపైగా ఉంటాయి. మొత్తం కలిపి చిన్న కాంట్రాక్టర్లకు రూ.350 కోట్ల వరకు చెల్లించా ల్సి ఉంది. ఇందులో రూ.50 కోట్లు విడుదల చేయగా ఇంకా రూ.300 కోట్లు చెల్లించాల్సి ఉంది. బడా కంపెనీలకు రూ.650 కోట్లకు దాదాపు క్లియర్ చేసినట్లుగా ఓ కాంట్రాక్టర్ తెలిపారు. అప్పులు చేసి మరీ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని, బిల్లులు రాకపోవడంతో వడ్డీ భారం పెరుగుతుందని చిన్న కాంట్రాక్టర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకేసారి రూ.100 కోట్లు చెల్లిస్తే మైనర్ పనులు చేసిన వారి సమస్యలు పరిష్కారమవుతాయని అంటున్నారు. రూ.5 లక్షల లోపు బిల్లులకు కూడా మూడేళ్లుగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. పెద్ద కాంట్రాక్టర్లకు దాదాపు 99 శాతం బిల్లులు క్లియర్ చేసిన ప్రభుత్వం.. తమకు రేపుమాపు అంటూ కాలయాపన చేస్తుందని అంటున్నారు. ప్రభుత్వాన్ని బిల్లులు అడిగితే డబ్బుల్లేవు, ఉన్నప్పుడు ఇస్తామని అంటుంది. ఎప్పుడు అడిగినా ఇదే మాట చెబుతుంది. గత ప్రభుత్వంలో కూడా బిల్లుల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నప్పటికీ.. ఈ ప్రభుత్వంలో పరిస్థితి దారుణంగా ఉంది. ప్రతి నెలా రూ.50 కోట్ల చొప్పున విడుదల చేస్తానని గత ఏప్రిల్ నెలలో మాత్రమే రూ.50 కోట్లు ఇచ్చింది. ఇందులోనూ 90 శాతం వరకు ఓ బడా కంపెనీకే పోయాయి.

# విద్యార్థులకు శుభాకాంక్షలు

## సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్,వేసవి సెలవుల అనంతరం మళ్లీ బడి బాట పట్టిన విద్యార్థులందరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో ముఖ్యమంత్రి గారు విద్యార్థినీ విద్యార్థులకు, అధ్యాపకులకు అభినందనలు తెలిపారు. సీఎం మాట్లాడుతూ "పాఠశాల అనేది కేవలం చదువులు నేర్చుకునే స్థలం మాత్రమే కాదు. మన వ్యక్తిత్వాన్ని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే ఆలయం. ప్రతి పుస్తకం ఒక కొత్త ప్రపంచానికి తలుపు లాంటిది. ప్రతి పాఠం ఒక కొత్త అవకాశానికి మార్గం. విద్య మన భవిష్యత్తుకు వెలుగు నింపే శక్తి. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని విశ్వసిస్తాను. అందుకే అత్యున్నత ప్రమాణాలతో విద్యారంగం విలసిల్లాలని అనేక సంస్కరణలు చేపట్టాం. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి పోషకాలతో కూడిన ఆహారం అందించడమే కాకుండా అనేక చర్యలు చేపట్టామని అన్నారు. ప్రతి రోజును ఉత్సాహంతో ప్రారంభించి, గురువుల మార్గదర్శకత్వంలో జ్ఞానాన్ని సంపాదించండి. కష్టపడి చదవండి. మంచి విలువలను అలవర్చుకోండి. మీ కలలను నిజం చేసుకునేందుకు నిరంతరం శ్రమించండి. నేటి విద్యార్థులే రేపటి భారతదేశ నిర్మాతలు. మీలోని ప్రతిభను వెలికితీసి, కుటుంబానికి, సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి గర్వకారణంగా నిలవాలి. "విద్యే గొప్ప సంపద ? దానిని ఎవరూ దోచుకోలేరు. విద్యతోనే విజయం, విద్యతోనే వికాసం." ఈ విద్యా సంవత్సరం మీ అందరికీ జ్ఞానం, ఆనందం, విజయాలను అందించాలని ఆకాంక్షిస్తూ... అందరికీ శుభారంభం ? ఆనందంగా బడికి వెళ్లండి, ఆసక్తిగా నేర్చుకోండి, ఉన్నత లక్ష్యాలను సాధించండి" అని ముఖ్యమంత్రి ఒక సందేశంలో పేర్కొన్నారు.

# కరీంనగర్‌లో జాతీయ శస్త్రచికిత్స నిపుణుల వారోత్సవం ఘనంగా నిర్వహణ

కరీంనగర్ ,జాతీయ శస్త్రచికిత్స నిపుణుల వారోత్సవం సందర్భంగా కరీంనగర్ అసోసియేషన్ ఆఫ్ శాతవాహన సర్జన్స్ (ఐయాా), వాసుదేవ్ హాస్పిటల్ మరియు అలయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ 137-o సంయుక్త ఆధ్వర్యంలో రేకుర్తి, కరీంనగర్‌లో పలు సేవా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాల్లో భాగంగా ఆరోగ్య అవగాహన కోసం వాక్‌థాన్, పర్యావరణ పరిరక్షణ కోసం చెట్ల నాటడం, సమాజానికి విశిష్ట సేవలందించిన సీనియర్ జనరల్ సర్జన్లకు సన్మానం నిర్వహించబడింది.ఈ సందర్భంగా ఐయాా అధ్యక్షులు డా. ఎలగందుల శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్లను నాటడం ప్రతి పౌరుని బాధ్యత అని తెలిపారు. జాతీయ శస్త్రచికిత్స నిపుణుల వారోత్సవం సందర్భంగా దేశవ్యాప్తంగా అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (యాఎ) ఆధ్వర్యంలో చెట్ల నాటే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అలాగే, రోగుల ఆరోగ్యం కోసం నిరంతరం సేవలందిస్తున్న శస్త్రచికిత్స నిపుణుల సేవలను గౌరవించడం, శస్త్రచికిత్స రంగంలో నాణ్యత, పరిశోధన, సాంకేతిక అభివృద్ధి, రోగి భద్రత మరియు వైద్యుల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం ఈ వారోత్సవం ముఖ్య ఉద్దేశమని తెలిపారు.రేకుర్తిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డా. ఎలగందుల శ్రీనివాస్, డా. వి. మంగీలాల్, డా. సాయి ప్రసాద్, డా. అరుణ్ కటారి, డా. వై. నరేంద్ర, డా. ప్రదీప్, డా. మహేందర్, డా. హరికృష్ణ, డా. శైలేంద్ర, డా. అనిల్, డా. సుధీర్, డా. రాజు, డా. జితేందర్, ఇంజనీర్ కోల అన్నారెడ్డి, డిస్ట్రిక్ట్ గవర్నర్ కంజర్ల మహేష్, ఈద కుమారస్వామి, పులాల శ్యామ్, అల్లాడి ఆనంద్ శర్మ, గాలిపల్లి నాగేశ్వర్, సాగర్ రెడ్డి మరియు వాసుదేవ్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.ఈకార్యక్రమాన్ని విజయవంతం చేసిన అందరికీ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేస్తూ, "ఆరోగ్యం ? సేవ ? పర్యావరణ పరిరక్షణ" అనే లక్ష్యంతో భవిష్యత్తులో కూడా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.

# రైతులకు నాణ్యమైన విత్తనాన్ని సరఫరా చేస్తున్నాం. ఎమ్మెల్యే అమిలినేని

రైతు బాగుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుంది రైతులకు జూన్ 20న అన్నదాత సుఖీభవ జిల్లాలో మొదటిగా కళ్యాణదుర్గంలోనే విత్తన పంపిణీ ప్రారంభించాం..జేడీఏ రైతులకు నాణ్యమైన విత్తనాన్ని ఆందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ఖరీఫ్ 2026 వేరుశెనగ విత్తనాలను, కంది, చిరు దాన్యాలను రాయితీ ద్వారా అందిస్తోందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు..నేడు ప్రజావేదిక నందు ఖరీఫ్ 2026 రాయితీ వేరుశెనగ విత్తన పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సాల్ రెడ్డి, సీనియర్ నాయకులు చౌలం మల్లికార్జున కర్లకుంట రామాంజనేయులు, మార్కెట్ యార్డు చైర్మన్ గోళ్ళ లక్ష్మీదేవి రమేష్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ కోనంకి రాజశేఖర్, మార్కెట్ యార్డు డైరెక్టర్లు ధనుంజయ నాయక్, ఓబయ్య, కన్వీనర్ శివన్న, బీఎస్ ఎన్ ఎల్ అడ్వైసరీ మెంబర్ అమరా రామ్మోహన్ చౌదరి, పార్లమెంట్ కార్యదర్శి షామీర్, లింగా సురేంద్ర, మాజీ వైస్ ఎంపీపీ తలారి ఎర్రిస్వామి, మాజీ సర్పంచులు అనిల్ చౌదరి, సందీప్, నాయకులు ఇటుకల రామాంజనేయులు, మునీర్, అన్వర్, జిలాన్ తదితరులు పాల్గొని రైతులకు విత్తనాలను పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ 5000 మంది రైతులు విత్తనాల కోసం నమోదు చేసుకున్నారని ఇప్పటికే 2200 క్వింటాళ్ళు వేరుశెనగ విత్తన కాయలు అందుబాటులో ఉన్నాయని, ప్రస్తుతం కురిసిన వర్షాలకు రైతులు సంతోషంగా విత్తుకోవాలన్నారు.


# మంచిర్యాల ఎమ్మెల్యే గుండాగిరి బంద్ చెయ్

## ఈ గడ్డ మీది నుంచే తెలంగాణ రక్షణ సేన రాజకీయం చేస్తుంది కవిత హెచ్చరిక

మంచిర్యాల,మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ను గుండాగిరి బంద్ చెయమని తెలంగాణ రక్షణ సేన నేత కవిత హెచ్చరించారు.ఈ గడ్డ మీది నుంచే తెలంగాణ రక్షణ సేన రాజకీయం చేస్తుంది. ఈ ప్రాంత ప్రజల ప్రేమను పొంది అన్ని చోట్ల టీఆర్ఎస్ జెండా ఎగురేస్తామని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అవినీతి కారణంగానే సింగరేణి సంస్థ నష్టపోతోంది. కార్మికులను తీవ్రంగా ఇబ్బంది పెడుతూ సంస్థను ప్రైవేట్ పరం చేసే కుట్ర చేస్తున్నారు. గుంటనక్క మాయలో కిషన్ రెడ్డి పడ్డాడు.. ఆయన లేఖ రాయగానే ఈయన ఆరా తీస్తుండు. మేము సింగరేణికి వెళున్నామని తెలిసే గుంటనక్క అక్కడకు వచ్చింది. సింగరేణి హక్కులను కాపాడేది హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ మాత్రమేనని అన్నారు.జీఎం చేసే పనులను సీఎం, క్లర్క్ చేసే పనులను డిప్యూటీ సీఎం చేస్తున్నారు. న్యాయం చేయగలిగే పరిస్థితుల్లో ఉండి ప్రతిపక్షాల మాదిరిగా కార్మికుల దగ్గరకు వస్తున్నారు. కేంద్రం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వ్యతిరేకిస్తున్నాం.. రాష్ట్ర ప్రభుత్వం వాటికి వ్యతిరేకంగా తీర్మానాలు చేయాలి . కిషన్ రెడ్డి ఈ భూమి పుత్రుడైతే సింగరేణికి మేలు చేయాలని అన్నారు.మంచిర్యాల నుంచే బొగ్గుబాయి యాత్ర ప్రారంభించుకోవటం ఆనందంగా ఉంది. తెలంగాణలో మేము ఒక ప్రాంతీయ పార్టీగా తెలంగాణ రక్షణ సేనను ప్రారంభించాం. రైతులు, సింగరేణి కార్మికులు ఇలా ఎన్నో అంశాలపై మాట్లాడుతున్నాం. ఇవ్వాళ సింగరేణిలో చాలా మంది కార్మికులను తగ్గించే కుట్ర చేస్తున్నారు. ఓపెన్ కాస్ట్ అంటూ కార్మికులను తగ్గించాలని ప్రయత్నిస్తున్నారు. కానీ అండర్ గ్రౌండ్ మైనింగ్ ద్వారా ఇంకా ఎక్కువ మైనింగ్ చేయవచ్చు. అదే విధంగా తెలంగాణ యువతకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు కల్పించవచ్చు. సింగరేణిలో కార్మికులకు కనీసం సౌకర్యాలు కూడా కల్పించటం లేదు. ఆఫీసర్లకు ఒక న్యాయం, కార్మికుడికి ఒక న్యాయం అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. కొంచెం లేట్ అయిన సరే అటెండెన్స్ వేయమంటూ వేధిస్తున్నారు. సింగరేణిలో ప్రతి శనివారం ఉద్యోగాల జాతర జరగాలి. కానీ ఇక్కడ ఎంత మంది సస్పెండ్ చేద్దామా అని లెక్కలు వేస్తున్నారు. ప్రభుత్వం అలసత్వం కారణంగానే ఈ పరిస్థితి వచ్చింది. సింగరేణికి ఇవ్వాల్సిన బకాయిలు అన్ని ఇచ్చేసి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదు. డిప్యూటూ సీఎం భట్టి అంతా తన కనుసన్నల్లోనే జరగాలనే ప్రయత్నం చేస్తున్నారు. కార్మికుల హక్కులను హరిస్తూ వారిపై శాడిజం చూపిస్తున్నారు. సింగరేణి కార్మికులకు సరైన వసతులు కల్పిస్తే బంగారం పండిస్తారు. ప్రతి గని లో పరిస్థితిని మేము గమినించాం. కార్మికులకు చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉన్నాయి. కార్మికులతో వెట్టి చాకిరి చేయించటం సరికాదని అమె అన్నారు.

# బిహార్ మంత్రి దీపక్ ప్రకాష్‌కు పదవీ గండం..? సభలో సభ్యత్వం లేకుండా మంత్రి పదవి.. సుప్రీంకోర్టు నోటీసులు

బిహార్ మంత్రిగా ఉన్న యువ నేత దీపక్ ప్రకాష్‌కు పదవీ గండం పొంచి ఉంది. ఆయనకు శాసన సభ, మండలిలో ఎలాంటి సభ్యత్వం లేకుండానే ఆరు నెలలకుపైగా మంత్రి పదవిలో కొనసాగుతున్నారు. అది కూడా క్యాబినెట్ మంత్రిగా. ఈ నేపథ్యంలో ఆయన పదవిలో కొనసాగడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలైంది. దీనిపై స్పందించిన సుప్రీంకోర్టు ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. ఈ విషయంలో వివరణ ఇవ్వాలని కోరింది. బిహార్‌కు చెందిన రాష్ట్రీయ లోక్ మోర్చా (ఆర్ఎల్ఎమ్) పార్టీ అధినేత ఉపేంద్ర కుష్వాహా తనయుడు దీపక్ ప్రకాష్.ప్రస్తుతం ఉపేంద్ర రాజ్యసభ సభ్యుడిగా కొనసాగుతుండగా, దీపక్ ప్రకాష్ రాష్ట్ర



క్యాబినెట్లో మంత్రిగా ఉన్నారు. ప్రస్తుతం బిహార్లో సామ్రాట్ చౌదరి సీఎంగా, ఎన్డీయే ఆధ్వర్యంలోని ఉమ్మడి ప్రభుత్వం కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ కూటమిలో ఆర్ఎల్ఎమ్ భాగస్వామిగా ఉంది. అందుకే ఆ పార్టీ అధినేత ఉపేంద్ర తనయుడు దీపక్ ప్రకాష్‌కు అప్పుడు నితీష్ ప్రభుత్వం మంత్రి పదవి ఇచ్చింది. గత ఏడాది నవంబర్లో దీపక్ ప్రకాష్ క్యాబినెట్ మంత్రి (పంచాయతీ రాజ్ శాఖ)గా పదవి చేపట్టారు. తర్వాత నితీష్ నుంచి బీజేపీకి చెందిన సామ్రాట్ సీఎం పదవి చేపట్టినప్పటికీ.. దీపక్ ప్రకాష్ మంత్రి పదవి మాత్రం అలాగే ఉంది. కొత్త మంత్రివర్గంలో ఆయనను తిరిగి నియమించారు. అయితే, ఆయనకు సభలో, శాసన మండలిలో ఎలాంటి సభ్యత్వం లేదు. అటు ఎమ్మెల్యే, ఇటు ఎమ్మెల్సీ.. రెండూ కాదు. రాజ్యంగం ప్రకారం చట్టసభల్లో ఏ సభ్యత్వం లేకుండా రాష్ట్ర ప్రభుత్వంలో మంత్రి పదవి చేపట్టడం కుదరదు. అలా, ఆరు నెలల కంటే ఎక్కువ కాలం మంత్రి పదవిలో కొనసాగడానికి వీల్లేదు. వరుసగా ఆరు నెలలు పదవి పూర్తి చేసుకున్న తర్వాత తిరిగి మంత్రి పదవి దక్కించుకోవాలంటే ఎమ్మెల్యే లేదా ఎమ్మెల్సీగా ఎన్నిక కావాలి.కానీ, దీపక్ మాత్రం సభ్యత్వం లేకుండానే మంత్రిగా ఉండటాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఈ అంశంపై సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ వీ మోహన ఆధ్వర్యంలోని బెంచ్ ఎన్నికల సంఘానికి నోటీసులు జారీ చేసింది. దీపక్ విషయంలో స్పందన తెలియజేయాలని ఆదేశించింది. ఈ విషయంలో ఈసీ నుంచి స్పందన వచ్చిన అనంతరం ఆయన పదవిలో కొనసాగడంపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. రాజ్యాంగం ప్రకారం నడుచుకుంటే ఆయనను పదవి నుంచి తొలగించే అవకాశం ఉంది. పైగా ఇప్పట్లో అక్కడ ఎన్నికలేమీ లేవు. ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూడా ఆయనకు టిక్కెట్ ఇవ్వలేదు. దీంతో దీపక్‌కు పదవీ గండం తప్పేలా లేదు.

# కర్ణాటకలో మళ్లీ రిసార్ట్ రాజకీయాలు.. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎమ్మెల్యేల తరలింపు

బెంగళూరు: కర్ణాటకలో మళ్లీ రిసార్ట్ రాజకీయాలు తెరపైకి వచ్చాయి. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో క్రాస్ ఓటింగ్ నుంచి ఎమ్మెల్యేలను కాపాడుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రయత్నిస్తున్నది. వారిని రిసార్ట్‌కు తరలించేందుకు సన్నద్ధమైంది. జూన్ 18న కర్ణాటకలోని ఏడు శాసన మండలి (ఎమ్మెల్సీ) స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఐదుగురు అభ్యర్థులైన బీకే హరిప్రసాద్, తిప్పనప్ప కామక్నూర్, పీవీ మోహన్, శివన్న బీఎస్, వినయ్ కార్తీక్ ప్రకాష్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. గోవిందరాజును జేడీ(ఎస్) నామినేట్ చేయగా లింగరాజ్ పాటిల్, రఘు ఆర్‌ను బీజేపీ బరిలోకి దింపింది. దీంతో ఏడు స్థానాలకుగాను ఎనిమిది మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.కాగా, కర్ణాటక అసెంబ్లీలో ప్రస్తుతం 222 మంది సభ్యులు ఉన్నారు. రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఎమ్మెల్సీగా విజయం సాధించడానికి ప్రతి అభ్యర్థికి 28 ఓట్లు అవసరం. ప్రస్తుత సభ్యుల సంఖ్యా బలం ప్రకారం, కాంగ్రెస్ పార్టీ నాలుగు, బీజేపీ రెండు స్థానాలు కైవసం చేసుకునే అవకాశమున్నది. అయితే ఏడవ స్థానం కోసం కాంగ్రెస్ అభ్యర్థి వినయ్ కార్తిక్ ప్రకాష్, జేడీ(ఎస్) అభ్యర్థి గోవిందరాజు మధ్య హోరాహోరీ పోరు నెలకొన్నది. దీంతో క్రాస్ ఓటింగ్ కీలక అంశంగా మారనున్నది.మరోవైపు కర్ణాటకలోని అధికార కాంగ్రెస్ పార్టీ అప్రమత్తమైంది. క్రాస్ ఓటింగ్‌ను నివారించడం, ప్రత్యర్థి పార్టీల ఫిరాయింపు ఆరోపణలను తిప్పికొట్టేందుకు ఎమ్మెల్యేలను రిసార్ట్‌కు తరలించేందుకు సిద్ధమైంది. జూన్ 16 నుంచి జూన్ 18న పోలింగ్ జరిగే వరకు బెంగళూరుకు 28 కిలోమీటర్ల దూరంలో ఉన్న వండర్లా అమ్యూజ్‌మెంట్ పార్క్ ప్రాంగణంలోని టెర్రియా రిసార్ట్‌లో ఎమ్మెల్యేలను ఉంచనున్నారు. జూన్ 18న వారిని నేరుగా అసెంబ్లీకి తరలించి ఓటు వేయించనున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి.



# నన్ను నా కొడుకు నుంచి రక్షించండి'..

## ప్రజావాణిలో వృద్ధురాలి కన్నీటి వినతి

కొత్తగూడెం,నా కొడుకు, కోడలు నుంచి తనను కాపాడి, నా ఆస్తి , నా పొలం నాకు ఇప్పించాలని పాల్వంచ మండలం కరకవాగుకు చెందిన 85 సంవత్సరాల వృద్ధురాలు భట్టు కోమి కలెక్టర్ అంకిత్‌కు ఫిర్యాదు చేసింది. సోమవారం గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేసింది. భట్టు కోమికి ముగ్గురు కొడుకులు ఉండగా పెద్ద కొడుకు భట్టు రామ్ దన్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా పని చేస్తున్నారు. మరో కుమారుడు భట్టు రవి దివ్యాంగుడు కాగా, మరొక తనయుడు భట్టు శ్రీనివాస్ మతిస్థిమితం కోల్పోయి బ్రతుకుతున్నారని తెలిపారు.అయితే ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న పెద్ద కొడుకు నన్ను మంచిగా చూసుకుంటానని నమ్మబలికి నా తదనంతరం కర్మకాండలు చేస్తానని చెప్పి వారి ఇంటికి తీసుకువెళ్ళి ఇంటి స్థలం, నాలుగున్నర ఎకరాల పొలం కాగితాల పై నా సంతకం తీసుకొని ఇప్పుడు అన్నం పెట్టకుండా వేధింపులకు గురి చేస్తూ, దుర్భాషలాడుతున్నాడని, తనను కొడుతున్నాడని కలెక్టర్ కు ఫిర్యాదు చేసింది. తనకు వస్తున్న పెన్షన్ కూడా లాగేసుకుంటున్నారని కన్నీటి పర్యంతమైంది. తన భూమి, తన పెన్షన్ డబ్బులు ఇప్పించి కొడుకు, కోడలు బారి నుండి రక్షించాలని కోరింది. వెంటనే స్పందించిన కలెక్టర్ ఈ అంశం పై వెంటనే విచారణ చేయాలని ఆర్డీవోకు లేఖ రాశారు.

# రక్తదాత అవార్డులు అందుకున్న వారిని అభినందించిన జిల్లా కలెక్టర్






నిజామాబాద్ జూన్ 15.ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదాన ప్రోత్సహికుడికి రాష్ట్ర గవర్నర్ అవార్డు ? కలెక్టర్ అభినందనలుప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని హైదరాబాద్‌లోని లోక్ భవన్ లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్ల గారిచే ప్రదానం చేసిన వ్యక్తిగత అత్యధిక రక్తదాన ప్రోత్సహికుడు అవార్డును రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ ప్రశాంత్ అందుకున్నారు. రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీ లోక రమణ రెడ్డి గారి తరఫున ఈ అవార్డును ఆయన స్వీకరించారు.ఈ సందర్భంగా నేడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ మరియు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, నిజామాబాద్ జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీమతి ఇలా త్రిపాఠి , ఐఏఎస్ గారు అవార్డు గ్రహీత శ్రీ ప్రశాంత్‌ను అభినందించారు. జిల్లాలో తలసేమియా బాధిత చిన్నారులకు నిరంతరాయంగా రక్తం అందుబాటులో ఉండేందుకు వివిధ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు క్రమం తప్పకుండా రక్తదాన శిబిరాలను నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. రక్తదానం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని, సమాజంలో ప్రతి ఒక్కరూ రక్తదానం పట్ల అవగాహన పెంపొందించుకోవాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి శ్రీ సాయాగౌడ్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ శ్రీ బుస్స ఆంజనేయులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ తోట రాజశేఖర్, జిల్లా కోశాధికారి శ్రీ కరిపే రవీందర్, జిల్లా కార్యదర్శి శ్రీ గోక అరుణ్ బాబు, మోపాల్ మండల చైర్మన్ శ్రీ వెంకటేశ్వర్లు, పి.ఆర్.ఓ బొద్దుల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో భద్రాద్రి క్రీడాకారుల సత్తా

**మూడు రజతాలు, ఒక కాంస్య పతకం సాధించి జిల్లాకు కీర్తి**

చుంచుపల్లి, జూన్ 15 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువ బాక్సర్లు రాష్ట్రస్థాయి పోటీల్లో తమ ప్రతిభను చాటి పలు పతకాలు సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. హైదరాబాద్‌లోని గౌలిపురాలో ఈ నెల 13, 14 తేదీల్లో నిర్వహించిన అండర్-15 రాష్ట్రస్థాయి బాల, బాలికల బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లా క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచారు. 33 కేజీల విభాగంలో టీ.మణికంఠ రజత పతకాన్ని, 70 కేజీల విభాగంలో ఎ.జోనతన్ రజత పతకాన్ని, 70 ప్లస్ కేజీల విభాగంలో కె.సోహిత్ చంద్ర రజత పతకాన్ని కైవసం చేసుకున్నారు.




అలాగే బాలికల 40 కేజీల విభాగంలో కె.భావన కాంస్య పతకాన్ని సాధించి జిల్లాకు మరో విజయాన్ని అందించింది.రాష్ట్రస్థాయి పోటీల్లో జిల్లా క్రీడాకారులు సాధించిన విజయాలపై కోచ్ శ్రీనివాస్ మట్టపర్తి హర్షం వ్యక్తం చేశారు. క్రీడాకారుల కృషి, పట్టుదల ఫలితంగానే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విజేతలను జిల్లా యువజన, క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి, మట్టపర్తి రమేశ్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో రాణించిన క్రీడాకారులు భవిష్యత్‌లో జాతీయ స్థాయిలోనూ అత్యుత్తమ ప్రదర్శన కనబరిచి జిల్లాకు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా క్రీడాకారులు రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో సాధించిన ఈ విజయాలు జిల్లాలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని వారు పేర్కొన్నారు.

## పాపం షర్మిళ... ఏటీ చేద్దాం



కడప, జూన్ 15 వైయస్ షర్మిల తీవ్ర ఆగ్రహంతో ఉన్నారా? కాంగ్రెస్ పార్టీ తీరుపై ఆవేదనతో ఉన్నారా? తీవ్ర నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారా? తనకు రాజ్యసభ పదవి ఇవ్వకపోవడంపై కొందరి హస్తం ఉందన్న అనుమానాలు ఆమెలో ఉన్నాయా? అందుకే ఇండియా కూటమి సమావేశానికి ఆమె గైర్హాజరయ్యారా? ఏపీ పొలిటికల్ సర్కిల్లో దీనిపైనే చర్చ నడుస్తోంది. కొద్ది రోజుల కిందట కర్ణాటక నుంచి రాజ్యసభకు షర్మిలను ఎంపిక చేస్తారన్న ప్రచారం జరిగిన సంగతి తెలిసిందే. ఆమెను ఢిల్లీ పిలిచి కాంగ్రెస్ అగ్ర నేతలు అభయం కూడా ఇచ్చారట. కానీ ఇంతలోనే సమీకరణలు మారిపోయాయి. చివరి నిమిషంలో షర్మిల పేరు లేకుండా పోయింది. అయితే కాంగ్రెస్ పార్టీ కోసం తాను నిలబడితే.. పార్టీ మాత్రం ఇచ్చిన మాట కట్టుబడి ఉండలేదన్న ఆవేదన షర్మిల లో ఉన్నట్లు తెలుస్తోంది. ఆ బాధతోనే రెండు రోజుల కిందట ఢిల్లీలో జరిగిన ఇండియా కూటమి సమావేశానికి ఆమె గైర్హాజరైనట్లు తెలుస్తోంది. 2024 ఎన్నికలకు ముందు ఏపీ కాంగ్రెస్ బాధ్యతలు తీసుకున్నారు షర్మిల. తెలంగాణలో తన తండ్రి పేరుతో పార్టీ ఏర్పాటు చేశారు. కానీ వర్కౌట్ కాకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో విలీనం చేశారు తన పార్టీని. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఏదో ఒక నియోజకవర్గంలో నుంచి పోటీ చేయాలని భావించారు. అయితే ఏపీలో పార్టీ బాధ్యతలు తీసుకుంటే రాజ్యసభకు అవకాశం ఇస్తామని.. అది కూడా కర్ణాటక నుంచి ఛాన్స్ కల్పిస్తామని అప్పట్లో అగ్రనేతలు రాహుల్ గాంధీ, సోనియా గాంధీ హామీ ఇచ్చారు. అప్పటినుంచి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆమె కృషి చేస్తూ వచ్చారు. కర్ణాటక నుంచి రాజ్యసభ పదవులు ఖాళీ అయ్యాయి. అక్కడినుంచి ఛాన్స్ దక్కుతుందని భావించారు షర్మిల. అందుకు తగ్గట్టుగానే ఢిల్లీ నుంచి సమాచారం రావడంతో వెళ్లి వచ్చారు. నామినేషన్ వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు. కానీ చివరి నిమిషంలో కాంగ్రెస్ హై కమాండ్ హ్యాండిచ్చింది. అయితే ఏపీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతల ద్వారానే.. తనకు రాజ్యసభ పదవి రాకుండా కుట్ర జరిగిందన్నది షర్మిల లో ఉన్న అనుమానం.ప్రధానంగా కర్ణాటక కాంగ్రెస్ నేతలతో వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డికి మంచి సంబంధాలు ఉన్నాయి. అందుకే ఆయన బెంగుళూరులో తన రాజకీయ కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు అన్న ప్రచారం ఉంది. అయితే ఇప్పుడు అదే కర్ణాటక కాంగ్రెస్ నేతలతో కలిసి జగన్మోహన్ రెడ్డి తనకు రాజ్యసభ పదవి రాకుండా అడ్డుకున్నారన్న అనుమానం షర్మిల లో ఉంది. ఇదే విషయాన్ని పరోక్షంగా ఇటీవల ఆమె ఒక ట్వీట్ చేసినట్లు తెలుస్తోంది. పైగా జగన్మోహన్ రెడ్డిని మచ్చిక చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్న అనుమానాలు కాంగ్రెస్ హై కమాండ్ పై ఉన్నాయి. ఈ అనుమానాలతోనే ఆమె కాంగ్రెస్ హై కమాండ్ పై రగిలిపోతున్నారు. అందుకే కీలకమైన ఇండియా కూటమికి గైర్హాజరయ్యారు. ఇదే పరిణామాలు కొనసాగితే షర్మిల తీవ్ర నిర్ణయం దిశగా అడుగులు వేసే అవకాశం ఉంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

## కేడర్ లో నిర్లేపం, నిక్షిప్తత

విజయవాడ,, జూన్ 15, ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వానికి రెండేళ్లు పూర్తవుతుంది. తాము సూపర్ సిక్స్ హామీలను అమలు చేశామని చంద్రబాబు, లోకేశ్ లు చెప్పుకుంటున్నారు. అయితే క్షేత్రస్థాయిలో మాత్రం హామీల అమలు మాత్రం సక్రమంగా జరగడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తమకు మరో పదిహేనేళ్లు తిరుగులేదంటూ జబ్బలు చరుచుకుంటున్నా జగన్ ను విమర్శించడమే పనిగా పెట్టుకుంది. నియోజకవర్గాల్లో ఏం జరుగుతుందన్నది మాత్రం నాయకత్వం పట్టించుకోవడం లేదు. టీడీపీ నాయకత్వం గతంలో మాదిరిగా ఎమ్మెల్యేల పనితీరును మదింపు చేయడం లేదు. పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి వచ్చే నివేదికలపైనే ఆధారపడి ఆల్ ఈజ్ వెల్ అని ఫీలవుతుంది.కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పెట్టుబడులు పెరిగాయి. పరిశ్రమలు వస్తున్నాయి. అందులో ఎవరూ కాదనలేరు. కానీ ఎవరూ అభివృద్ధిని చూసే ఓటేయరు. సంక్షేమం అందరికీ అందడం లేదు. నిధుల కొరత కారణంగా, అధికారులు కొర్రీలు పెడుతూ చాలామందికి కోతలు పెట్టారు. హామీలు అన్ని అమలు పర్చామంటూ డప్పాలు కొట్టుకుంటే సరిపోదు. జనం ఏమనుకుంటున్నారో తెలుసుకుంటే చాలు జరుగుతున్న తప్పులు సరిదిద్దుకునే ప్రయత్నం చేయవచ్చు. ఎమ్మెల్యేల సమావేశం పెట్టినా, కార్యకర్తలతో మీటింగ్ లు పెట్టినా చెప్పడమే తప్ప వినడం తక్కువ కావడంతో వారి నుంచి ఫీడ్ బ్యాంక్ తీసుకోకపోవడమే ప్రధాన సమస్య. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే తమ సమస్యలన్నీ తీరతాయి భావించిన కార్యకర్తలకు నిరాశ ఎదురవుతుంది.మరొకవైపు కాలరెత్తుకుని కార్యకర్తలు తిరగొచ్చని, సూపర్ సిక్స్ హామీలను అమలు చేశామని ప్రజలకు చెప్పమని చంద్రబాబు అంటున్నా సగటు తెలుగుదేశం కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు. నిన్నా మొన్నా వైసీపీ నుంచి వచ్చి చేరిన వారికి లభించే గౌరవం కూడా తమకు దక్కడం లేదంటూ నిట్టూరుస్తూన్నారు. ఆవేదనకు రెండేళ్లు, అసంతృప్తికి రెండేళ్లు, అంటూ తమలో నివురుగప్పిన నిప్పులా దాగున్న బాధను పంటికింద భరిస్తూ, లేని ఆనందాన్ని ముఖంలో నింపుకుంటూ ప్రజల్లోకి వెళ్లేదేలా? అని మనసులోనే కుమిలి పోతున్నారు. కక్కలేక మింగలేక మౌనం పాటిస్తున్నారు. ఇప్పటికైనా తెలుగుదేశం నాయకత్వం మేల్కొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను గమనించాలని కోరుతున్నారు. తమ కష్టాన్ని గుర్తించాలని కార్యకర్తలు వేడుకుంటున్నారు.

### ఒకే కుటుంబంలోని ముగ్గురు ఆత్మహత్య

నెల్లూరు,సంగం మండలం దువ్వూరు గ్రామంలో విషాదం నెలకొంది. ఇంట్లో రిటైర్డ్ టీచర్ మధు కుటుంబం ముగ్గురు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. దీంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనాస్థలికి చేరుకున్నారు. మృతదేహాలను స్వాధీనం చేసుకుని..విచారణ చేపట్టారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. మరణ వాంగ్మూలం బీరువాలోని ఫోటో అల్బంలో వుందని ఒక చీటి రాసి బిరువాకు అతికించారు.

# మాజీ ఐపీఎస్ వర్సెస్ మాజీ ఎంపీ...

## రసకందాయంలో రాజకీయం

రాజమండ్రి, జూన్ 15 (న్యూస్ పల్స్)ఆంధ్రప్రదేశ్ కేడర్‌కు చెందిన సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్‌పై మాజీ ఎంపీ హర్ష కుమార్ సంచలన ఆరోపణలు చేశారు. ఆర్ఎస్ఎస్ సమావేశానికి ఒక్క పీవీ సునీల్ కుమార్‌కు మాత్రమే ఎందుకు ఆహ్వానం వచ్చిందని ఆయన ప్రశ్నించారు. అందువల్లే ఆయన్ను ప్రభుత్వం అరెస్ట్ చేయలేక పోతుందేమోనని, ఆయన ఎక్కడ మీటింగ్ పెట్టినా ప్రభుత్వం అనుమతులు ఇస్తుందని అనుమానాలు వ్యక్తం చేశారు.గతంలో ఆర్ఎస్ఎస్ సమావేశానికి హాజరై.. అక్కడ తాను గ్రహించిన విషయాలను ఫిబ్రవరి 10న పీవీ సునీల్ కుమార్ ఫేస్ బుక్‌లో పోస్టు చేశారు. ఆ పోస్టు స్క్రీన్ షాట్‌ను సోషల్ మీడియాలో పోస్టు చేసిన హర్ష కుమార్.. ఆయన ఆర్ఎస్ఎస్ అని అర్థమైపోతుందన్నారు. అనంతరం ఫేస్ బుక్‌లో వీడియో పోస్టు చేసిన హర్ష కుమార్.. ముందు జాగ్రత్తగా జాతిని హెచ్చరిస్తూ తాను ఈ పోస్టు చేశానన్నారు.“పీవీ సునీల్ నాకు బాగా తెలిసినాయనే. నేను ఎంపీగా ఉన్నప్పుడు ఆయన ఒకసారి నా దగ్గరికి వచ్చారు. గుంటూరు ఐజీ ఖాళీగా ఉందని, వేయించమని కోరారు. నేను సీఎంతో మాట్లాడి వేయించాను. వేయించలేదని బైబిల్ పట్టుకొని ప్రమాణం చేయమని సునీల్ కుమార్‌ను చెప్పమనండి. తర్వాత మా మధ్య సంబంధాలు లేవు. రఘురామకృష్ణను కొట్టినప్పుడు.. అది తప్పు కాబట్టి నేను రఘురామ వైపు మాట్లాడి .. సునీల్ కుమార్ తీరును తప్పుబట్టాను. పీవీ సునీల్ కుమార్ ఆర్ఎస్ఎస్ గురించి చేసిన పోస్టును ఎవరో నాకు పంపించారు. బౌద్ధ ఆచారాల ప్రకారం సునీల్ కుమార్ తండ్రి అంత్యక్రియలు నిర్వహించారని నాతో ఒకరు చెప్పారు. దీంతో చింతలపూడిలో నాకు తెలిసిన వాళ్లకు ఫోన్ చేసి అడిగితే.. బౌద్ధ సంప్రదాయం ప్రకారం సునీల్ తండ్రి అంత్యక్రియలు చేసిన మాట నిజమేనని చెప్పారు. ఆర్ఎస్ఎస్ ఇతణ్ని ప్రమోట్ చేస్తుందనే అనుమానం వచ్చేలా నాకు చాలా పోకడలు కనిపించాయి. అందుకే జాతిని ముందే మేల్కొలపాలనే ఉద్దేశంతోనే ఈ పోస్టు పెట్టాను. సునీల్ కుమార్ తన భార్యను హింసించడంతో ఆమె కేసు పెట్టింది. ఆయనపై ఆర్ఆర్ఆర్‌వి కాకుండా చాలా కేసులు ఉన్నాయి’ అని హర్ష కుమార్ వ్యాఖ్యానించారు.మాజీ ఎంపీ హర్ష కుమార్ చేసిన పోస్టు పట్ల సునీల్ కుమార్ పరోక్షంగా స్పందించారు. ‘పైకి ట్రిపుల్ ఆర్ (రఘురామ కృష్ణరాజు)తో పోరాడుతున్నట్లు నటిస్తూ.. అతని ఏజెంట్లుగా పని చేస్తున్నవాళ్లు దొరికిపోతున్నారు. వీళ్లను ఏం చేయాలో జాతికి తెలుసు’ అని సునీల్ కుమార్ ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు.ఈ పోస్టు కింద సునీల్ కుమార్ అభిమానులు చేస్తున్న కామెంట్స్‌ను బట్టి ఆయన చేసిన ఈ పోస్టు హర్ష కుమార్‌ను ఉద్దేశించేదనని అర్థమవుతోంది. ‘కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రణబ్ ముఖర్జీ లాంటి పెద్ద పెద్ద లీడర్లు సైతం ఆర్ఎస్ఎస్ ఆహ్వానం మేరకు ఆర్ఎస్ఎస్ సభలకు హాజరయ్యారని.. అంత మాత్రాన ప్రణబ్ ముఖర్జీ బీజేపీ మనిషి అయ్యారా? అప్పుడు హర్ష కుమార్ కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారు. వారిని విమర్శించలేని హర్ష కుమార్ గత చరిత్ర మరచి పీవీ సునీల్ గారి మీద బురద జల్లుతున్నారు. హర్ష కుమార్, ఆయన కుమారుడి రాజకీయ పీఠాలు కదులుతాయని భయమా? లేదా ఆర్ఆర్ఆర్‌కు కోవర్టులుగా పని చేస్తున్నారా?’ అని ప్రభుదాస్ అనే వ్యక్తి పీవీ సునీల్ కుమార్ పోస్టు కింద కామెంట్ చేశారు.పీవీ సునీల్ కుమార్ ఇటీవల భీమవరం సభలో మాట్లాడుతూ..


చర్చికి వెళ్లినంత మాత్రాన, ఇంట్లో బైబిల్ ఉన్నంత మాత్రం క్రిస్టియన్లు కారని.. బాప్టిజం తీసుకున్న వారే క్రైస్తవులు అవుతారని వ్యాఖ్యానించారు. తన తండ్రి అంత్యక్రియలను క్రైస్తవ పద్ధతిలోనే చేశానని.. దమ్ముంటే తన ఎస్సీ సర్టిఫికెట్ రద్దు చేయాలని సవాల్ చేశారు. ఈ మీటింగ్ సక్సెస్ కావడంతో రఘురామ కోవర్టులు ఒక్కొక్కరుగా బయటకు వస్తున్నారని ఆయన ఫేస్‌బుక్‌లో పోస్టు చేశారు.


# సత్తుపల్లి, కొవ్వూరు

## కొత్త లైన్ తో తగ్గనున్న దూరం

ఏలూరు, జూన్ 15, తెలుగు రాష్ట్రాల మధ్య ప్రతిష్ఠాత్మకమైన సత్తుపల్లి-కొవ్వూరు రైల్వే లైన్ ప్రాజెక్టును త్వరితగతిన పట్టాలెక్కించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తాజాగా రైల్వే బోర్డును కోరింది. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల రైల్వే శాఖకు భారీగా ఆదాయం సమకూరుతుందని, వ్యయంతో పోలిస్తే వచ్చే రాబడి 14 శాతానికి పైగానే ఉంటుందని ఏపీ ప్రభుత్వం తాజా నివేదికలో స్పష్టం చేసింది. సాధారణంగా ఏదైనా ప్రాజెక్టుకు ఎఫ్ఐఆర్ఆర్ 10 శాతానికి పైగా ఉంటేనే రైల్వే శాఖ లాభసాటిగా భావిస్తుంది. ఈ ప్రాజెక్టుకు అంతకంటే ఎక్కువ ఆదాయం వచ్చే అవకాశం ఉండటంతో రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎలాంటి వాటా ఆశించకుండా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతోనే దీనిని నిర్మించాలని ఏపీ ప్రభుత్వం రైల్వే బోర్డు ముందు ప్రతిపాదించింది.నిజానికి భద్రాచలం రోడ్ (కొత్తగూడెం) నుంచి కొవ్వూరు వరకు రైల్వే లైన్ ప్రాజెక్టు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మంజూరైంది. అప్పట్లో ఈ ప్రాజెక్టు వ్యయంలో సగం వాటాను రాష్ట్ర ప్రభుత్వం భరించాలని రైల్వే శాఖ షరతు విధించింది. అయితే, రాష్ట్ర విభజన తర్వాత మారిన రాజకీయ, ఆర్థిక పరిస్థితుల నేపథ్యంలో ఈ ప్రాజెక్టుకు నిధులు వెచ్చించేందుకు తెలంగాణ ప్రభుత్వం ముందుకు రాలేదు. మరోవైపు సింగరేణి కాలరీస్ గనుల నుంచి బొగ్గు రవాణాను సులభతరం చేసేందుకు తెలంగాణ పరిధిలోని భద్రాచలం రోడ్ నుంచి సత్తుపల్లి వరకు ఇప్పటికే రైల్వే లైన్ నిర్మించారు. ఇప్పుడు సత్తుపల్లి నుంచి కొవ్వూరు వరకు మిగిలిన 118.9 కిలోమీటర్ల మేర కొత్త లైన్ నిర్మిస్తే ఈ కీలక అనుసంధానం పూర్తవుతుందని ఏపీ ప్రభుత్వం వివరిస్తోంది. ఈ ప్రతిపాదిత మార్గంలో ఏపీ పరిధి 70.31 కిలోమీటర్లుగా ఉంది.ఈ ప్రాజెక్టుకు అయ్యే ఖర్చులో ఏపీ ప్రభుత్వం సగం నిధులు ఇవ్వాలని లేదా కనీసం భూసేకరణ వ్యయాన్నైనా భరించాలని రైల్వే శాఖ గతంలో పట్టుబట్టింది. అయితే ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఈ ప్రాజెక్టును కేంద్రమే చేపడుతుందని స్పష్టమైన హామీ ఉన్నందున.. రైల్వే శాఖే పూర్తి నిధులు కేటాయించాలని ఏపీ ప్రభుత్వం వాదిస్తోంది. ఈ లైన్ సాకారమైతే కొత్తగూడెం, మణుగూరు ప్రాంతాల్లోని సింగరేణి గనుల నుంచి సేకరించే బొగ్గును కాకినాడ పోర్టుకు తరలించడానికి రైలు మార్గంలో సుమారు 140 కిలోమీటర్లకు పైగా దూరం తగ్గుతుంది. దీనివల్ల రవాణా ఖర్చులు భారీగా తగ్గడమే కాకుండా... సమయం కూడా ఆదా అవుతుంది. పారిశ్రామికంగా, రవాణా పరంగా ఎంతో కీలకమైన ఈ ప్రాజెక్టును వెంటనే ప్రారంభించాలని, రాష్ట్ర ప్రభుత్వం తరఫున భూసేకరణతో పాటు అన్ని రకాల పరిపాలనాపరమైన సహకారం అందిస్తామని ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది.

## వీడని జ్ఞానేశ్వరి అదృశ్యం మిస్టరీ.. రంగంలోకి పవన్!





కాకినాడ, జూన్ 15,కాకినాడ జిల్లా తుని మండలంలో చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళనకు గురిచేస్తోంది. : చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం ఘటన మిస్టరీ ఇంకా వీడడం లేదు. ఆ చిన్నారి అదృశ్యమై ఎనిమిది రోజులు గడుస్తోంది. వందలాది మంది పోలీసులు జల్లెడ పడుతున్నారు. కానీ ఇంతవరకు ఆచూకీ లేదు. ఈ నేపథ్యంలో ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించారు. ఈ ఘటనపై ఆరా తీసారు. కాకినాడ ఎస్పీతో ఫోన్లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. చిన్నారి జ్ఞానేశ్వరి ఆచూకీ కనుకునేందుకు మరిన్ని బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు. గాలింపు చర్యల్లో పోలీస్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలతో పాటు ఎన్టీఆర్ బృందాలను రంగంలోకి దించాలని ఆదేశించారు. దట్టమైన అడవుల్లో సైతం వెళ్ళగలిగే అటవీ శాఖ నైట్ వాచర్స్, బేస్ క్యాంపు వాచర్స్, నిపుణుల సహాయం తీసుకోవాలని సూచించారు. పరిసర అటవీ ప్రాంతాల్లో జల్లెడ పట్టాలని కూడా ఆదేశాలు జారీ చేశారు పవన్ కళ్యాణ్.కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, పోలీసులు పలుమార్లు గాలింపు చర్యలు చేపట్టినా చిన్నారి ఆచూకీ ఇప్పటివరకు లభించలేదు. చిన్నారి కనిపించకుండా పోయినప్పటి నుంచి ఆమె కోసం అన్ని దిశల్లో అన్వేషణ కొనసాగుతోంది. పాప సురక్షితంగా తిరిగి రావాలని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద వాతావరణం నెలకొనగా, చిన్నారి కోసం ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.చిన్నారి జ్ఞానేశ్వరి మిస్సింగ్ కేసును అత్యంత ప్రాధాన్యంగా తీసుకున్న అధికారులు గాలింపు చర్యలను మరింత ముమ్మరం చేశారు. ఈ క్రమంలో ప్రత్యేక నైపుణ్యం కలిగిన హనుమాన్ టీం రంగంలోకి దిగింది. నిన్న అర్ధరాత్రి నుంచే అటవీ ప్రాంతాల్లో సెర్చింగ్ ఆపరేషన్ ప్రారంభించిన బృందాలు అడవిలోని ప్రతి ప్రాంతాన్ని జల్లెడ పడుతున్నాయి. చిన్నారి జాడ కోసం పోలీసులు, అటవీశాఖ సిబ్బంది, ప్రత్యేక బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి.ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ రెండు థర్మల్ డ్రోన్లను రంగంలోకి దించారు. రాత్రి సమయంలో కూడా స్పష్టమైన సమాచారాన్ని సేకరించేందుకు ఈ డ్రోన్లు సహాయపడుతున్నాయి. డ్రోన్ కెమెరాల ద్వారా అడవిలోని పొదలు, లోయలు, చేరుకోవడం కష్టమైన ప్రాంతాలను పరిశీలిస్తున్నారు. అటవీశాఖ అధికారులు, హనుమాన్ టీం సభ్యులు కలిసి విస్తృత స్థాయిలో గాలింపు కొనసాగిస్తున్నారు. చిన్నారి ఎక్కడైనా చిక్కుకుని ఉండొచ్చనే అనుమానంతో ప్రతి ప్రాంతాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నారు. అటవీశాఖ అధికారుల ప్రాథమిక అంచనా ప్రకారం, ఆ ప్రాంతంలో మనుషులపై దాడి చేసే క్రూర జంతువులు ఉండే అవకాశం చాలా తక్కువగా ఉందని చెబుతున్నారు. దీంతో చిన్నారి క్షేమంగా ఉండే అవకాశాలపై ఆశాభావం వ్యక్తమవుతోంది. అయినప్పటికీ ఎలాంటి అవకాశాన్ని వదిలిపెట్టకుండా అధికారులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. చిన్నారి జ్ఞానేశ్వరి ఆచూకీ కోసం కొనసాగుతున్న ఈ సెర్చ్ ఆపరేషన్‌పై స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు ఆశగా ఎదురుచూస్తున్నారు. త్వరలోనే పాప జాడ లభించాలని అందరూ ప్రార్థిస్తున్నారు.చిన్నారి జ్ఞానేశ్వరి అదృశ్యం ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనంగా మారింది. 8 రోజులు దాటుతున్న ఆచూకీ దొరకకపోవడంతో పోలీస్ శాఖ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. దాదాపు 400 మంది పోలీస్ సిబ్బంది గాలింపు చర్యలు పాల్గొంటున్నారు. అత్యాధునిక డ్రోన్లను సైతం వినియోగిస్తున్నారు. చిన్నారితో పాటు కనిపించకుండా పోయిన కుక్క ప్రత్యక్షం కావడంతో.. దానికి జిపిఆర్ ఎస్ కట్టి అడవుల్లో వదిలారు.. అయినాలేకపో యింది. అయినా సరే ప్రయ త్నాల్లో ఉంది పోలీస్ శాఖ. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పోలీసు ఉన్నతాధికారులకు ఎప్పటికప్పుడు సమీక్షలు జరిపారు.

## దువ్వాడ దారెటు...



విజయనగరం , జూన్ 15, రీల్స్ ‘‘రాజా’’ పరిస్థితి దారుణంగా మారిపోయింది. పుట్టింటి వాళ్ళు వదిలేశారు. నమ్ముకున్న పార్టీ తరిమేసింది.. అన్నట్టుగా ఆయన పరిస్థితి మారిపోయింది. తాడేపల్లి నుంచి క్లియర్ మెసేజ్ వచ్చింది. రీ ఎంట్రీ లేదని అన్ని మూసుకొని కూర్చోవాలని.. పార్టీ అధిష్టానం చెప్పేసింది. ఇప్పుడు ఏం చేయాలి.. చీరలు అమ్ముకుంటూ.. రీల్స్ చేసుకుంటూ బతకాలి.. ఇది ఆ సిట్టింగ్ ఎమ్మెల్సీ పరిస్థితి.ఉత్తరాంధ్రలో దువ్వాడ శ్రీనివాస్ కు ఒకప్పుడు భారీగానే ఫాలోయింగ్ ఉండేది. ఫ్యాన్ పార్టీలో ఆయన ఎమ్మెల్సీ కూడా. ఆయన జీవితంలోకి మాధురి రావడంతో పరిస్థితి మారిపోయింది. రాజకీయంలో హత్యలు ఉండవు ఆత్మహత్యలు మాత్రమే ఉంటాయి అనే సామెత అతని ద్వారా మరోసారి నిరూపితమైంది. భార్యను.. ఇద్దరి పిల్లల్ని వదిలిపెట్టి ఆయన తన దారితను చూసుకున్నాడు. వృద్ధాప్యంలో యవ్వనం లాగా.. పడుచు కుర్రాడి లాగా రెచ్చిపోతున్నాడు. మాధురితో రీల్స్ చేయడం.. టీవీ చానల్స్ లలో ముద్దులు పెట్టడం.. ఇలా రకరకాల హంగామా చేస్తున్నాడు.దీనివల్ల 2024 లో పార్టీకి చాలావరకు డ్యామేజ్ జరిగింది. టెక్కలి నియోజకవర్గం లోనే కాకుండా.. ఉత్తరాంధ్ర మొత్తంలో పార్టీకి పెద్ద దెబ్బ పడిపోయింది. ఈ నేపథ్యంలో ఇటీవల ఆయన అసెంబ్లీలో జగన్మోహన్ రెడ్డిని కలిశారు. అప్పటికప్పుడు జగన్మోహన్ రెడ్డి ఏమి చెప్పకపోయినప్పటికీ.. వచ్చి కలువు అన్నారు. అయితే ఇంతవరకు అపాయింట్మెంట్ దొరకలేదు. చివరికి తాడేపల్లి ప్యాలస్ నుంచి క్లియర్ మెసేజ్ వచ్చేసింది. రీ ఎంట్రీ లేదని స్పష్టంగా వర్తమానం అందింది.వైసీపీలోకి మళ్ళీ వెళ్లడానికంటే ముందు శ్రీనివాస్ బిజెపి.. టిడిపి.. జనసేన నాయకులతో మంతనాలు జరిపారు. పార్టీలో చేర్చుకోవాలని వర్తమానం పంపించారు. ఏ పార్టీ నుంచి కూడా సరైన స్థాయిలో స్పందన రాలేదు. మరోవైపు తాడేపల్లి ప్యాలెస్ గేటు కాదు కదా కనీసం ప్రహరీ గోడ కూడా టచ్ చేయడానికి అవకాశం లేదని వర్తమానం అందడంతో శ్రీనివాస్ అంతర్మదనంలో ఉన్నారు. ఆయన సన్నిహితురాలు ప్రస్తుతం హైదరాబాదులో చీరల వ్యాపారం చేస్తున్నారు. ఆయన కూడా అక్కడే ఉంటున్నారు. అప్పుడప్పుడు ఉత్తరాంధ్రకు వెళ్లి పలు కార్యక్రమాలలో పాల్గొంటున్నారు. అన్ని పార్టీలు డోర్లు క్లోజ్ చేయడంతో.. శ్రీనివాస్ ఏం చేస్తారు.. ఇండిపెండెంట్గా రంగంలోకి దిగుతారా.. లేక రీల్స్ చేసుకుంటూ.. సోషల్ మీడియా ఛానల్స్ కు ఇంటర్వ్యూలు ఇచ్చుకుంటూ వెళ్తారా అనేది చూడాల్సి ఉంది..

## ప్రతి ఒక్కరికి అందుతున్న సంక్షేమ పథకాలు-భాను ప్రకాష్ రెడ్డి

తిరుపతి గత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేశవ్యాప్తంగా అనేక స్కాములు చోటుచేసుకున్నాయని, అయితే గత పుష్కరకాలంగా ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం స్కాముల స్థానంలో సంక్షేమ స్కీములతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని బీజేపీ నాయకులు భాను ప్రకాష్ రెడ్డి అన్నారు. తిరుపతి ప్రెస్ క్లబ్లో మీడియాతో మాట్లాడిన ఆయన, మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి పేద కుటుంబానికి చేరుతున్నాయని తెలిపారు. అవినీతి రహిత పాలనతో భారతదేశం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, పారదర్శక పాలన, పేదల సంక్షేమమే కేంద్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. “స్కాముల నుంచి స్కీముల దిశగా భారత్ ప్రయాణం సాగుతోంది. ఈ పాలన స్వర్ణ భారత్ నిర్మాణానికి పునాది వేస్తోంది” అని భాను ప్రకాష్ రెడ్డి వ్యాఖ్యానించారు.



# వారానికి ఎంత బీరు తాగితే ఆరోగ్యానికి సురక్షితం?



బీరు, ప్రపంచవ్యాప్తంగా ప్రజాదరణ పొందిన పానీయం. కేవలం రుచి కోసం మాత్రమే కాకుండా, సరదాగాను, విశ్రాంతి కోసం కూడా చాలా మంది బీరును ఇష్టపడతారు. దీనిని తాగడం సరదాగా అనిపించినప్పటికీ, దీన్ని మితంగా తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది. మితమైంది అంటే ఎంత అనే విషయం వ్యక్తిగత ఆరోగ్యం, జీవనశైలి, వ్యతిరేక పరిమాణాలను బట్టి మారుతుంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇతర ఆరోగ్య నిపుణుల ప్రకారం, మితమైన మద్యం సేవించడం ప్రతి రోజుకి లేదా వారానికి నిర్దిష్ట పరిమితిలో మాత్రమే చేయాలి. వారానికి ఎంత బీరు తాగొచ్చు? ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాలు: ప్రపంచ ఆరోగ్య సంస్థ మార్గదర్శకాల ప్రకారం, మహిళలు సుమారు 5శాతం ఆల్కహాల్?తో రోజుకు 330 మిల్లీలీటర్ల బీర్ తాగాలని చెబుతోంది. అదే పురుషులు అయితే, 660 మిల్లీ లీటర్ల వరకు తాగొచ్చని అంటుంది. మహిళలు వారానికి 7-14 యూనిట్ల ఆల్కహాల్ కంటే తక్కువగా తాగడం సురక్షితంగా పరిగణించబడుతుంది. ఒక యూనిట్ అంటే సుమారుగా ఒక గ్లాస్ వైన్ లేదా ఒక బీర్ క్యాన్. పురుషులైతే వారానికి 14-21 యూనిట్ల ఆల్కహాల్ కంటే తక్కువగా తాగడం సురక్షితంగా పరిగణించబడుతుంది. "ఊపిరితిత్తులు తేడా రాకుండా ఉండాలంటే ఇలా చేయండి" బీర్ తాగడం వల్ల కలిగే ప్రయోజనాలు: గుండె ఆరోగ్యం: తక్కువ మోతాదులో బీర్ తాగడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందులోని యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లామేటరీ గుణాలు ఆరోగ్యానికి మేలు చేస్తాయని నిపుణులు వివరించారు. బీర్‌లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. శరీరానికి కావాల్సిన ఫైబర్ కంటెంట్ బీర్లో 20శాతం ఉంటుంది. బీర్‌లో పొటాషియం, మెగ్నీషియం పుష్కలంగాఉండి, కిడ్నీలో రాళ్ల కరిగించడానికిసహాయపడతాయి. బీర్ తాగడం వల్ల కలిగే అనర్థాలు: బరువు పెరుగుదల: బీర్ అధికంగా తాగితే బరువు త్వరగా పెరిగిపోతారు. దీనివల్ల ఊబకాయం బారిన పడతారు. రాత్రి సమయాల్లో నిద్ర పట్టదు. ఉదయానికి హ్యాంగోవర్ గా ఉంటుంది. రోజూ బీరు తాగటం వల్ల దీర్ఘకాలంలో నిద్రలేమి సమస్యతోపాటు కిడ్నీ, లివర్ డ్యామేజ్ అవుతుంది. బ్లడ్ ప్రెజర్ పెరుగుతుంది. రోజూ బీరు తాగడం వల్ల కిడ్నీలపై ఎఫెక్ట్ పడుతుంది. ఈ కారణంగా కిడ్నీ స్టోన్ లేదా కిడ్నీ ఫెయిల్యూర్ అయ్యే ప్రమాదం ఉంటుంది.

# టీ తాగేటప్పుడు ఈ ఆహారాలు ఎట్టి పరిస్థితుల్లో తినొద్దు.. తిన్నారో?



టీ భారతీయుల జీవితంలో ఒక ముఖ్యమైన పానీయం. ఉదయం లేవగానే ఒక కప్పు టీ తాగడం చాలామందికి అలవాటు. అయితే, చాలామంది టీతో పాటు అనేక రకాల ఆహార పదార్థాలను తీసుకుంటారు. కానీ ఈ అలవాటు ఆరోగ్యానికి హానికరం కావచ్చు. టీతో కలిపి తీసుకునే కొన్ని ఆహారాలు జీర్ణ సమస్యలు, ఎసిడిటీ వంటి సమస్యలకు దారితీయవచ్చు. కానీ, టీతో పాటు ఏ ఆహారాలు తీసుకోవాలి, ఏవి తీసుకోకూడదు అనేది చాలా మందికి తెలియదు. టీతో కలిపి కొన్ని ఆహారాలు తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. టీతో కలిపి తినకూడని ఆహారాలు: 1. ఇనుము-సమృద్ధి ఆహారాలు తాజా ఆకుకూరలు, మటన్, ఐరన్ అధికంగా ఉన్న ఆహారాలు టీ తాగేటప్పుడు తీసుకోవడం ఆరోగ్యానికి తగదు. టీలో ఉన్న టానిన్స్ ఇనుము శోషణను తగ్గిస్తాయి, ఇది శరీరంలో రక్తహీనతకు కారణమవుతుంది. "టీ లబ కాఫీ : ఆరోగ్యానికి ఏది మంచిదో తెలుసా?" 2. పాలు, పెరుగు పాలు కలిపిన టీ తీసుకోవడం సాధారణమైన విషయం. అయితే, కొన్ని సందర్భాల్లో టీతో పాటు పాల ఉత్పత్తులను ఎక్కువగా తీసుకుంటే జీర్ణవ్యవస్థకు ఇబ్బంది కలగవచ్చు. క్రీములు లేదా ఎక్కువ పాలు కలిపిన టీతో దూరంగా ఉండడం మంచిది. పాలు టీలోని పదార్థాలతో కలిసి పోషకాల శోషణను తగ్గిస్తాయి. 3. సిట్రస్ ఆహారాలు నిమ్మరసం, కమలా వంటి ఆమ్లజన్య పండ్లు టీ తాగేటప్పుడు తీసుకోవడం వల్ల జీర్ణ వ్యవస్థలో అసౌకర్యాలు కలిగే అవకాశం ఉంది. టానిన్స్, ఆమ్ల పదార్థాలు కలిసి ఆకలిని తగ్గించి గ్యాస్ సమస్యలు తెస్తాయి 4. తీపి పదార్థాలు టీ తాగేటప్పుడు అధిక తీపి పదార్థాలు (కేక్స్, చాక్లెట్లు) తీసుకోవడం రక్తంలో చక్కెర స్థాయిలను అధికం చేసి, అది కొవ్వు పెరగడానికి దారితీస్తుంది. దీని వల్ల అవయవాలు ప్రభావితమవుతాయి. "పేపర్ కప్‌లో టీ, కాఫీ తాగితున్నారా?.. ఒక్క సారి ఈ విషయాలు తెలుసుకోండి." నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! 5. ఆమ్లజన్య కూరగాయలు టమోటాలు , ఎండుమిరపకాయల వంటి ఆమ్లజన్య కూరగాయలను టీ తాగేటప్పుడు తినడం వల్ల కడుపులో మంటలు, అసౌకర్యాలు వస్తాయి. ఉల్లిపాయల్లో సల్ఫర్ అధికంగా ఉంటుంది. ఇది టీలోని పదార్థాలతో కలిసి జీర్ణ సమస్యలను కలిగిస్తుంది గుడ్డులోని ప్రోటీన్ టీలోని పదార్థాలతో కలిసి జీర్ణం కావడానికి కూడా కష్టపడుతుంది. 6. గ్రీన్ టీతో చిక్కులు గ్రీన్ టీ తాగేటప్పుడు అధిక కార్బోహైడ్రేట్లు లేదా ఘన ఆహారాలు తినడం వల్ల టీ యొక్క శోషణకు ఆటంకం కలుగుతుంది. ఫ్రూట్ సలాడ్‌లో ఉండే ఫ్రక్టోజ్ టీతో కలిపి జీర్ణ సమస్యలు, ఎసిడిటీ వచ్చే అవకాశం ఉంది. మొలకెత్తిన గింజల్లో ఉండే ఎంజైమ్‌లు టీలోని పదార్థాలతో కలిసి జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. 7. తీవ్ర సుగంధ ద్రవ్యాలు కలిగిన ఆహారాలు మసాలా ఆహారాలు టీలోని పదార్థాలతో కలిసి జీర్ణ వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతాయి. జీడిపప్పు, గుడ్లు, మసాలా పదార్థాలు ఎక్కువగా కలిగిన ఆహారాలను టీ తాగేటప్పుడు దూరంగా ఉంచడం మంచిది. ఇవి టీని అసహనీయంగా మారుస్తాయి. "ఉదయాన్నే ఈ శంఖు పుష్పాల టీ తాగితే చాలు అందంతో పాటు ఆరోగ్యం రెట్టింపు!" టీని ఎప్పుడు తాగాలో, ఏం తినాలో వ్యక్తి నుండి వ్యక్తికి మారుతూ ఉంటుంది. మీ ఆరోగ్య పరిస్థితులను బట్టి మీరు ఏం తినాలి అనేది నిర్ణయించాలి. ఏదైనా సందేహం ఉంటే మీ వైద్యుడిని సంప్రదించండి.

# రాత్రిపూట ఇలాంటి ఫుడ్ తిన్నారో ముప్పతిప్పలు పడాల్సిందే!



రాత్రి భోజనం రోజంతా చేసిన శ్రమకు విశ్రాంతిని ఇచ్చే సమయం. అయితే రాత్రిపూట తినే ఆహారం మన ఆరోగ్యం మీద పెద్ద ప్రభావం చూపుతుంది. ఈ సమయంలో తీసుకునే ఆహారం జీర్ణక్రియను ప్రభావితం చేయటంతో పాటు నిద్రపై కూడా ప్రభావం చూపుతుంది. సరైన ఆహారాన్ని ఎంచుకోవడం ద్వారా ఆరోగ్య సమస్యలను తగ్గించుకోవచ్చు. రాత్రిపూట ఏం తినాలి, ఏం తినకూడదు అనేది తెలుసుకోవడం చాలా ముఖ్యం 1. హై కేలరీ, ఫ్యాట్ ఫుడ్ పిజ్జా, బర్గర్, చీప్స్ వంటి హై కేలరీ, అధిక కొవ్వు ఉన్న ఆహారాలు రాత్రి తినడం వల్ల జీర్ణక్రియ గందరగోళానికి గురవుతుంది. ఇవి అకాలంగా బరువు పెరగడానికి మరియు హార్ట్ ప్రాబ్లమ్స్‌కు దారితీస్తాయి. వేయించిన ఆహారాలు, ఫాస్ట్ ఫుడ్, క్రీములు వంటి కొవ్వు పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. దీని వల్ల నిద్రకు భంగం కలుగుతుంది. "ప్రతిరోజూ భోజనం తర్వాత మజ్జిగ తాగుతున్నారా? గుండె ఆరోగ్యంపై ఎలాంటి ప్రభావం చూపుతుంది?" 2. మసాలా ఆహారాలు మిర్చి, మసాలా ఎక్కువగా ఉండే ఆహారాలు రాత్రిపూట తీసుకుంటే, ఆమ్లపిత్తం , అజీర్తి సమస్యలు వస్తాయి. వీటి వల్ల నిద్ర లేమి కలిగే అవకాశమూ ఉంది. గ్యాస్, గుండెల్లో మంట వంటి సమస్యలకు కారణమవుతాయి. 3. తీపి పదార్థాలు తీపి పదార్థాలు, స్వీట్ డెసర్ట్స్ వంటి వాటిలో అధికంగా ఉండే చక్కెర రక్తంలో గ్లూకోజ్ స్థాయిని పెంచుతుంది. ఇది నిద్రను అంతరాయం కలిగిస్తుంది. దీర్ఘకాలికంగా చూస్తే ఇది షుగర్ లెవల్స్‌ను కూడా ప్రభావితం చేస్తుంది. దీని వల్ల నిద్రకు అంతరాయం ఏర్పడుతుంది. 4. కాఫీ, టీ, కాఫీ, టీ వంటి కెఫిన్ ఉన్న పానీయాలు నిద్రను ప్రేరేపించే హార్మోన్ మెలటోనిన్ ఉత్పత్తిని తగ్గిస్తాయి. ఇవి నాడీ వ్యవస్థను ఉత్తేజితం చేస్తాయి, దీని వల్ల ప్రశాంతమైన నిద్రకు అంతరాయం కలుగుతుంది. "తల స్నానానికి ముందు జుట్టుకు నూనె రాస్తున్నారా? ఇది మంచిదేనా?"ఃఎ నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! ।5. కొల్డ్ డ్రింక్స్ సోడా లేదా పాప్స్ వంటి పానీయాల్లో అధిక షుగర్ , కార్బొనేషన్ ఉంటుంది. ఇవి రాత్రిపూట జీర్ణక్రియను నెమ్మదించడంతో పాటు గ్యాస్ ట్రబుల్స్‌ను కలిగిస్తాయి. ఆల్కహాల్ నిద్ర చక్రాన్ని భంగపరుస్తుంది. దీని వల్ల నిద్రలేమి, నిద్రలో ఆందోళన వంటి సమస్యలు వస్తాయి. 6. పుల్లన పళ్ళు నిమ్మకాయ, టమోటా , నారింజ, మామిడిపండు వంటి పుల్లని పండ్లు ఆమ్లపిత్తం, గ్యాస్ట్రిక్ ఇబ్బందులకు కారణం అవుతాయి. ఇవి రాత్రి జీర్ణక్రియ ప్రక్రియను అసమతుల్యం చేస్తాయి. ఇవి అజీర్తిని కలిగిస్తాయి. 7. అధిక ఫైబర్ ఆహారం రాత్రిపూట అధిక ఫైబర్ ఉన్న ఆహారం తీసుకుంటే, అది జీర్ణక్రియపై భారం పెడుతుంది. ఇది నిద్రలో విఘాతం కలిగించే అవకాశం ఉంది. "శరీరంలో యూరిక్ యాసిడ్ పెంచే కూరగాయలు.. ఎక్కువ తిన్నారో..?" రాత్రి భోజనంలో ఏం తినాలి? రాత్రిపూట తేలికపాటి ఆహారం తినడం మంచిది. సూప్స్, పాలకూర, పెరుగు వంటి ఆహారాలు ఆరోగ్యానికి అనుకూలంగా ఉంటాయి. బాదం, ఆపిల్, బేరి వంటి పండ్లు తినవచ్చు . బ్రౌన్ రైస్, ఓట్స్ వంటి ధాన్యాలు తినవచ్చు. వెచ్చని పాలు తాగడం నిద్రకు మంచిది. భోజనాన్ని నిద్రపోయే ముందు కనీసం 2 గంటల ముందు పూర్తిచేయండి. తేలికపాటి వ్యాయామం లేదా నడక జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. సరైన ఆహారపు అలవాట్లతో రాత్రిపూట ఆరోగ్యకరమైన జీవనశైలిని అభివృద్ధి చేసుకోవచ్చు.

# చలికాలంలో పైనాపిల్ తింటున్నారా? అయితే ఆగండి!

పైనాపిల్ ఆరోగ్యానికి ఎంతో మంచి చేస్తుంది. పైనాపిల్ లో ఉండే పోషకాలు మన శరీరానికి కావలసిన ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను ఇస్తాయి. ఇది ఉష్ణ మండల ప్రాంతాలకు చెందిన ఒక రుచికరమైన పండు .తియ్యటి రుచి, వాసన తో ఉండే ఈ పైనాపిల్ లో పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అయితే పైనాపిల్ చలికాలంలో తినకపోవడమే మంచిది అని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వీళ్ళు పైనాపిల్ తినొద్దు చలికాలంలో పైనాపిల్ ఎక్కువగా తినొద్దని, ఇది తినడం వల్ల నోరు కొట్టుకుపోయే ప్రమాదం వస్తుందని చెబుతున్నారు. గర్భిణీలు కూడా ప్రెగ్నెన్సీ వచ్చిన తొలి రోజుల్లో పైనాపిల్ ని తినడం మంచిది కాదని, ఇది గర్భస్రావాన్ని పెంచే అవకాశం ఉందని హెచ్చరిస్తున్నారు. చలికాలంలో చాలా మంది అలర్జీ సమస్యలతో బాధపడుతూ ఉంటారు. అటువంటివారు పైనాపిల్ తినడం మంచిది కాదని చెబుతున్నారు. "ఉదయాన్నే గోండు కటిరా నీటిని తాగితే మీలో ఆ శక్తికి తిరుగుండదు!!" ఈ నొప్పులతో పైనాపిల్ తినొద్దు పైనాపిల్ అలర్జీని మరింత పెంచుతుందని ఇందులో ఉండే ఎంజైమ్ లు పెదవులు మందంగా మారడం, నోరు కొట్టుకుపోవడం వంటి దుష్ప్రభావాలకు కారణం అవుతుందని చెబుతున్నారు. ఇక ఆర్థరైటిస్ తో బాధపడేవారు పైనాపిల్ ను శీతాకాలంలో పొరపాటున కూడా తినకూడదు. ఇది కీళ్లనొప్పులను, ఒళ్ళు నొప్పులను తీవ్రతరం చేస్తుంది. ఈ సమస్యలు ఉన్నవారు పైనాపిల్ జోలికి పోకండి సైనస్ సమస్యలు శీతాకాలంలోనే ఎక్కువ వేధిస్తాయి. ముక్కు మూసుకుపోవడం, గొంతు నొప్పి రావడం, కఫం సమస్యలు చోటు చేసుకోవడం, పొడి దగ్గు రావడం వంటి ఇబ్బందులు శీతాకాలంలోనే వస్తాయి.ఈ సమస్యలతో బాధపడేవారు పైనాపిల్ అస్సలు తినకూడదు.తింటే సమస్య మరింత జటిలం అవుతుంది. పైనాపిల్ లో ఎక్కువ మొత్తంలో సుక్రోజ్ షుగర్ ఉంటుంది. ఇది త్వరగా జీర్ణం కాదు.నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! । షుగర్ ఉన్నవారు, యాంటీ బయాటిక్స్ వాడేవారు పైనాపిల్ తినొద్దు మధుమేహ వ్యాధిగ్రస్తులు ఈ చక్కెరను త్వరగా జీర్ణం చేసుకోలేరు. కాబట్టి మధుమేహ వ్యాధిగ్రస్తులు కూడా పైనాపిల్ ను తినకుండా ఉంటే మంచిది. యాంటీబయాటిక్స్ తీసుకునేవారు పైనాపిల్ తినకూడదు. ఎందుకంటే పైనాపిల్ లో బ్రొమెలైన్ ఎంజైమ్ యాంటీబయోటిక్స్ ప్రభావాన్ని బాగా తగ్గిస్తుంది. దీంతో ఆరోగ్యం దిగజారిపోతుంది. కనుక చలికాలంలో పైనాపిల్ ని ఎక్కువగా తినకుండా ఉంటేనే మంచిది. పైన పేర్కొన్న అనారోగ్య సమస్యలతో బాధపడేవారు చలికాలంలో పైనాపిల్ జోలికి పోకండి.



# పీరియడ్స్ సమయంలో శుభకార్యాలకు ఎందుకు వెళ్లరో తెలుసా..?

పీరియడ్స్ అంటే మహిళలకు ప్రతి నెలా వచ్చే రక్తస్రావం. ఇది సహజమైన శారీరక ప్రక్రియ. ఇది ప్రతి నెలా సుమారు 28 రోజులకు ఒకసారి జరుగుతుంది.అయితే పీరియడ్స్ సమయంలో చాలామంది శుభకార్యాలకు దూరంగా ఉంటారు.పీరియడ్స్ సమయంలో శుభకార్యాలకు వెళ్లకూడదనే నమ్మకం చాలా కాలంగా ఉన్న సాంప్రదాయ విశ్వాసం. దీనికి పలు కారణాలు చెప్పబడుతున్నాయి. అయితే వీటిలో ఎక్కువ భాగం సాంస్కృతిక, సామాజిక నమ్మకాలపై ఆధారపడి ఉంటాయి. శాస్త్రీయంగా ఏదైనా నిర్ధారణ లేదు. సాంప్రదాయ నమ్మకాల ప్రకారం: పీరియడ్స్‌ను అశుభంగా భావించే సంస్కృతులు ఉన్నాయి. ఈ సమయంలో మహిళలు శుభకార్యాలకు వెళితే అది అశుభ ఫలితాలను తెస్తుందని నమ్ముతారు.పీరియడ్స్ సమయంలో మహిళలు అశుద్ధులుగా భావించబడతారు. కాబట్టి పవిత్రమైన కార్యక్రమాలకు దూరంగా ఉండాలని చెబుతారు.గతంలో సానిటరీ ప్యాడ్లు వంటి సౌకర్యాలు లేకపోవడంతో పీరియడ్స్ సమయంలో మహిళలు శారీరకంగా అస్వస్థంగా ఉండేవారు. అందుకే శుభకార్యాలకు వెళ్లకుండా ఉండాలని సూచించేవారు. " సాల్మన్ చేప తింటే అందంతో పాటు ఆరోగ్యం.. ఆడవాళ్లు తరచూ తింటే?" ఆధునిక దృక్పథం: పీరియడ్స్ ఒక సహజ ప్రక్రియ. ఇది అశుభం కాదు. శాస్త్రీయంగా ఈ నమ్మకానికి ఎలాంటి ఆధారం లేదు.ఆధునిక సమాజంలో మహిళలు సమాన హక్కులను పొందుతున్నారు. పీరియడ్స్‌ను అశుభంగా భావించడం కాలం చెల్లిన భావన.పీరియడ్స్ సమయంలో మహిళలు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. అవసరమైతే విశ్రాంతి తీసుకోవాలి. కానీ శుభకార్యాలకు వెళ్లడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం పడదని నిపుణులు చెబుతున్నారు. నవంబర్ 30న నాలుగో విడత రైతు రుణ మాఫీ..! । ముగింపు: పీరియడ్స్ సమయంలో శుభకార్యాలకు వెళ్లకూడదనే నమ్మకం సాంస్కృతికంగా వారసత్వంగా వస్తున్నది. అయితే ఆధునిక సమాజంలో ఈ నమ్మకానికి స్థానం లేదు. మహిళలు తమ శరీర శాస్త్రాన్ని అర్థం చేసుకోవాలి. తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా చూసుకోవాలి. సమాజం కూడా మహిళలను సమానంగా చూడాలి.




# స్పోర్ట్స్ న్యూస్

## ఇండియా వర్సెస్ పాకిస్థాన్.. గొడవ పడ్డ క్రికెటర్లు..



బర్మింగ్‌హామ్: ఇది ఏఐ జమానా. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అందర్నీ అట్రాక్ట్ చేస్తోంది. అలాగే కన్ఫ్యూజ్ కూడా చేస్తోంది. ఏది మంచో ఏది చెడో తెలియని సందర్భం ఎదురవుతోంది. కొన్ని ఏఐ వీడియోలు ఇక జనాలను తీవ్ర టెన్షన్‌లోకి నెట్టేస్తున్నాయి. వీడియో మాయాజాలంతో క్రికెట్ అభిమానుల్ని కొందరు బోల్తా కొట్టిస్తున్నారు. టీ20 వరల్డ్‌కప్‌లో ఆదివారం దాయాది పాకిస్థాన్‌తో ఇండియా తలపడింది. ఆ మ్యాచ్‌లో 64 రన్స్ తేడాతో భారత్ విక్టరీ కొట్టింది. కానీ హర్మన్‌ప్రీత్ సేన, పాక్ క్రికెటర్ల మధ్య గొడవ జరిగినట్లు ఓ వీడియో వైరల్ అవుతోంది. కానీ వాస్తవానికి మ్యాచ్‌లో అలాంటి సందర్భం ఏదీ చోటుచేసుకోలేదు. భారతీయ బ్యాట్‌వుమెన్‌ను ఓ పాకిస్తానీ క్రికెటర్ రెచ్చగొట్టినట్లుగా ఆ వీడియోలో ఉన్నది. ఆ సమయంలో భారత బ్యాటర్ కూడా పాక్ ప్లేయర్‌పై చేయి చేసుకున్నట్లు వీడియోలో ప్రజెంట్ చేశారు. ఇక అంపైర్లు వచ్చి ఆ గొడవను సద్దుమణిగేలా చేశారు. వాస్తవానికి మ్యాచ్‌లో ఇలాంటి ఘటన ఏమీ జరగలేదు. కానీ కృత్రిమ మేధతో సృష్టించిన ఆ ఫేక్ వీడియో క్రికెట్ అభిమానులను గందరగోళంలోకి నెట్టేసింది. ఆ ఫేక్ వైరల్ వీడియోను ఓసారి మీరూ చూడండి.టీ20 వరల్డ్ కప్‌ను భారత్ అద్భుత విజయంతో ఆరంభించింది. బ్యాటింగ్‌లో వైస్ కెప్టెన్ స్మృతి మంధాన (44 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్సర్లతో 68), బౌలింగ్‌లో దీప్తి శర్మ (5/10), తెలుగమ్మాయి శ్రీచరణి (3/21) విజృంభించడంతో ఆదివారం జరిగిన గ్రూప్-ఏ మ్యాచ్‌లో టీమిండియా 64 రన్స్ తేడాతో పాక్‌పై ఘన విజయం సాధించింది. టాస్ నెగ్గిన భారత్ తొలుతనిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 170 పరుగుల స్కోరు సాధించింది.మంధానతో పాటు హర్మన్‌ప్రీత్ (35 బంతుల్లో 4 ఫోర్లతో 36), రిచా ఘోశ్ (17 బంతుల్లో 5 ఫోర్లు, 1 సిక్స్‌తో 34 నాటౌట్) సత్తా చాటారు. పాక్ బౌలర్లలో కెప్టెన్ ఫాతిమా సనా (2/33), సాదియా ఇక్బాల్ (2/41) రెండేసి వికెట్లు తీశారు. అనంతరం దీప్తి, చరణి స్పిన్ వలలో చిక్కిన పాక్ 17 ఓవర్లలో 106 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ మునీబా అలీ (41) తప్ప మిగతా బ్యాటర్లు ఫెయిలయ్యారు. దీప్తి శర్మకు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు దక్కింది. 17న జరిగే తమ తర్వాతి మ్యాచ్‌లో నెదర్లాండ్స్‌తో భారత్ తలపడుతుంది.

## డిప్రెషన్‌లోకి వెళ్లా.. క్రికెట్‌ను వదిలేయాలనుకున్నా: శ్రేయాంక పాటిల్



భారత మహిళల జట్టు స్టార్ స్పిన్నర్ శ్రేయాంక పాటిల్ తన కెరీర్‌లో ఎదుర్కొన్న అత్యంత కఠినమైన దశ గురించి తాజాగా పంచుకుంది. గాయాల కారణంగా ఆమె చాలా కాలం పాటు ఆటకు దూరమైన సంగతి తెలిసిందే. బొటన వేలు ఫ్రాక్చర్, మణికట్టు గాయం కారణంగా వన్డే ప్రపంచ కప్ 2025, ఐపీఎల్ 2025లో చోటు కోల్పోయింది. ఆ సమయంలో డిప్రెషన్‌కు గురయ్యానని శ్రేయాంక వెల్లడించింది. ఆదివారం భారత్-పాక్ మ్యాచ్ అనంతరం ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలు తెలిపింది.'చాలాకాలం పాటు నన్ను గాయాలు తీవ్రంగా వేధించాయి. ఆ సమయంలో డిప్రెషన్‌లోకి వెళ్లాను. ఒకానొక దశలో క్రికెట్‌ను వదిలేయాలని అనుకున్నాను. కానీ నా మనసులో ఒక స్వరం ఎప్పుడూ వినిపించేది. 'నువ్వు ఈ ఆటను ప్రేమిస్తున్నావు.. ఆ ప్రేమ కోసమే ఇక్కడ ఉన్నావు.. నువ్వు కచ్చితంగా క్రికెట్ ఆడి తీరాలి' అని ప్రతిక్షణం నా మనసు నాకు గుర్తు చేసేది. నేను ఇష్టపడే పనిని ఎలా వదిలేస్తాను? అందుకే ధైర్యంగా నిలబడ్డాను. నాన్న ఎప్పుడూ నాతో మాట్లాడేవారు. కుటుంబ సభ్యులు అండగా నిలిచారు. నా చుట్టూ ఉన్న వాళ్లంతా నన్ను ప్రోత్సహించారు. ఆ మద్దతే నన్ను ముందుకు నడిపించింది. ఇప్పుడు మళ్లీ మైదానంలోకి రావడం చాలా ఆనందంగా ఉంది' అని శ్రేయాంక పేర్కొంది.భారత స్టార్ పేసర్ బుమ్రా తనకు ఇచ్చిన సలహాలను కూడా శ్రేయాంక గుర్తు చేసుకుంది. గాయాల నుంచి కోలుకునే సమయంలో బుమ్రాతో అనేక విషయాలు చర్చించానని తెలిపింది. 'ఒత్తిడిలో బౌలింగ్ ఎలా చేయాలి? యార్కర్లు ఎలా ప్రాక్టీస్ చేయాలి? వంటి ఎన్నో ప్రశ్నలు బుమ్రాను అడిగాను. ఆయన ఫాస్ట్ బౌలర్.. నేను స్పిన్నర్.. అయినప్పటికీ డెత్ ఓవర్లలో బౌలింగ్ చేసే విషయంలో చాలా సూచనలు ఇచ్చారు. 'క్రికెట్‌లో గాయాలు సహజం.. ప్రతి ప్లేయర్ ఇలాంటి దశను ఎదుర్కొంటాడు. నువ్వు చిన్న వయసులోనే ఈ అనుభవం పొందుతున్నావు. దానితో పోరాడకు.. దానిని అర్థం చేసుకో' అని చెప్పారు. మొదట్లో రెండు మూడు నెలలు ఎవరితోనూ మాట్లాడకుండా గదిలోనే ఉండిపోయాను. అది నా స్వభావం కాదు. నేను సాధారణంగా చాలా ఉత్సాహంగా ఉంటాను. కానీ గాయాలు నన్ను ఒంటరిదానిగా మార్చాయి. ఆ సమయంలోనే రియాన్ పరాగ్, మయాంక్ యాదవ్, అమన్‌జ్యోత్ కౌర్ నాకు ధైర్యం చెప్పారు. ఆ తర్వాత నేను ఒంటరిగా లేనని అర్థమైంది' అని శ్రేయాంక వెల్లడించింది.

## భారత్‌తో హ్యాండ్‌షేక్ వివాదం: పాకిస్థాన్ కోచ్ రియాక్షన్ ఇదే

మహిళల టీ20 ప్రపంచ కప్ 2026లో భాగంగా బర్మింగ్‌హామ్ వేదికగా పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. అయితే ఈ మ్యాచ్‌లోనూ ఇరుజట్ల ప్లేయర్లు హ్యాండ్‌షేక్ ఇచ్చుకోలేదు. టాస్ సమయంలో, మ్యాచ్ ముగిసిన తర్వాత ప్లేయర్లు హ్యాండ్‌షేక్



చేసుకోకపోవడంతో దీనిపై మళ్లీ చర్చ మొదలైంది. మ్యాచ్ అనంతరం నిర్వహించిన ప్రెస్ కాన్ఫరెన్స్‌లో పాకిస్థాన్ కోచ్ వహాబ్ రియాజ్‌కు ఈ అంశంపై ప్రశ్న ఎదురైంది. మ్యాచ్ అనంతరం నిర్వహించిన మీడియా సమావేశంలో ఓ రిపోర్టర్ ఈ అంశాన్ని ప్రస్తావించాడు. 'ఇది రాజకీయ అంశమని తెలిసినా అడుగుతున్నాను. ఇరు జట్ల ప్లేయర్లు, సపోర్ట్ స్టాఫ్ మధ్య సంబంధాలు ఎలా ఉన్నాయి? మైదానం వెలుపల స్నేహపూర్వకంగా ఉంటున్నారా? లేక దూరంగానే ఉంటున్నారా? హ్యాండ్‌షేక్‌పై మీ అభిప్రాయం ఏంటి? అని ప్రశ్నించాడు. దీనికి వహాబ్ రియాజ్ సమాధానమిచ్చాడు. 'హ్యాండ్‌షేక్ చేసుకోకపోవడానికి గల కారణాలు ఏమిటో నాకు తెలియదు. నేను చాలా కాలం క్రితమే క్రికెట్‌కు దూరమయ్యాను. అయితే పరిస్థితులు ఇలాగే కొనసాగాలనుకుంటే అలాగే కొనసాగనివ్వండి. హ్యాండ్‌షేక్ వల్ల పెద్దగా ఒరిగేది కూడా ఏమీ లేదు' అని తెలిపాడు.ఇక మ్యాచ్ విషయానికి వస్తే, భారత మహిళల జట్టు ఆది నుంచే ఆధిపత్యం చెలాయించి పాకిస్థాన్‌ను 64 పరుగుల తేడాతో చిత్తు చేసింది. ముందుగా బ్యాటింగ్ చేసిన భారత్ 170 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించగా, ఛేదనలో పాకిస్థాన్ 106 పరుగులకే ఆలౌటైంది. భారత్ విజయంలో స్టార్ స్పిన్నర్ దీప్తి శర్మ కీలకపాత్ర పోషించింది. ఆమె 5 వికెట్లు పడగొట్టి పాకిస్థాన్ పతనాన్ని శాసించింది. అంతేకాదు, మహిళల టీ20 క్రికెట్ చరిత్రలో అత్యధిక వికెట్లు (166) తీసిన బౌలర్‌గా కొత్త రికార్డు సృష్టించింది. మరో స్పిన్నర్ శ్రీచరణి 3 వికెట్లు తీసి అద్భుత సహకారం అందించింది.

## క్రికెట్‌లో అతడొక జెంటిల్మన్.. యువతకు స్ఫూర్తి..!



అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన కేన్ విలియమ్సన్ పై సచిన్ టెండూల్కర్ ప్రశంసలు కురిపించాడు. 16 ఏళ్ల కెరీర్లో ఎన్నో ఘనతలు సాధించిన కేన్ మామ ఆటకు తాను ఫిదా అయ్యానని సచిన్ పేర్కొన్నాడు. సోమవారం ఎక్స్ వేదికగా విలియమ్సన్ క్రికెట్ నైపుణ్యాన్ని, ప్రశాంతమైన అతడి వ్యక్తిత్వాన్ని మాస్టర్ బ్లాస్టర్ కొనియాడాడు.న్యూజిలాండ్ క్రికెట్‌లో దిగ్గజంగా పేరొందిన మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ ఉన్నట్టుండి వీడ్కోలుతో అందర్నీ ఆశ్చర్యపరిచాడు. మరో రెండు మూడేళ్లు ఆడగల సత్తా ఉన్నప్పటికీ రిటైర్మెంట్ కబురు వినిపించి మరొకరికి అవకాశమిచ్చాడు. ఇంగ్లండ్ సిరీస్ మధ్యలోనే అల్విదా చెప్పేసిన విలియమ్సన్‌పై సచిన్ టెండూల్కర్ ప్రశంసలు కురిపించాడు.'నేను క్రికెట్ ఆడే రోజుల నుంచి చూసిన వాళ్లలో సాంకేతికంగా ఉన్నతమైన అద్భుతమైన బ్యాటర్ విలియమ్సన్. క్రీజులో బ్యాలన్స్, టైమింగ్, అన్నింటికంటే ముఖ్యంగా అతడి ప్రశాంతత వంటివి అతడిని ప్రపంచ క్రికెట్‌లో నిలకడైన ఆటగాడిగా గుర్తింపునిచ్చాయి. అతడొక జెంటిల్మన్. యువతరానికి అతడు స్ఫూర్తి. అతడు అనూహ్యంగా వీడ్కోలు పలకడం కొంతమంది బౌలర్లకు పెద్ద ఊరట. అతడి తదుపరి ప్రయాణంలో అంతా శుభమే జరగాలని కోరుకుంటున్నా' అని సచిన్ తన పోస్ట్‌లో రాసుకొచ్చాడు.ఫ్యాబ్ -4లో తన జోరు చూపించిన విలియమ్సన్.. విరాట్ కోహ్లీ, జో రూట్, స్టీవ్ స్మిత్‌లతో పోటీగా క్రేజ్ సంపాదించుకున్నాడు. 2021లో న్యూజిలాండ్‌ను ప్రపంచ టెస్టు ఛాంపియన్‌గా నిలిపాడు. అంతేనా.. 2019లో బ్లాక్ క్యాప్స్‌ను వన్డే వరల్డ్‌కప్ ఫైనల్ చేర్చిన విలియమ్సన్.. అంపైర్ నిర్ణయంతో కప్ చేజారినా కోట్లాది మంది మనసులు గెలుచుకున్నాడు.నిరుడు నవంబర్‌లో అంతర్జాతీయ టీ20లకు గుడ్ బై చెప్పిన కేన్ మామ.. ఇప్పుడు తనకెంతో ఇష్టమైన టెస్టు, వన్డే ఫార్మాట్ల నుంచి కూడా వైదొలిగాడు. ఐపీఎల్‌లోనూ తనదైన శైలిలో మెరుపులు మెరిపించిన కేన్ మామ.. సన్ రైజర్స్ హైదరాబాద్, గుజరాత్ టైటాన్స్‌కు ప్రాతినిధ్యం వహించాడు.

## ఫుట్‌బాల్ రిఫరీకి అవమానం.. విమానాశ్రయం నుంచి వెనక్కి పంపిన అమెరికా అధికారులు..!



ఈఎఈం : ఫిఫా ప్రపంచకప్ పోటీలు రసవత్తరంగా జరుగుతున్నవేళ అమెరికా అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించారు. వరల్డ్‌కప్ మ్యాచ్‌లకు వెళ్లకుండా సోమాలియా రిఫరీని దేశంలోకి రాకుండా అడ్డుకున్నారు. మ్యాచ్ అధికారి రిఫరీ ఒమర్ అబ్దుల్‌కదీర్ అర్తాన్‌ను వెనక్కి పంపించేశారు. ఫుట్‌బాల్ పండుగ సమయంలో ఇలా జరగడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఫిఫా కీలక నిర్ణయం తీసుకుంది.ఆఫ్రికా దేశమైన సోమాలియాకు చెందిన అబ్దుల్‌కదీర్ అర్తాన్‌కు రిఫరీగా మంచి పేరుంది. సాకర్ వరల్డ్‌కప్ 2026 మ్యాచ్‌లకు రిఫరీగా అతడు ఎంపికయ్యాడు. దాంతో.. ఆతిథ్య దేశమైన అమెరికాకు వెళ్లిన అర్తాన్‌కు చేదు అనుభవం ఎదురైంది. రైటర్స్ మీడియా కథనం ప్రకారం అర్తాన్ జూన్ 6వ తేదీన ఇస్తాంబుల్ మీదుగా మియామి చేరుకున్నాడు. కానీ, అమెరికా సరిహద్దు అధికారులు అతడిని విమానాశ్రయంలోనే అడ్డుకున్నారు. తాను రిఫరీని అని, ఫుట్‌బాల్ మ్యాచ్‌ల నిర్వహణకు తాను వెళ్లాల్సి ఉందని అబ్దుల్‌కదీర్ ఎంత చెప్పినా వారు వినిపించుకోలేదు. విమానాశ్రయం నుంచే అతడిని వెనక్కి పంపించేశారు.ఈ ఘటనపై వైట్ హౌస్ ఫిఫా టాస్క్ ఫోర్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆండ్రూ గిలియానీని వివరణ కోరగా.. తాము మంచి కారణంతోనే అర్తాన్‌ను అనుమతించలేదని చెప్పాడు. తమ రిఫరీని అవమానించడంపై గుర్రుమన్న ఫిఫా అమెరికా అధికారుల తీరును ఖండించింది. అమెరికా అధికారులు తనను దాదాపు 11 గంటలు ప్రశ్నించారని అర్తాన్ తెలిపాడు. అమెరికాకు ఏం పని మీద వచ్చావు? అని అడిగారు. సోమాలియాలో రాజకీయ పరిస్థితులను ఆరా తీశారు. ఉగ్రసంస్థ అల్ షబాబ్ గురించిన ప్రశ్నలు అడిగారు. ఇది దేవుడి నిర్ణయం. నాకు నమ్మకముంది. తర్వాతి మ్యాచ్‌కు రిఫరీగా వెళ్తాను అని అర్తాన్ వెల్లడించాడు. అయితే.. ఫిఫా మ్యాచ్‌లకు దూరమైన అర్తాన్‌కు పూర్తి మ్యాచ్ ఫీజు చెల్లిస్తామని ఫిఫా పేర్కొంది.

## అవును.. మైదానంలో మాత్రం కోహ్లీ అహంకారే: రవి శాస్త్రి

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ గురించి భారత మాజీ ప్రధాన కోచ్ రవి శాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ఓ వీడియోలో విరాట్‌ను అహంకారి, అతి గారాభంతో పెరిగిన పిల్లాడు అంటూ ఓ నెటిజన్ పెట్టిన పోస్ట్‌పై ఆయన స్పందించాడు. ఆ అభిప్రాయాలు నిజమే కావొచ్చుని.. కానీ అదంతా కేవలం మైదానానికే పరిమితమని రవి శాస్త్రి స్పష్టం చేశాడు. మైదానం దాటిన తర్వాత కోహ్లీ పూర్తిగా భిన్నమని తెలిపాడు. ఓ యూట్యూబ్ ఛానెల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ అంశాలపై రవి శాస్త్రి మాట్లాడాడు.'అవునండీ.. మీరు అనుకున్నట్లు విరాట్ కోహ్లీ అహంకారే! అతి గారాభంగా పెరిగిన పిల్లాడే. మితిమీరిన ప్రవర్తన కలిగిన వ్యక్తి. ఉద్రేకంగా ఉంటాడు. అతడి అగ్రెషన్‌ను ఆపడం కష్టమే. ఇవన్నీ వాస్తవమైన విషయాలు. కానీ ఇలా ఉండేది మాత్రం మైదానంలోనే. ఒక్కసారి ఆట నుంచి బయటకు వచ్చాక కోహ్లీ పూర్తి భిన్నంగా మారిపోతాడు. మైదానంలో అలా ఉండి.. ఒక్కసారిగా దాన్నుంచి బయటకొచ్చి సాధారణంగా ఉండే వ్యక్తులంటే నాకు చాలా ఇష్టం' అని రవి శాస్త్రి తెలిపాడు. అయితే విరాట్ కోహ్లీ కెప్టెన్‌గా ఉన్నప్పుడు రవి శాస్త్రి ప్రధాన కోచ్‌గా బాధ్యతలు నిర్వర్తించిన సంగతి తెలిసిందే.ఇదిలా ఉంటే.. ఇప్పటికే టెస్టు, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన కోహ్లీ.. కేవలం వన్డేల్లోనే కొనసాగుతున్న సంగతి తెలిసిందే. అయితే ప్రస్తుతం అఫ్గానిస్థాన్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌కు కోహ్లీ గాయం కారణంగా దూరమయ్యాడు. ఐపీఎల్ 2026 ఫైనల్ మ్యాచ్‌లో తొడ కండరాలు పట్టేయడంతో ప్రస్తుతం విశ్రాంతి తీసుకుంటున్నాడు.



# సినిమా

## 'సూపర్ సుబ్బు' నెట్‌ఫ్లిక్స్‌లో జూలై 2 నుంచి స్ట్రీమింగ్




సుబ్బు సార్ క్లాస్ అందరికీ స్వాగతం, ఒక అమాయకమైన ప్రశ్నతోనే మొత్తం మాకిపూర్ గ్రామంలో టాక్ అఫ్ ది టౌన్ గా మారిన ఉపాధ్యాయుడు సుబ్బు! మల్లిక్ రామ్ దర్శకత్వం వహించిన 'సూపర్ సుబ్బు' సిరీస్‌లో సందీప్ కిషన్, మిథిలా పాల్కర్, మురళీ శర్మ ప్రధాన పాత్రలు పోషించారు. నెట్‌ఫ్లిక్స్ తొలి తెలుగు ఒరిజినల్ సిరీస్‌గా తెరకెక్కిన 'సూపర్ సుబ్బు' జూలై 2 నుంచి స్ట్రీమింగ్ కానుంది.

ఈ కథలో సుబ్రహ్మణ్యం చిల్లకూరి రావు అలియాస్ సుబ్బు అనే యువకుడు, మాకిపూర్ అనే గ్రామంలో సెక్స్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా ఉద్యోగం పొందుతాడు. ఎలాంటి అనుభవం లేకపోయినా, గ్రామస్తులకు అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో అడుగుపెట్టిన సుబ్బు, అక్కడ అనుకోని సంఘటనలు, విచిత్రమైన ప్రశ్నలు, హాస్యభరిత పరిస్థితులు, జీవితాన్ని మార్చే అనుభవాల మధ్య చిక్కుకుంటాడు. ఈ ప్రయాణంలో ప్రేమ, కుటుంబం, కెరీర్‌ను పణంగా పెట్టాల్సిన పరిస్థితులు ఎదురవుతాయి. చివరికి అతను తన జీవితంలో సరైన నిర్ణయం తీసుకోగలడా? అనేదే కథ.

నెట్‌ఫ్లిక్స్ ఇండియా కంటెంట్ వైస్ ప్రెసిడెంట్ మోనికా షెర్గిల్ మాట్లాడుతూ.. "సూపర్ సుబ్బు హృదయాన్ని హత్తుకునే కామెడీ సిరీస్. మాకిపూర్ గ్రామం నేపథ్యంగా, సెక్స్ ఎడ్యుకేషన్, సమ్మతి (కన్సెంట్) వంటి అంశాలను వినోదాత్మకంగా, సహజంగా చర్చిస్తుంది. సందీప్ కిషన్, మిథిలా పాల్కర్, మురళీ శర్మ, మానస చౌదరి, బ్రహ్మానందం తదితరులు అద్భుతమైన నటనను కనబరిచారు. మా తొలి తెలుగు ఒరిజినల్ సిరీస్‌గా 'సూపర్ సుబ్బు' ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటుందని నమ్ముతున్నాం" .

సిరీస్ క్రియేటర్, దర్శకుడు మల్లిక్ రామ్ మాట్లాడుతూ, "సెక్స్ ఎడ్యుకేషన్ వంటి అంశాలపై ఉన్న సంకోచాన్ని తగ్గిస్తూ, వినోదంతో కూడిన కథ చెప్పాలని అనుకున్నాం. అందుకే హాస్యాన్ని ప్రధాన సాధనంగా ఎంచుకున్నాం. సుబ్బు అనే అమాయక పాత్ర ద్వారా కుటుంబ బంధాలు, తరాల మధ్య ఆలోచనా విధానాల్లో తేడాలు, సంబంధాల అందాన్ని చూపించాం. అద్భుతమైన నటీనటులతో మాకిపూర్ ప్రపంచాన్ని సృష్టించగలిగాం. ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ గ్రామాన్ని ప్రేమిస్తారని నమ్ముతున్నాం" అన్నారు.

మల్లిక్ రామ్, రమేష్ ఎలిగేటి, శివాని ధోబాల్ రచించిన ఈ సిరీస్‌ను రాజీవ్ చిలక, భరత్ లక్ష్మీపతి నిర్మించారు. చిలక ప్రొడక్షన్స్ బ్యానర్‌పై రూపొందిన ఈ సిరీస్‌లో సందీప్ కిషన్, మిథిలా పాల్కర్, మురళీ శర్మలతో పాటు గెటప్ శ్రీను, మానస చౌదరి, జీవన్, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రల్లో నటించారు. హాస్యం, భావోద్వేగాలు, ఆసక్తికరమైన పాత్రలతో 'సూపర్ సుబ్బు' ప్రేక్షకులకు వినోదభరితమైన అనుభూతిని అందించనుంది.

## 'ఐ యామ్ గేమ్' మూవీ ఆగస్టు 20న వరల్డ్ వైడ్ రిలీజ్



దుల్కర్ సల్మాన్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ 'ఐ యామ్ గేమ్' నుంచి తాజాగా విడుదలైన పోస్టర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. కొత్త పోస్టర్‌లో దుల్కర్ సల్మాన్ అత్యంత స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తూ సినిమాపై అంచనాలను మరింత పెంచారు. ఇప్పటికే విడుదల తేదీని ప్రకటించిన మేకర్స్, ఈ చిత్రాన్ని ఆగస్టు 20, 2026న ఓనం కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. ప్రస్తుతం చిత్ర పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

దుల్కర్ సల్మాన్ సొంత నిర్మాణ సంస్థ వేఫరర్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న ఈ భారీ బడ్జెట్ యాక్షన్ థ్రిల్లర్, ఆయన కెరీర్‌లోనే అత్యంత భారీ చిత్రంగా రూపొందుతోంది. నహాస్ హిదాయత్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని దుల్కర్ సల్మాన్, జోమ్ వర్గీస్ కలిసి నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి షహబాస్ రషీద్, ఆదర్శ్ సుకుమారన్ కథా రచన, స్క్రీన్‌ప్లే అందించారు.

దక్షిణ భారతదేశంలోని వందకు పైగా లొకేషన్లలో చిత్రీకరించిన 'ఐ యామ్ గేమ్', ప్రస్తుతం మలయాళ సినీ పరిశ్రమలో అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూస్తున్న ప్రాజెక్టులలో ఒకటిగా నిలిచింది. ఇండస్ట్రీలోనే భారీ నిర్మాణ విలువలతో రూపొందుతున్న ఈ చిత్రంలో దుల్కర్ సల్మాన్ తన కెరీర్‌లో ఇప్పటివరకు కనిపించని అత్యంత స్టైలిష్, మాస్ అవతార్‌లో కనిపించబోతున్నారు. మెగా బ్లాక్‌బస్టర్ 'లోకా' తర్వాత వేఫరర్ ఫిల్మ్స్ నుంచి రాబోతున్న మరో ప్రతిష్టాత్మక చిత్రం ఇదే.

ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్, సెకండ్ లుక్ పోస్టర్లకు సోషల్ మీడియాలో అద్భుతమైన స్పందన లభించింది. దుల్కర్ సల్మాన్ కెరీర్‌లో 40వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ హై-ఆక్టేన్ యాక్షన్ థ్రిల్లర్‌లో ఆంటోని వర్గీస్, మిస్కిన్, కాయదు లోహర్, కతిర్, పార్థ్ తివారి, సంయుక్త విశ్వనాథన్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తుండగా, యాక్షన్ సన్నివేశాలను ప్రముఖ స్టంట్ కొరియోగ్రాఫర్స్ అన్‌బరివ్ రూపొందిస్తున్నారు.

బ్లాక్‌బస్టర్ 'ఆర్డీఎక్స్' తర్వాత నహాస్ హిదాయత్ దర్శకత్వం వహిస్తున్న తదుపరి చిత్రం కూడా ఇదే. మలయాళం, తమిళం, తెలుగు, హిందీ, కన్నడ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల కానున్న 'ఐ యామ్ గేమ్', ప్రేక్షకులకు భారీ స్థాయి యాక్షన్ ఎంటర్‌టైన్‌మెంట్‌ను అందించడానికి సిద్ధమవుతోంది.

## ప్రైమ్ వీడియో "ఇసకపట్నం" చిత్ర ట్రైలర్ విడుదల




భారతదేశంలో అత్యంత ప్రజాదరణ పొందిన ఓటీటీ వేదిక ప్రైమ్ వీడియో తన తాజా తెలుగు ఒరిజినల్ సిరీస్ 'ఇసకపట్నం' ట్రైలర్ను హైదరాబాద్ లో ఘనంగా విడుదల చేసింది. గ్యారీ బీహెచ్ దర్శకత్వం వహించిన ఈ ఏడు ఎపిసోడ్ల క్రైమ్ థ్రిల్లర్ను ప్రశాంత్ రఘుతి రచించగా, తాజుద్దీన్ సయ్యద్ మాటలు అందించారు. తమడా మీడియా ప్రొడక్షన్స్ బ్యానర్పై రాహుల్ తమడా, సైదీప్ రెడ్డి బొర్రా నిర్మించిన ఈ సిరీస్లో ఐశ్వర్య రాజేష్, సముద్రఖని ప్రధాన పాత్రలు పోషించారు. వీరితో పాటు సునీల్, నరేష్ అగస్త్య, మెరిన్ ఫిలిప్, సుధాకర్ కోమకుల, రాజీవ్ కనకాల, మైమ్ గోపీ, రోహిణి, బెనర్జీ, జ్వాల కోటి, రవి వర్మ, రాజా చెంబోలు తదితరులు కీలక పాత్రల్లో నటించారు. జూలై 2 నుంచి ప్రైమ్ వీడియో లో తెలుగు భాషతో పాటు తమిళం, హిందీ డబ్బింగ్ వెర్షన్లు, 15 భాషల సబ్టైటిల్స్తో ప్రపంచవ్యాప్తంగా 240కి పైగా ప్రాంతాలలో ఈ సిరీస్ అందుబాటులోకి రానుంది.

నేడు విడుదలైన ట్రైలర్ ఒక కల్పిత పోర్ట్ టౌన్ నేపథ్యంలో సాగే ఉత్కంఠభరిత కథను ఆవిష్కరించింది. నేరాలు, రాజకీయాలు, అధికార పోరాటాలు, వ్యక్తిగత విధేయతలు ఒకదానితో ఒకటి ఢీకొనే ఈ కథలో ఆశ, దురాశ, ప్రతీకారం ప్రధాన అంశాలు నిలుస్తాయి. అధికారం కోసం మనుషులు ఎంత దూరమైనా వెళ్లగలరు విషయాన్ని ఈ సిరీస్ బలంగా చూపించనుంది. యాక్షన్, ఎమోషన్, సస్పెన్స్, ఊహించని మలుపులతో నిండిన కథ ప్రేక్షకులను చివరి వరకు ఉత్కంఠ ఉంచుతుందని ట్రైలర్ స్పష్టం చేసింది.

ఈ సందర్భంగా దర్శకుడు గ్యారీ బీహెచ్ మాట్లాడుతూ … "ఇసాకపట్నం ఒక కల్పిత ప్రపంచంలో సాగే కథ అయినప్పటికీ, ఇందులో పాత్రలు, వారి భావోద్వేగాలు చాలా నిజాయితీ గా ఉంటాయి. ఆశ, ప్రేమ, కోల్పోవడం, ప్రతీకారం వంటి అంశాలు ప్రతి ఒక్కరికీ కనెక్ట్ అవుతాయి. ప్రేక్షకులను చివరి వరకు ఉత్కంఠ లో ఉండే ఎన్నో ట్విస్టులు ఇందులో ఉన్నాయి" అని దర్శకుడు గ్యారీ బీహెచ్ తెలిపారు.

సముద్రఖని మాట్లాడుతూ … "ఈ కథలోని బలమైన భావోద్వేగాలు, నా పాత్రలో ఉన్న వైవిధ్యాలు నన్ను ఆకట్టుకున్నాయి. ఆశ, ప్రతీకారం, అధికారం కోసం మనుషులు ఎంత దూరమైనా వెళ్తారనే విషయాన్ని ఈ కథ బలంగా చెబుతుంది. నా కెరీర్లో ఇప్పటివరకు చేయని భిన్నమైన పాత్ర ఇది" అన్నారు.

' ఐశ్వర్య రాజేష్ మాట్లాడుతూ … "పవర్, సంఘర్షణ తో నిండిన ప్రపంచంలో తనదైన నిర్ణయాలతో ముందుకు సాగే మహిళా భారతి కనిపిస్తుంది. ఆమె ధైర్యం, బలహీనత, ఆత్మవిశ్వాసం కలగలిపిన పాత్ర. ఈ పాత్రను పోషించడం నాకు చాలా ప్రత్యేకమైన అనుభవం" అని చెప్పారు.

సునీల్ మాట్లాడుతూ… "ఇసకపట్నం ప్రపంచం చాలా వాస్తవంగా ఉంటుంది. ప్రతి పాత్రకు వారి సొంత లక్ష్యాలు, సంఘర్షణలు ఉంటాయి. నేను ఇప్పటివరకు చేయని కొత్త తరహా పాత్రలో కనిపించబోతున్నాను" అన్నారు.

' నరేష్ అగస్త్య మాట్లాడుతూ … "ప్రతి ఎపిసోడ్లో కథ కొత్త మలుపులు తిరుగుతుంది. పాత్రల భావోద్వేగాలు, వారి నిర్ణయాలు కథను మరింత ఆసక్తికరంగా మారుస్తాయి. ప్రేక్షకులు ఊహించని ఎన్నో సర్ప్రైజ్లు ఇందులో ఉంటాయి" అని తెలిపారు.

' మెరిన్ ఫిలిప్ మాట్లాడుతూ … "నిశ్శబ్దంగా కనిపించే ఒక మహిళ తన జీవితంలో ఎదురయ్యే పరిస్థితులు ఎదుర్కొని ఎలా బలంగా మారుతుందో ఈ పాత్రలో చూపించాం. ఆ ప్రయాణాన్ని ఆవిష్కరించడం ఎంతో సంతృప్తినిచ్చింది" అని చెప్పారు.

అధికారం కోసం జరిగిన పోరాటాలు, కుటుంబ ద్రోహాలు, రాజకీయ ఎత్తుగడలు, ప్రతీకారాలతో నిండిన 'ఇసకపట్నం' జూలై 2 నుంచి ప్రైమ్ వీడియో లో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.

## ప్రేమలో పూర్తిగా మునిగిన కుర్రాడి కథే "దీవాన" మూవీ - హీరో హర్షిత్ రెడ్డి



శుభం సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న యంగ్ టాలెంటెడ్ యాక్టర్ హర్షిత్ రెడ్డి హీరోగా నటిస్తున్న కొత్త సినిమా "దీవాన". ఈ చిత్రాన్ని అర్వ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మిస్తున్నారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో హీరోయిన్ స్మేహ మణిమేగలై, దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి పరిచయం కానున్నారు. "దీవాన" సినిమా గీతా ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్ ద్వారా ఈ నెల 19న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు జరిగిన ఇంటర్వ్యూలో తన కెరీర్ విశేషాలతో పాటు మూవీ హైలైట్స్ తెలిపారు హీరో హర్షిత్ రెడ్డి.

- మా నాన్న స్వస్థలం మిర్యాలగూడ. నేను పుట్టి పెరిగింది, చదువుకున్నది అంతా హైదరాబాద్ లోనే. సిటీ కల్చర్, ఇక్కడి లైఫ్ స్టైల్ తెలుసు. ఫస్ట్ యూట్యూబ్, ఇన్ స్టాలో వీడియోస్ చేస్తుండేవాడిని. ఆ వీడియోస్ చూసి వైజయంతీ సంస్థ నిర్మించిన మెయిల్ సినిమాకు సెలెక్ట్ చేశారు. అది కోవిడ్ టైమ్, ఆన్ లైన్ లోనే ఆడిషన్ తీసుకున్నారు. మహబూబాబాద్ లో ఒక బాయ్స్ హాస్టల్ తీసుకుని, అందులోనే స్టే చేస్తూ దాదాపు రెండు నెలల్లో సింగిల్ షెడ్యూల్ లో మెయిల్ మూవీ షూటింగ్ కంప్లీట్ చేశాం. ఆ సినిమాలో బీకామ్ కంప్యూటర్స్ అంటూ నేను చెప్పే డైలాగ్ ఒకటి ఉంది. ఆ డైలాగ్ నచ్చి రాజ్ అండ్ డీకే శుభం సినిమాకు నన్ను ఎంపిక చేశారు. ఇదంతా ఒక డెస్టినీలా జరిగిపోయింది. కల్కి సినిమాలో ఆడిషన్ లేకుండానే నన్ను డైరెక్టర్ నాగ్ అశ్విన్ గారు సెలెక్ట్ చేశారు. నేను ఒకరోజు అడిగితే, చూడగానే పాపం అనిపించే మొహం కావాలి. నిన్ను చూస్తే అలా అనిపించి ఆడిషన్ లేకుండా తీసుకున్నాం అని చెప్పారు. నేను బీటెక్ థర్డ్ ఇయర్ లో ఉండగా ఈ అవకాశాలు ఒక్కొక్కటిగా రావడం మొదలైంది. రెండు వెబ్ సిరీస్ ల్లో కూడా నటించాను.

- శుభం సినిమా కంటే ముందే "దీవాన" ఆఫర్ వచ్చింది. ఆహాలో నేను మెయిల్, తరగతి గది..ఇలాంటి మూవీస్ చేశాను. అలా నాకు వాసు గారు, శ్రీదేవి గారు పరిచయం. ఈ మూవీ స్క్రిప్ట్ విన్నప్పుడు వాళ్ల దగ్గరకు తీసుకెళ్లి డైరెక్టర్ ను పరిచయం చేశాను. స్క్రిప్ట్ నచ్చి వాళ్లు ప్రొడ్యూస్ చేయడానికి ముందుకొచ్చారు. వీలైనంత బెటర్ మెంట్స్ చేయాలనే కొంచెం టీమ్ తీసుకుని చేశాం. మేము సినిమా కంప్లీట్ చేస్తున్న దశలో అరవింద్ గారు మా టీమ్ కు సపోర్ట్ చేయడానికి ముందుకొచ్చారు. సినిమా మొత్తం కంప్లీట్ అయ్యాక చూసి గీతా డిస్ట్రిబ్యూషన్ ద్వారా రిలీజ్ చేస్తామని చెప్పారు. "దీవాన" సినిమాకు ప్రతి షెడ్యూల్ కు అన్నీ రీచెక్ చేసుకుంటూ డైలాగ్స్ బాగుండేలా చూసుకుంటూ షూటింగ్ చేస్తూ వచ్చాం. పక్కాగా వర్క్ షాప్స్ చేశాం. మూడు రోజులు షూటింగ్ చేస్తే, పది రోజులు వర్క్ షాప్స్ చేశాం. అంత ఇంటెన్స్ గా మమ్మల్ని డైరెక్టర్ ప్రిపేర్ చేశాడు. దాంతో కొంత డిలే అయ్యింది. మా మూవీకి టైమ్ తీసుకున్నాం గానీ ఎప్పుడూ రీ షూట్స్ చేయలేదు. ఎంత బాగా డిస్కస్ చేసి పర్ ఫార్మ్ చేస్తే ఈ క్యారెక్టర్ అంత బాగా వస్తుంది. అందుకే సెట్ లో ఇంప్రువైజేషన్స్ చేశాం. సినిమా అంతా రియల్ లొకేషన్స్ లో చేశాం. సీన్స్ లో కనిపించే క్రౌడ్ అంతా షూటింగ్ చూడటానికి వచ్చిన రియల్ జనమే.

- "దీవాన" సినిమాలో నా క్యారెక్టర్ పేరు మున్నా. ఆ క్యారెక్టర్ లో ఓల్డ్ సిటీ అబ్బాయి అనే వైబ్ కనిపించాలి. మా ఆడిషన్ కు చాలా మంది పక్కా హైదరాబాదీ కుర్రాళ్లు వస్తుండేవాళ్లు. వాళ్లను అబ్జర్వ్ చేశా. నేను మలక్ పేట, కొత్త పేటలో తిరిగిన కుర్రాడినే. మా డైరెక్టర్ సికింద్రాబాద్ వాసి కావడం కూడా కలిసొచ్చింది. నేను ఇప్పటిదాకా చేసిన క్యారెక్టర్స్ అన్నీ సాఫ్ట్ రోల్స్. ఇది డిఫరెంట్ క్యారెక్టర్ కాబట్టి ఈ క్యారెక్టర్ లోకి ఇన్వాల్వ్ అవడానికి కొంచెం టైమ్ పట్టింది. నా క్యారెక్టర్ రంగీలాలో ఆమిర్ ఖాన్ లా ఉండాలని మా డైరెక్టర్ చెప్పారు. ఒక షెడ్యూల్ లో అవుర్రా చిల్లరగాన్నేరా అనే డైలాగ్ ఉన్న సీన్ చేశాం. ఆ సీన్ తర్వాత నుంచి మున్నా క్యారెక్టర్ మీటర్ తెలిసింది. దాన్ని డెవలప్ చేసుకుంటూ నటిస్తూ వచ్చా.

- మున్నా క్యారెక్టర్ లో అర్జున్ రెడ్డి వైబ్స్ ఉన్నట్లు కొందరు చెప్పారు. మా మూవీలో నా పిల్లరా అనే డైలాగ్ రిలీజ్ చేసినప్పటి నుంచి ఈ పోలిక వచ్చింది. అయితే హైదరాబాద్ లో కుర్రాళ్లు అలాగే మాట్లాడుతారు. అర్జున్ రెడ్డి సినిమా తర్వాత ఆ మాడ్యులేషన్ బాగా ఆడియెన్స్ కు రీచ్ అయ్యింది. సినిమాలో అమ్మాయి నాకు హింట్ ఇచ్చిందా, సతాయించిందా, వద్దన్నదా అనేది మీరు సినిమాలోనే చూడాలి.

- ప్రేమలో పూర్తిగా మునిగిన ఓ కుర్రాడి కథే "దీవాన". మనం చాలా ప్రేమ కథలు చూసి ఉంటాం గానీ ఇందులో ఒక కొత్త పాయింట్, ఎమోషన్ ఉంటుంది. ఆ పాయింట్ తో వచ్చే ఇంటర్వెల్ మిమ్మల్ని షాక్ కు గురిచేస్తుంది. కొద్ది నిమిషాలు మీరు అలా ఉండిపోతారు. మేము ట్రైలర్, టీజర్ లో కూడా ఆ పాయింట్ ఎక్కడా రివీల్ చేయలేదు. మనం రియల్ లైఫ్ లో ఎప్పుడో ఒకసారి దీవాన అవుతాం. మా డైరెక్టర్ కూడా ప్రేమలో ఒక దీవాననే.

- అల్లు అరవింద్ గారికి మా మూవీ విపరీతంగా నచ్చింది. ఆయన నన్ను పిలిచి కొన్ని సీన్స్ గురించి మాట్లాడారు. ఆ సీన్స్ లో బాగా నటించావని చెప్పారు. ఆయన ప్రశంసలు దక్కడం చాలా హ్యాపీగా ఫీలయ్యాను. నేను చిరంజీవి గారు, విజయ్ దేవరకొండ, నాని, అల్లు అర్జున్…ఇలా అందరి మూవీస్ ఎక్కువగా చూశాను. వారి నటన తాలూకు ప్రభావం నాపై తెలియకుండా ఉందేమో. దీవాన సినిమా చూస్తుంటే మీకు అర్జున్ రెడ్డి మూవీ గుర్తుకురాదు. మున్నా క్యారెక్టర్ లోని హైదరాబాద్ నేటివిటీ, అగ్రెషన్ వల్ల మీకు అలాంటి పోలిక అనిపించిందేమో. ఒక సీన్ డైరెక్టర్ చెప్పినప్పుడు దాన్ని నా పర్సనల్ టచ్ తో, లైవ్ లీగా చేయడానికి ప్రయత్నించాను. నా ఫ్రెండ్స్ బ్యాచ్ గా నటించిన వాళ్లు కూడా ఇక్కడి వాళ్లే. హైదరాబాద్, ఓల్డ్ సిటీ గ్యాంగ్ కలిసి చేసిన చిత్రమిది.

- మెయిల్ సినిమా తర్వాత నాకు వస్తున్న ప్రతి అవకాశాన్నీ విలువైనదిగా భావిస్తూ వస్తున్నా. ప్రతి ప్రాజెక్ట్ కు పూర్తి ఎఫర్ట్స్ పెట్టి నటిస్తున్నా. ప్రస్తుతం కల్కి 2 చిత్రంలోనూ నటిస్తున్నా. అలాగే రోమియో జూలియట్ అనే సినిమా చేస్తున్నా.

Printed by Published by **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH** on behalf of **KALIDINDI RAJA JAGADESHWARA SANTOSH**, Printed at and Published at 1-7-750/1-3, F 103 and 102, ST. PIOUS SCHOOL ROAD, Sruthi Sadan Apts, Ramnagar, Hyderabad-500020, Telangana. Editor **RAGHURAMA RAJU KALIDINDI.** PRGI NUMBER TGTEL/25/A3603, CELL : 9849379430, MAIL ID: kingdailynewspaper@gmail.com